

మేడారం ఇలా వెళ్దాం..

- ఖమ్మం నుంచి గుండాల మీదుగా మార్గం
- 160 కిలోమీటర్లలో గమ్యం
- దూరం, ట్రాఫిక్ రెండూ తక్కువే
- నాలుగు చక్రాల వాహనాలకైనా సులభ ప్రయాణం


9

ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY

ఖమ్మం

16

శుక్రవారం 5 జనవరి 2018



గురువారం గరిష్ఠ ఉష్ణోగ్రత 31 । కనిష్ఠం 14

డబ్బుల్ ట్రబుల్



మధిర నియోజకవర్గంలో నిలిచిన డబుల్ ఇళ్లు

- మూడు నెలలుగా జరగని చెల్లింపులు
- మధిర నియోజకవర్గంలో నిలిచిన ఇళ్లనిర్మాణం
- బిల్లుల చెల్లింపులో ఓ అధికారి నిర్లక్ష్యం
- గుత్తేదారైన తన కుమారుడికి నిధులు మళ్లిస్తున్నట్టు ఆరోపణలు
- నీరుగారుతున్న ప్రభుత్వ లక్ష్యం

ఆంధ్రజ్యోతి ప్రత్యేకం



'దేవుడు వరమిచ్చినా.. పూజారి కరుణిచనట్లుంది'.. అక్కడ 'డబుల్ బెడ్‌రూం' నిర్మాణాల పరిస్థితి.. నిధులు పుష్కలంగా ఉన్నా.. పర్యవేక్షణాధికారి నిర్లక్ష్యంతో నిర్మాణదారులు 'డబుల్ ట్రబుల్స్' ఎదుర్కొంటున్నారు. జిల్లా వ్యాప్తంగా రెండుపడకగదుల ఇళ్ల నిర్మాణం యుద్ధప్రాతిపదికన సాగుతున్నా మధిర నియోజకవర్గంలో మాత్రం నత్తనడకన సాగుతున్నాయి. కాంట్రాక్టర్లకు సకాలంలో బిల్లులు చెల్లించకపోవడంతో వారు పనులు నిలిపేశారు. నిరుపేదలకోసం ఉద్దేశించిన ఈ ఇళ్ల నిర్మాణంలో ఎలాంటి అవకతవకలు జరగడానికి వీల్లేదని ప్రభుత్వం దృఢ నిశ్చయంతో ఉన్నా ఇక్కడ పరిస్థితి సర్కార్ లక్ష్యాన్ని నీరుగార్చేలా ఉందన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. బాధ్యతగా ఉండాల్సిన ఇక్కడి పర్యవేక్షణాధికారి తన కుమారుడి పనులకే ప్రాధాన్యమిస్తూ నిధులు మళ్లిస్తున్నారని ఉన్నతాధికారులకు ఫిర్యాదులు అందినట్లు సమాచారం.

- ఆంధ్రజ్యోతి ప్రతినిధి, ఖమ్మం

14

ఏసీబీ వలలో అవినీతి అధికారి

రూ.రెండువేలు తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన ఖమ్మం సర్కిల్-2 లేబర్ ఆఫీసర్

6

నో పాలి'ట్రిక్స్'

- వివాదాలకు దూరంగా 'ఎస్సీ కార్పొరేషన్' లబ్ధిదారుల ఎంపిక
- గత అనుభవాల దృష్ట్యా కలెక్టర్ మార్గదర్శకాలు
- పర్యవేక్షిస్తున్న ఇద్దరు ఐఏఎస్‌లు
- పకడ్బందీగా డ్రా.. వీడియో చిత్రీకరణ

14



కుమారుడి ఇంటి ఎదుట దంపతుల బైఠాయింపు

బిడ్డా.. భారమయ్యామా?

- ఇంట్లోకి రానివ్వని కుమారుడు
- ఇంటి ఎదుట వృద్ధతల్లిదండ్రుల నిరసన
- బాధితులది భద్రాద్రి జిల్లా పాల్వంచ

6

ఆర్‌డబ్ల్యూఎస్‌లో ఉద్యోగోన్నతుల పండుగ

- 21మంది ఏఈలకు డీఈలుగా పదోన్నతులు
- ముగ్గురు డీఈలకు బదిలీ ఉత్తర్వులు
- ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం

14

'కలప పట్టు.. కాసులు కొట్టు' పై

డీఎఫ్‌వో ఆరా

వివరణ ఇవ్వాలని రేంజర్‌కు ఆదేశాలు


కలప పట్టు కాసులు కొట్టు

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

గురువారం 'ఆంధ్రజ్యోతి'లో ప్రచురితమైన కథనం

14

రెండు గోల్డ్‌మెడల్లు సాధించా..

డాక్టర్ శ్రీరమణి, పశువైద్యాధికారి, తనికెళ్ల

● కొణిజర్ల



'ఎంసెట్‌లో మెడిసిన్, డెంటల్ రెండూ రాలేదు. అందుకే మాస్టర్ ఆఫ్ వెటర్నరీ సైన్సెస్ చేసి పశువుల డాక్టరయ్యా. టీచింగ్‌కు అవకాశం వచ్చినా వెళ్లలేదు. మూగజీవాలకు వైద్యంచేస్తున్న సమయంలో చాలా మంచి నిర్ణయం తీసుకున్నానని అనిపించింది..' అని వివరించారు గోల్డ్‌మెడలిస్ట్, కొణిజర్ల మండలం తనికెళ్ల పశువైద్యాధికారి కాంట్రగడ్డ శ్రీరమణి. 'ఆంధ్రజ్యోతి' పలుకరింపుతో ఆమె తన స్వగతాన్ని వివరించారు. ఆ ముచ్చట మీకోసం..

పెళ్లి తర్వాతే ఉద్యోగమొచ్చింది...

మా సొంతూరు ఖమ్మం. నన్న గంగయ్య చౌదరి, అమ్మ వసుంధర. నాన్న ఎంహెచ్‌ఈవోగా రిటైరయ్యారు. అమ్మ గృహిణి. సోదరుడు అమెరికాలో స్థిరపడ్డారు. నాకు 1995లో ఆర్.శ్రీనివాసరావుతో వివాహమైంది. మాకు ఇద్దరు పిల్లలు. సాయిశ్రవంత్, మైత్రేష్. మా వారు పశుసంవర్థక శాఖలో సహాయ సంచాలకుడిగా ఖమ్మంలో పని చేస్తున్నారు. నాకు వివాహమైన తర్వాత ఉన్నత చదువులు పూర్తిచేసి 1998లో ఉద్యోగం సాధించా..

'బంగారు' చదువులు...

చిన్నప్పటి నుంచి చదువుల్లో ఫస్టే. బీవీఎస్సీలో రెండు గోల్డ్‌మెడళ్లు సాధించి వర్సిటీ టాపర్‌గా నిలిచా. ఆంధ్రప్రదేశ్ అగ్రికల్చర్ వర్సిటీ ఎంవీఎస్సీ సర్జరీ విభాగంలో గోల్డ్‌మెడల్ వచ్చింది. ఉద్యోగంలో కూడా 2007లో మరో మెడల్ సాధించా. 2009లో చింతకాని మండలంలో పని చేస్తున్నపుడు పనితీరుపై కలెక్టర్ నుంచి ప్రశంసాపత్రాన్ని అందుకున్నా.

మొదటి సంతకం జ్ఞాపకముంది..

1998లో తనికెళ్లలో పోస్టింగ్ వచ్చింది. తొలిరోజు రిజిస్టర్‌లో సంతకం పెట్టిన క్షణాలు ఇంకా నా మదిలో ఉన్నాయి. ఐదేళ్లు పని చేశాక బదిలీపై చింతకాని మండలానికి వెళ్లా. అక్కడ మరో ఐదేళ్లు పనిచేసి బదిలీపై మళ్లీ తనికెళ్లకు వచ్చి... ఎనిమిదేళ్ల నుంచి ఇక్కడే పనిచేస్తున్నా.

తనికెళ్ల ఆడపడుచు..

తనికెళ్ల గ్రామస్థులు ఎంతో మంచోళ్లు. వాళ్లు నన్ను ఆప్యాయంగా.. ఆడపడుచులా చూసుకుంటారు. ఏ సమయంలో పశువులకు ఆపద వచ్చినా వెంటనే స్పందిస్తా.

నాన్న ప్రోత్సాహం

నన్ను డాక్టర్‌గా చూడాలన్నది నాన్న కోరిక. ఆయన ప్రోత్సాహంతోనే ఈ స్థాయికొచ్చా. పశువులకు వైద్య సేవలన్నా... గ్రామీణ ప్రాంతాల్లో పనిచేయడమన్నా చాలా ఇష్టం.



ఖమ్మంలోని స్వామివారి ఆలయం

భక్తులపాలిట కొంగుబంగారంగా వెలుగొందుతూ నిత్య పూజలను అందుకుంటున్నాడు శ్రీలక్ష్మీ రంగనాథస్వామి. ఖమ్మం నగరంలోని పంపింగ్‌వెల్ రోడ్డులో రంగనాయక గుట్టపై కొలువుదీరి.. శేష తల్పముపై శయనించిన ఆ స్వామి భక్తులకు దర్శనమిస్తున్నారు.

- ఖమ్మం సాంస్కృతికం



శయన ముద్రలో దేవదేవుడు

భక్తుల కొంగు బంగారం

శ్రీలక్ష్మీ రంగనాథుడు

మూడు వందల ఏళ్ల చరిత్రగల కోవెల

శయన ముద్రలో అనుగ్రహించే స్వామివారు

ఖమ్మం జిల్లా కేంద్రంలోని ఈ ఆలయంలో సుమారు మూడు వందల సంవత్సరాల నాటిది. స్వామివారు స్వయంభువుగా వెలిసినట్టు ప్రతీతి. పురాణాల ప్రకారం.. శ్రీరంగం (తిరుచ్చి- తమిళనాడు)లో వేంచేసి ఉన్న శ్రీరంగనాథుడు విహారయాత్రకు బయల్దేరాడు. ఖమ్మం చేరుకుని గుట్టపై గజవాహననాభి యుక్తుడై (ఏనుగుతో సహా) స్వయంభువుగా కొలువు దీరడంతో రంగనాయకుల గుట్టగా పేరువచ్చింది. గజము (ఏనుగు- కరి)తో సహా వెలిసినందున కరిగిరి లక్ష్మీనర్సింహస్వామి దేవస్థానంగా పేరు పొందింది. మౌదగ్గల్య మహాముని కోరికమేరకు శ్రీరంగనాథుడు ఇక్కడి గుట్టపై వెలిసినట్టు తన పరివారంతో ఇక్కడ పూజించారని స్థల పురాణం - ఈస్తంభాద్రి నగరంలో ఈశాన్యముగా శ్రీలక్ష్మీనర్సింహస్వామి (నర్సింహస్వామిగుట్ట) నైరుతిన లక్ష్మీ రంగనాథస్వామి (రంగనాయకుల గుట్ట) స్వయంబుగా కొలువుదీరినట్టు తెలుస్తుంది. ఖమ్మం జిల్లాలో ఉన్న ఏకైక అత్యంత పురాతన, ప్రాచీన ఆలయంగా పేరొందింది.

ఆదిశేషుడిపై ఠీవీగా..

శయన రూపంలో ఆది శేషుడిపై భక్తులను అనుగ్రహిస్తున్న ఈ రంగనాధుడి దర్శనం అద్వితీయం. శ్రీమహావిష్ణువు వెలియడం ప్రత్యేకంగా చెప్పవచ్చు. ఈ ఆలయం 1800 సంవత్సరానికి పూర్వమే చిన్న గోపురంతో ఉన్నట్టు తెలుస్తుంది. స్వామివారు దక్షిణంవైపు చూస్తూ పడమర వైపునకు నిద్రిస్తూ దర్శనమిస్తున్నారు. భక్తులు ఉత్తరదిక్కుగా దర్శనం చేసుకుంటున్నారు. స్వామివారు గజరాజుతో వేంచేసిన ఆనవాళ్లు నేటికీ దర్శనమిస్తున్నాయి. ఈ ఆలయంలో శ్రీకృష్ణ మందిరంను నిర్మించారు. ధనుర్మాస నెల రోజులు ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. గోదాదేవి అమ్మవారికి ప్రత్యేక పూజలు, ఉగాది, శ్రీరామనవమి, దసరా ఉత్సవాలను అత్యంత ఘనంగా నిర్వహిస్తున్నారు. కొండపై కొలువుదీరిన స్వామి దర్శనంకు నగరవాసులే గాక ఇతర ప్రాంతాల భక్తులు కూడా వస్తుంటారు. శ్రీలక్ష్మీ రంగనాధుని దర్శనం సర్వ కార్యాల సిద్ధిగా భక్తులు భావిస్తున్నారు.



స్వామివారి కల్యాణ దృశ్యం

బుద్ధం శరణం గచ్ఛామీ..

కొత్తగూడెం టౌన్, జనవరి 4: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లక్ష్మీదేవిపల్లి మండలం కారుకొండ గుట్టపై ఒకటవ శతాబ్దపు ధార్మిక బౌద్ధ విగ్రహాలున్నాయి. టిబేటియన్లు ధ్యానం కోసం కారుకొండను సందర్శించి అక్కడ బుద్ధ విగ్రహాలను ఏర్పాటు చేసుకొని ధ్యానం చేసేవారని తెలుస్తోంది. అక్కడ వెలసిన వనదేవత సడాలమ్మకు భక్తులు నిత్య పూజలు చేస్తున్నారు.



బుద్ధుడి శిలావిగ్రహం



పవిత్రమైన పుట్ట



వనదేవత సడాలమ్మ విగ్రహం

సర్టిఫికెట్ల పరిశీలనకు ప్రత్యేక పోర్టల్



బోనకల్, జనవరి 4: నకిలీ డిగ్రీలను అరికట్టడానికి రాష్ట్ర ఉన్నత విద్యా మండలి దేశంలోనే తొలిసారిగా ఆన్‌లైన్ రికార్డ్ వెరిఫికేషన్ సర్వీస్‌ను ప్రారంభించింది. దీని ఆధారంగా ఆయా అభ్యర్థుల విద్యార్హతల (డిగ్రీ, మార్కులు, యూనివర్సిటీ వంటివి)కు సంబంధించిన అన్ని అంశాలను ఆన్‌లైన్ ద్వారా ఎప్పుడైనా క్షుణ్ణంగా తనిఖీ చేయవచ్చు. ప్రస్తుతం ఇందులో 2011 - 2015 మధ్య వివరాలను అందుబాటులో ఉంచారు. జేఎన్‌టీయూ - హైదరాబాద్, ఉస్మానియా, కాకతీయ, శాతవాహన, పాలమూరు, తెలంగాణ, అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీలు, ఆర్జీయూకేటీ నుంచి అండర్ గ్రాడ్యుయేషన్, పోస్ట్ గ్రాడ్యుయేషన్, ప్రొఫెషనల్ కోర్సులను పూర్తి చేసిన వారి రికార్డులను నమోదు చేశారు. మిగతా విద్యా సంస్థలు, 2011కు ముందు మరో ఐదేళ్ల రికార్డులను నిక్షిప్తం చేసే ప్రతిపాదన కూడా పరిశీలనలో ఉంది. ఉన్నత విద్యా సంస్థలు / కంపెనీలు అడ్మిషన్స్ లేదా జాబ్స్ కోసం ఈ సమాచారాన్ని ఉపయోగించుకోవచ్చు. ఈ ప్రక్రియ ద్వారా మార్క్స్, అటెండెన్స్, డిగ్రీ వెరిఫికేషన్ వంటి సేవలను అందిస్తారు. ప్రస్తుతానికి మార్క్స్ వెరిఫికేషన్ మాత్రమే అందుబాటులోకి వచ్చింది. చదివిన వర్సిటీ, డిగ్రీ, హాల్‌టికెట్‌నెంబర్, కోర్సు చదివిన సంవత్సరం, పాసైన సంవత్సరం వంటి అంశాలను ఆన్‌లైన్‌లో ఉంచారు.

www.tsstudentverification.org

స్వచ్ఛంద విరమణకు పెన్షన్ అమ్ముకునే అవకాశం

బోనకల్, జనవరి 4: వలంటరీ రిటైర్‌మెంట్ పొందిన ఉపాధ్యాయులు తమ పెన్షన్‌లో 40శాతం అమ్ముకోనే విధంగా జీవో ఎంఎస్ 158, తేదీ. 16-09-1999 జారీచేశారు. 20సంవత్సరాల సర్వీసు నిండిన ఉద్యోగులు తమ కోరిక ప్రకారం రిటైరవ్వడానికి జీవో 88, తేదీ. 26-01-1980 జారీచేశారు. 20 సంవత్సరాలకు వలంటరీ రిటైర్మెంట్ కోరితే ఐదేళ్ల వేయిటేజీని కలిపి సర్వీస్ కాలానికి కలిపి పెన్షన్ నిర్ణయిస్తారు. జీవో ఎంఎస్ 62, తేదీ. 07-03-2014 ఉత్తర్వులు ప్రకారం ఖాతాదారుడు స్వచ్ఛంద పదవీ విరమణ, పదవీ విరమణ, అకాల మరణం లాంటి ఈ మూడు సందర్భాల్లో సీపీఎస్ ఖాతా నుంచి డబ్బును తిరిగి పొందొచ్చు. ఉద్యోగి పదవీ విరమణ పొందిన పుడు తన ఖాతాలో ఉన్న మొత్తం నుంచి 80శాతాన్ని నెలవారి పెన్షనుగా ఇవ్వడానికి ఏఎస్‌పీలో ఎంచుకున్న రకానికి చెందిన పెన్షన్ అందజేస్తారు. 20శాతం నిధిని చెల్లిస్తారు. అకాల మరణం పొందిన సందర్భంలో ఉద్యోగి ఖాతాలో ఉన్న మొత్తం (100శాతం) నిధిని నామినికి చెల్లిస్తారు.



నేడు న్యాయవాద సంక్షేమసంఘం ఎన్నికలు

8 ఎన్నికల అధికారి వరప్రసాద్

ఖమ్మం లీగల్, జనవరి 4: న్యాయవాద సంక్షేమ సంఘం ఎన్నికలకు సంబంధించి జిల్లా కోర్టు ప్రాంగణంలోని బార్ అసోసియేషన్ హాలులో శుక్రవారం ఉదయం 10గంటలనుంచి మధ్యాహ్నం 2.30గంటలవరకు పోలింగ్ నిర్వహిస్తామని ఎన్నికల అధికారి వరప్రసాద్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. మొత్తం 12మంది డైరెక్టర్లకు ఎన్నికలు నిర్వహిస్తున్నామన్నారు. ఒక్కో ఓటరుకు 12మంది డైరెక్టర్లకు ఓటు వినియోగించుకునే అవకాశం ఉంటుందని.. అంతకంటే ఎక్కువ ఓట్లువేస్తే చెల్లవని స్పష్టం చేశారు.

వెంటనే ఫలితాల వెల్లడి..

పోలింగ్ ముగిసిన వెంటనే ఓట్లులెక్కించి, ఫలితాలు వెల్లడిస్తామని ఎన్నికల అధికారి వరప్రసాద్ పేర్కొన్నారు. డైరెక్టర్ పోస్టుకు పోటీలోఉన్న అభ్యర్థులు తమకు కేటాయించిన గుర్తుతో ఓటర్లను తమకు అనుకూలంగా మలుచుకునేందుకు చివరి ప్రయత్నాలు ప్రారంభించారు. రకరకాల సమీకరణాలపేరుతో ఓట్లను తమకు అనుకూలంగావేయాలని అభ్యర్థులు ఓటర్లను అర్థిస్తున్నారు. ఓటర్లు మాత్రం సొసైటీకోసం పనిచేసేవారిని గెలిపించుకోవాలని, పదవులకోసం కాకుండా సేవచేసే వారిని గెలిపించుకుంటే మంచి జరుగుతుందని సొసైటీలోని సభ్యులు అభిప్రాయపడుతున్నారు. మొత్తం 12మంది డైరెక్టర్ పోస్టులకు పోటీల్లో ఉండగా, 23మంది, ముగ్గురు మహిళాన్యాయవాదులూ బరిలో ఉన్నారు. ఎన్నిక అనంతరం సొసైటీకి సంబంధించిన అధ్యక్షఎన్నిక ఉంటుంది. తర్వాత బార్ అసోసియేషన్ ఎన్నిక ఉండటంతో ఇవి ప్రతిష్టాత్మకంగా మారాయి. దీంతో గెలిచిన డైరెక్టర్లు కీలక భూమిక పోషించనున్నారు.సమర్థవంతమైన కార్యవర్గాన్ని ఎన్నుకుంటే న్యాయవాద సంక్షేమ సొసైటీకి న్యాయం చేకూరుతుందనేది పలువురు సభ్యుల మనోగతం.

పోటెత్తుతున్న పత్తి

8 తగ్గుతున్న ధర .. నిరాశలో రైతన్నలు

ఖమ్మం స్పోర్ట్స్, జనవరి 4: మళ్లీ పత్తిరైతుపై మార్కెట్ 'మాయ' పనిచేస్తోంది. గత కొంతకాలంగా పత్తిధరలో పెరుగుదల నమోదవుతుండడంతో రైతులు తమపత్తిని విక్రయించేందుకు ఖమ్మంనగరంలోని వ్యవసాయ మార్కెట్‌కు తీసుకొస్తున్నారు. ఈ నేపథ్యంలో ధర మళ్లీ తగ్గుముఖంపడుతోంది. ప్రస్తుతం మార్కెట్‌కు పత్తి భారీగా వస్తుండగా, ధర రోజుకు సుమారు రూ.100లచొప్పున తగ్గుతోంది. దాంతో పత్తి రైతులు నిరాశ చెందుతున్నారు. రేటు పెరుగుతోందని రైతులు పత్తిని అమ్మకానికి తెస్తుండగా.. వ్యాపారులు ధరతగ్గించి కొనుగోలు చేస్తుండటంతో దిగులుచెందుతున్నారు. నెలరోజులక్రితం మార్కెట్‌కు సుమారు 4000వేలనుంచి 5000 వేల బస్తాల పత్తిరాగా.. ప్రస్తుతం రోజుకు 15వేల బస్తాల పత్తివస్తోంది. డిసెంబరు 27వ తేదీన అత్యధికంగా క్వింటాకు రూ.5400లకు కొనుగోలు చేశారు. కానీ గురువారం గరిష్ఠంగా క్వింటాకు రూ.5వేలకే కొనుగోలు చేయడంతో రైత్నలు ఆవేదన చెందుతున్నారు.



మార్కెట్‌కు వచ్చిన పత్తి బస్తాలు

మిర్చి ధర రూ.9వేలు

మార్కెట్‌లో కొత్త సీజన్ మిర్చి గరిష్ఠంగా క్వింటా రూ.9వేలకు కొనుగోలు చేస్తున్నారు. మార్కెట్‌కు ప్రతిరోజు 2500వేల బస్తాలనుంచి మూడువేల బస్తాల వరకు రైతులు అమ్మకానికి తెస్తున్నారు. తాలుధరను రూ.3500 నుంచి రూ.4వేలవరకు కొనుగోలుచేస్తున్నారు. వెరసి.. రైతులు తమ పెట్టుబడులు తీరుతాయో.. లేదోనని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

జిల్లాలో.. హైదరాబాద్ తరహా సాంకేతికపరిజ్ఞానం

8 రూరల్ పోలీస్‌స్టేషన్‌లో ఎల్‌సీడీ ప్రారంభం 8 పోలీస్ కమిషనర్ తఫ్సీర్ ఇక్బాల్



సీసీ కెమెరాల ఎల్‌సీడీని ప్రారంభిస్తున్న సీపీ తఫ్సీర్ ఇక్బాల్

ఖమ్మంరూరల్, జనవరి 2: ఖమ్మం పోలీస్‌కమిషనరేట్‌ను ఆదర్శంగా నిలిపేందుకు హైదరాబాద్ తరహా ఆధునికపరిజ్ఞానాన్ని అందుబాటులోకి తీసుకొస్తున్నామని జిల్లా పోలీస్ కమిషనర్ తఫ్సీర్‌ఇక్బాల్ అన్నారు. ఖమ్మంరూరల్ పోలీస్‌స్టేషన్‌లో 32 సీసీ కెమరాల అనుసంధానంతో ఏర్పాటుచేసిన ఎల్‌సీడీని గురువారం సీపీ ప్రారంభించారు. ఈ సందర్భంగా విలేకరులసమావేశంలో ఆయన మాట్లాడుతూ.. నేరాలనిరోధనతోపాటు పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో ప్రశాంతవాతావరణం కలిగి ఉన్నప్పుడే అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. ప్రజలకు శాంతియుత సమాజనిర్మాణం కోసం స్థానిక దాతలు సీసీ కెమెరాలు అందించేందుకు ముందుకు రావడం అభినందనీయవన్నారు. రానున్నరోజుల్లో ఖమ్మంలో నేరంచేయాలంటే నేరస్థుల్లో భయం కలిగేలా పోలీస్‌వ్యవస్థను సాంకేతికపరిజ్ఞానంతో ఆధునీకరిస్తున్నామన్నారు. ఇప్పటికే సీసీ కెమెరాల ఏర్పాటుచేయడం ద్వారా సత్ఫలితాలు వస్తున్నాయన్నారు. సీసీ కెమెరాల ఏర్పాటనేది సమష్టిబాధ్యతగా తీసుకొని, తమవంతు కర్తవ్యంగా సురక్షితసమాజ నిర్మాణంకోసం చేయూతను అందించాలన్నారు. అనంతరం అడిషనల్ డీసీసీ కె.సురేష్‌కుమార్ మాట్లాడుతూ.. 24x7 రక్షణఇచ్చే సీసీకెమెరాలు అన్నీ గేటెడ్ కమ్యూనిటీహౌసెస్, విద్యాసంస్థలు, అపార్ట్‌మెంట్లు, షాపింగ్ మాల్స్, ప్రైవేటు ఆసుపత్రులు, వాణిజ్య,వ్యాపార, ఆర్థికలావాదేవీలు నిర్వహించే సముదాయాల్లో తప్పనిసరిగా ఏర్పాటు చేసుకోవాలన్నారు. గ్రానైట్ ఫ్యాక్టరీల ప్రాంతంలో విధిగా అమర్చుకోవాలన్నారు. అనంతరం సీసీ కెమెరాలు అందించిన దాతలను పోలీస్‌కమిషనర్ తఫ్సీర్‌ఇక్బాల్ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏసీపీ పింగళి నరేష్‌రెడ్డి, రూరల్ సీఐ తిరుపతిరెడ్డి, ఎస్ఐ చిరంజీవి, ఎంపీపీ లలిత, జడ్పీటీసీ సభ్యురాలు భారతి, నాయకులు సాధురమేష్‌రెడ్డి, మద్దివీరారెడ్డి, గ్రానైట్ అసోసియేషన్ నాయకులు రవి తదితరులు పాల్గొన్నారు.

సత్తుపల్లి

సత్తుపల్లి - కల్లూరు - పెనుబల్లి - వేంసూరు - తల్లాడ

ఉపాధ్యాయురాలికి సన్మానం

కల్లూరు, జనవరి 4: సావిత్రీబాయి పూలే జయంతి వేడుకల సందర్భంగా వరంగల్‌లోని హన్మకొండలో రాష్ట్రస్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయురాలిగా అవార్డు అందుకున్న దిగుమర్తి శిరీషను కల్లూరు బాలికోన్నతపాఠశాలలో గురువారం సహచర ఉపాధ్యాయులు, విద్యార్థులు ఘనంగా సన్మానించారు. ఖమ్మం జిల్లా ఇంగ్లీష్ లాంగ్వేజ్ ఉపాధ్యాయ అసోసియేషన్ అధ్యక్షురాలు శిరీష విద్యారంగానికి అందించిన సేవలకు గాను ఈ అవార్డు అందుకున్నారు.


సన్మానిస్తున్న దృశ్యం

సంక్షిప్తం

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్రగాయాలు

తల్లాడ, జనవరి 4: తల్లాడ మండలం అన్నారుగూడెం గ్రామంలో బుధవారం రాత్రి ద్విచక్రవాహనం ఢీకొని వ్యక్తి తీవ్రంగా గాయ పడ్డాడు. తల్లాడ-భద్రాచలం ప్రధాన రహదారిలో నడుచుకుంటూ వెళ్తున్న అన్నారుగూడెం గ్రామానికి చెందిన హోటల్ నిర్వాహకుడు అబ్దుల్‌నబీని అదుపుతప్పిన ద్విచక్రవాహనం ఢీకొంది. ఈ ప్రమాదంలో అబ్దుల్ నబీ కాళ్లు, తలకు తీవ్రగాయమైంది. అపస్మారక స్థితిలో ఉన్న ఆయనను ఖమ్మంలోని ఓ ప్రైవేట్ ఆసు పత్రికి తరలించారు.

రిటైర్డ్ రెవెన్యూ ఉద్యోగి మృతి

తల్లాడ, జనవరి 4: తల్లాడ మండలం అన్నారుగూడెం గ్రామానికి చెందిన రిటైర్డ్ రెవెన్యూ ఉద్యోగి షేక్.ఉద్దండు(65)అనారోగ్యంతో బుధవారం రాత్రి మరణించాడు. మృతుడికి ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. ఉద్దండు భౌతికకాయాన్ని అన్నారుగూడెం వీడీసీ చైర్మన్ దొడ్డా శ్రీనివాసరావు, సొసైటీ డైరెక్టర్ గోవిందు శ్రీనివాసరావు, రిటైర్డ్ ఉద్యోగుల సంఘం మండల అధ్య క్ష, కార్యదర్శులు బాజోజు శేషభూషణం, పగడాల మోహన్‌రావు, సూర్య విద్యాసంస్థల కరస్పాండెంట్ లగడపాటి నెహ్రూ తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

సత్తుపల్లి, జనవరి 4: తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ సత్తుపల్లి మండల శాఖ ఆధ్వర్యంలో 2018వ సంవత్సరం క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. గురువారం స్థానిక బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో ప్రభుత్వ జూనియర్ లెక్చరర్లసంఘం జిల్లా అధ్యక్షుడు ఎం.సతీష్ క్యాలెండర్, డైరీ ఆవిష్కరించారు. నూతన పెన్షన్ రద్దు కోసం ప్రభుత్వం కృత నిశ్చయంతో పని చేసిన పూడేఉపాధ్యాయ లోకానికి ఉపయోగమని ఈ సందర్భంగా సతీష్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం మండల, అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బి.సోమయ్య, ఐ.వెంకటేశ్వరరావులు పాల్గొన్నారు.

పేకాటస్థావరంపై దాడి

తల్లాడ, జనవరి 4: తల్లాడ మండలం మల్సూర్‌తండాలోని పేకాట స్థావరంపై గురువారం తల్లాడ పోలీసులు దాడి చేశారు. ఎస్‌ఐ మేడ ప్రసాద్ ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది దాడిచేసి పేకాటాడుతున్న ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని వారి వద్దనుంచి రూ.1800 నగదును స్వాధీనం చేసుకున్నా రు. మరో ఏడుగురు వ్యక్తులు పరారీలో ఉన్నారు.

సినిమాలు

సత్తుపల్లి

• శ్రీనివాస	ఒక్కక్షణం
• శ్రీబాలాజీ	హలో
• సాయి బాలాజీ	ఎంసీఏ
• శ్రీకృష్ణ	దెయ్యం ఉందా లేదా

'స్వచ్ఛ సర్వేక్షణ్'పై అవగాహన పెంపొందాలి

నగరపంచాయతీ చైర్‌పర్సన్ స్వాతి

సత్తుపల్లి, జనవరి4: సత్తుపల్లి నగర పంచాయతీ పరిధిలో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని స్వచ్ఛసర్వేక్షన్ 2018 కార్యక్రమంపై నగర పంచాయతీ చైర్‌పర్సన్ దొడ్డాకుల స్వాతి గోపాలరావు అవగాహన కల్పించారు. గురువారం పట్టణంలో జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ నగర పంచాయతీ పరిధిలోని అన్ని వీధుల్లో చెత్త, చెదారం బయటపడేయకుండా తడి చెత్త, పొడి చెత్తను వేరుగా ఉంచుతూ చెత్తను రిక్షాల్లో వేయాలని సూచించారు. ఇంటి పరిసర ప్రాంతాల్లో చెత్తను పడేయకుండా భద్రపరచి చెత్తను సేకరించే కార్మికులకు అందించాలని సూచించారు. స్వచ్ఛసర్వేక్షన్ 2018 కార్యక్రమం ద్వారా అన్ని శాఖల వారికి అవగాహన కల్పించి నగర పంచాయతీని శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మహిళా గ్రూపు సంఘాల సభ్యులు నగర పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న చైర్‌పర్సన్ స్వాతి

7న కల్లూరులో ముగ్గుల పోటీలు

కల్లూరు, జనవరి 4: కల్లూరులోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకుని ఈ నెల ఏడవ తేదీన కల్లూరు ఆర్యవైశ్య పట్టణ కమిటీ ఆధ్వర్యంలో మహిళలకు ప్రత్యేకంగా ముగ్గుల పోటీలు నిర్వహించనున్నట్లు ఆ సంఘం అధ్యక్షుడు కాటేపల్లి కిరణ్‌కుమార్ తెలిపారు. ఏడో తేదీన ఉదయం తొమ్మిది గంటలకు పోటీలు ప్రారంభమవుతాయనిపేర్కొన్నారు. పోటీల్లో పాల్గొనదలచిన మహిళలు ఎవరికి వారే తమ ముగ్గుల రంగులను వెంట తీసుకుని రావాలని కోరారు.

సాగర్‌జలాల విడుదలకు వంటావార్పు

తల్లాడ, జనవరి 4: ఎన్నెస్పీ సిరిపురం మేజర్‌కాల్వకు సాగర్‌జలాలు విడుదల చేయాలని కోరుతూ గురువారం స్థానిక ఎన్నెస్పీ సబ్‌డివిజన్ కార్యాలయం ఎదుట ఆయకట్టు రైతులు వంటావార్పు కార్యక్రమాన్ని నిర్వహించారు. సిరిపురం మేజర్‌కాల్వ ఆయకట్టు పరిధిలోని భూముల్లో సాగుచేసిన మొక్కజొన్న, వరి, మిర్చి తదితర పంటలకు సాగునీరందించేందుకు తక్షణమే సాగర్ జలాలు విడుదల చేయాలని రైతులు డిమాండ్ చేశారు. వేలాది రూపాయలు పెట్టుబడులు పెట్టి సాగునీరందక పైర్లు ఎండిపోతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయమై ఎన్నెస్పీ ఏఈ రాంబాబుకు రైతులు మొరపెట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆయకట్టు రైతులు గుంటుపల్లి వెంకటయ్య, గురిజాల రామారావు, యిజం కృష్ణార్జున్ రావు, కృష్ణయ్య, దివెల సీతారామయ్య, మానుపాటి వెంకటి పాల్గొన్నారు.


వంటావార్పు నిర్వహిస్తున్న రైతులు

'పేదలకు సహాయపడటం అభినందనీయం'

తల్లాడ, జనవరి 4: పేదలకు మానవతాదృక్పథంతో సహాయ మందించటం అభినందనీయమని సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య కొనియాడారు. గురువారం తల్లాడ మండలం మల్లవరం గ్రామంలో ఇటీవల మృతిచెందిన అద్దంకి వెంకటేశ్వర్లు(దోనెసు) స్మారకార్థం కుమారుడు అద్దంకి ప్రవీణ్ పేదలకు దుప్పట్లు పంపిణీ చేసే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే మాట్లాడారు. తమ ఉన్నతి కోసం శ్రమించిన తండ్రి వెంకటేశ్వర్లు జ్ఞాపకార్థం కుమారుడు ప్రవీణ్ సేవా కార్యక్రమాలు నిర్వహించటం ప్రశంసనీయమన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మేడి సీతారాములు, మాజీ ఉపసర్పంచ్ అద్దంకి వెంకటేశ్వర్లు, టీడీపీ మండల అధ్యక్షుడు దూపాటి భద్రరాజు, గ్రామ కమిటీ అధ్యక్షుడు తుటారి వెంకటి, మేడి కృష్ణయ్య, ఇస్రాయేలు పాల్గొన్నారు.


వృద్ధురాలికి దుప్పటి పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే సండ్ర

'ఆత్మరక్షణకు కరాటే అనివార్యం'

సత్తుపల్లి, జనవరి 4: విద్యార్థినిలు శారీరక సామర్థ్యం పెంచుకోవడంతో పాటు ఆత్మరక్షణకు కరాటే ఎంతగానో ఉపయోగపడుతుందని కరాటే బ్లాక్‌బెల్ట్ ఆరవ డాన్ పిచ్చయ్య అన్నారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థినిలకు కరాటేలో శిక్షణ తరగతులు ప్రారంభించారు. ఈ సందర్భంగా కరాటేలో విభాగాలు, శారీరక వ్యాయామం ఆవశ్యకత గురించి వివరించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాజేశ్వరరావు మాట్లాడుతూ విద్యాశాఖ కమిషనర్ ఉత్తర్వుల మేరకు కరాటేలో ప్రత్యేక శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం ప్రారంభమైన తరగతులు మార్చినెల వరకు కొనసాగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు రమణ, థామస్, రవిచంద్ర, శ్రీనివాస రెడ్డి, యాకూబ్, నాగరాజుకుమార్ పాల్గొన్నారు.


కరాటేపై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

దిష్టిబొమ్మ దహనం

సత్తుపల్లి, జనవరి 4: ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో స్థానిక బస్టాండ్ సమీపంలో ప్రధాన రహదారిపై మతోన్మాద దిష్టిబొమ్మను దహనం చేశారు. గురువారం జరిగిన ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు చింతల రమేష్ మాట్లాడుతూ మహారాష్ట్రలో దళితులపై బీజేపీ, ఆర్ఎస్ఎస్, శివసేన దాడులు చేయడం దారుణమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షు డు పి.గోవర్దన్, పట్టణ అధ్యక్ష కార్యదర్శులు నివాస్, శివలు పాల్గొన్నారు.

'పది' విద్యార్థులకు అల్పాహారం పంపిణీ

తల్లాడ, జనవరి 4: తల్లాడ మండలం అన్నారుగూడెం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో పదోతరగతి విద్యార్థుల ప్రత్యేక తరగతుల దృష్ట్యా విద్యార్థులకు అల్పాహారం పంపిణీ చేసే కార్యక్రమాన్ని గురువారం సర్పంచ్ దొడ్డా నిర్మల, ఎంఈవో ఎన్.దామోదర్‌ప్రసాద్ ప్రారంభించారు. పాఠశాలలో పని చేసే జీవశాస్త్ర ఉపాధ్యాయుడు మాదినేని నర్సింహారావు విజ్ఞప్తి మేరకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురంకు చెందిన కందుల దుర్గాప్రసాదరావు, ఉషారాణి దంపతులు తమ కుమారుడు స్వర్గీయ కృష్ణప్రణీత్ జ్ఞాపకార్థం అల్పాహార కార్యక్రమ నిర్వహణకు రూ.12వేలు వితరణగా అందజేశారు. ఈమేరకు ప్రత్యేక తరగతులకు హాజరయ్యే పదోతరగతి విద్యార్థులకు పబ్లిక్ పరీక్షల వరకు ప్రతి రోజూ సాయంత్రం అల్పాహారం పంపిణీ చేయాలని నిర్ణయించారు. పంపిణీ కార్యక్రమంలో ఎస్ఎంసీ చైర్మన్ చిగుళ్ల బసవయ్య, ప్రధానోపాధ్యాయుడు కె.కుమార్, ఎం.రాజకుమారి, కృపానందం, పి.కరుణ, ఎస్.అంజనాదేవి, జి.ప్రసాదరావు, పులి వెంకటేశ్వర్లు, సునీత పాల్గొన్నారు.


అన్నారుగూడెం పాఠశాలలో విద్యార్థులకు అల్పాహారాన్ని పంపిణీ చేస్తున్న సర్పంచ్

ఓపెన్‌కాస్ట్‌తో ఎన్టీఆర్ నగర్ వాసులకు ఇబ్బందులు

సత్తుపల్లి, జనవరి 4: సత్తుపల్లిలోని జేవీఆర్ ఓసీ-1లో బ్లాస్టింగ్ కారణంగా స్థానిక ఎన్టీఆర్ కాలనీవాసులు తీవ్రఇబ్బందులు ఎదుర్కుంటున్నారని లంబాడీ హక్కుల పోరాట సమితి నాయకులు పేర్కొన్నారు. గురువారం కల్లూరు ఆర్డీవో కుముదినిసింగ్‌కు ఈ మేరకు వినతి పత్రం అందచేసారు. ఓపెన్ కాస్టు వల్ల వచ్చే దుమ్ము, ధూళి వలన ఎన్టీఆర్ కాలనీవాసులు అనారోగ్యానికి గురి అవుతున్నారని బ్లాస్టింగ్ కారణంగా కాలనీ ఇళ్ల బీటలు వారి కూలేందుకు సిద్ధంగా ఉన్నాయని పేర్కొన్నారు. ఓసీ-1 అండర్ గ్రౌండ్ మైన్‌గా అభివృద్ధి చేయాలని కోరారు. వినతి పత్రం అందచేసిన వారిలో ఎల్‌హెచ్‌పీఎస్ రాష్ట్ర కార్యదర్శి గుగులోతు రాజేష్‌నాయక్, సత్తుపల్లి నియోజకవర్గ ఇంచార్జ్ బి.నందునాయక్, జిల్లా అధ్యక్షుడు బద్రునాయక్ ఉన్నారు.

కల్లూరులో విద్యార్థుల శ్రమదానం

కల్లూరు, జనవరి 4: కల్లూరు మండలంలోని చెన్నూరు గ్రామంలో ఎన్ఎస్ఎస్ ప్రత్యేక వేసవికాల శిబిరంలో భాగంగా గురువారం ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందిన విద్యార్థులు శ్రమదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా దళితవాడలోని స్మశానవాటికలో దట్టంగా పెరిగిన తుమ్మ చెట్లను, ఇతర ముళ్ల చెట్లను తొలగించి ప్రాంగణాన్ని పరిశుభ్రం చేసారు. పంట పొలాలకు నీరందించే కాలువల్లో పేరుకుపోయిన పూడిక, పిచ్చి మొక్కలు, చెట్లను తొలగించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ప్రిన్సిపాల్ డాక్టర్ కుటుంబాక శ్రీనివాసరావు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ అతహర్అలీ, పాఠశాల హెచ్ఎం సున్నా కృష్ణయ్య, అధ్యాపకులు బి.వీరభద్రం, విద్యార్థులు పాల్గొన్నారు.

ఉచిత కరెంట్ ఘనత కేసీఆర్‌దే

ప్రజల సమస్యలు తెలుసుకునేందుకు త్వరలో ఎంపీ 'పల్లెనిద్ర'

టీఆర్‌ఎస్ జిల్లా నాయకులు బొర్రా రాజశేఖర్

కొణిజర్ల, జనవరి4: దేశంలో ఎక్కడాలేని విధంగా రాష్ట్రంలో రైతుల కోసం సాగుకు 24గంటల విద్యుత్ ఇస్తున్నారని, దీనిని సద్వినియోగం చేసుకోవాలని టీఆ ర్‌ఎస్ జిల్లా నాయకులు బొర్రా రాజశేఖర్ తెలిపారు. గురువారం కొణిజర్లలో ఆయన మాట్లాడారు. ప్రజల సమస్యలు తెలుసుకునేందుకు త్వరలో ఖమ్మం ఎంపీ పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి 'పల్లెనిద్ర' కార్యక్రమాన్ని చేప డతారని తెలిపారు. పార్టీ కార్యకర్తలంతా ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రచారం నిర్వహించాల న్నారు. పోట్ల శ్రీనువాసరావు అధ్యక్షతన జరిగిన కార్య క్రమంలో వైరా మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్ రాయల పుల్లయ్య, వైరా ఏఎంసీ డైరెక్టర్లు కోసూరి శ్రీను, కొనకం చి మోష, కొణిజర్ల వైస్‌ఎంపీపీ తాళ్లూరి చిన్నపుల్లయ్య, నాయకులు సూతగాని జైపాల్, పరికపల్లి శ్రీను, పోట్ల వెంకటేశ్వరరావు, కావూరి నాగేశ్వరరావు, లకావత్ దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న బొర్రా రాజశేఖర్

నీటివిడుదలను పరిశీలించిన ఎమ్మెల్యే


నీటివిడుదలను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే మదన్‌లాల్, నాయకులు

ఏన్కూరు, జనవరి 4: మండలంలోని తిమ్మారావుపేట ఎన్నెస్పీ లాకుల నుంచి వైరా జలాశయానికి విడుదలైన నీటిని గురువారం వైరా ఎమ్మెల్యే బాణోతు మదన్‌లాల్ పరిశీలించారు. ఎన్నెస్పీలాకుల నుంచి వైరా జలాశయానికి సుమారు 350క్యూసెక్కుల నీళ్ల వెళ్తున్నా యి. అనంతరం పలు రైతులు తిమ్మారావుపేట సమీపంలో వాగుపై వంతెన లేదని దృష్టికి తీసుకురాగా త్వరలోనే బ్రిడ్జి నిర్మాణానికి కృషిచే స్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు గుత్తా వెంకటేశ్వర రావు, సక్రునాయక్, మచ్చా వెంకటేశ్వరరావు, గిద్దగిరి సత్యనారాయణ, వనమా విశ్వేశ్వరరావు, సోందుమియా పాల్గొన్నారు.

తాటిపూడి పాఠశాలకు ఆటవస్తువుల పంపిణీ

వైరా, జనవరి 4: వైరా లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో మండలంలోని తాటిపూడి ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ఆటవస్తువులను గురు వారం లయన్స్‌క్లబ్ జిల్లా గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ పంపిణీ చేశారు. లయన్స్‌క్లబ్ ప్రముఖులు మోత్కూరి మురళీధర్‌రావు, డాక్టర్ రాఘవరెడ్డి, పుట్టినరోజు సందర్భంగా వీటిని అందించారు. లయన్స్‌క్లబ్ ప్రముఖులు తీగెల మోహన్‌రావు, యు.శ్యాంబాబు, పి.ఉపేంద్రరావు, వై.బుచ్చిరామారావు, వై.రాజారావు, సర్పంచ్ ఇలారపు వాసు, ఉపస ర్పంచ్ కాటంరాజు ఎంఈవో తదితరులు పాల్గొన్నారు.

సాగులో పరిమితంగా విద్యుత్ వినియోగించాలి

కల్లూరు, జనవరి 4: రైతులు వ్యవసాయ సాగులో పంటల అవసరాలకు పరిమితంగా విద్యుత్‌ను వినియోగించాలని జిల్లా రైతు సమన్వయ కమిటీ సభ్యులు పసుమర్తి చంద్రరావు, మండల కన్వీనర్ డాక్టర్ లక్కినేని రఘులు పేర్కొన్నారు. కల్లూరు మండలంలోని బత్తు లపల్లిలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో గురువారం విద్యుత్ మోటర్లకు ఆటో స్టార్టర్ల తొలగింపుపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

డ్రమ్‌సీడర్‌తో వరిసాగు మేలు

ఏవో బాలాజీ

ఏన్కూరు, జనవరి 4: డ్రమ్‌సీడర్ ద్వారా కానీ వెదజల్లే పద్ధతి ద్వారా గానీ వరి సాగు చేసుకోవాలని ఏవో బాలాజీ రైతులకు సూచించారు. గురువారం ఏన్కూరు మండ లం టీఎల్‌పేట గ్రామంలో డ్రమ్‌సీడర్ ద్వారా వరిసాగుచేసే విధానాన్ని చూపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్రమ్‌సీ డర్ ఎకరాకు ఎనిమిదికేజీల వరివిత్తనాలు సరిపోతాయని, నాటు వేసే పద్ధతి ఉండదని, ఎకరాకు రూ.నాలుగువేలు ఆదా అవుతుంద ని, ముందుగా కోతకు వస్తుందని వివరించా రు. రైతులు ఆటోస్టార్టర్లను తొలగించి, ఉచిత విద్యుత్‌కు సహకరించాలని కోరారు.

'ఉద్యోగహామీలను విస్మరించిన ప్రభుత్వాలు'

తల్లాడ, జనవరి 4: కేసీఆర్ ప్రభుత్వం ఇంటికో ఉద్యోగం, నరేంద్రమోడీ ప్రభుత్వం సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలిస్తామని ఇచ్చిన హామీలను ఉల్లంఘించారని పీవైఎల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పీవై.పుల్లయ్య అన్నారు. గురువారం తల్లాడలో నిర్వహించిన పీవైఎల్ జిల్లా మహా సభల ఆహ్వాన సంఘం ఏర్పాటు సమావేశంలో ఆయన ప్రసంగించారు. నిరుద్యోగులకు ఉద్యోగాల ఖాళీ గురించి శ్వేతపత్రం విడుదల చేయాలని, ఉద్యోగ క్యాలెండర్‌ను ప్రక టించాలని డిమాండ్ చేశారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థులకు ఉచిత కోచింగ్ ఇప్పించి రిక్రూట్‌మెంట్ చేపట్టాలని, నిరుద్యో గులందరికి ఉద్యోగభృతి ఇవ్వాలని, పబ్లిక్ ఎంప్లాయిమెంట్ యాక్టును ప్రవేశపెట్టాలని కోరారు. పీవైఎల్ జిల్లా అధ్య క్షుడు గంటా శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన సమావే శంలో ఎన్డీ వైరా-కల్లూరు డివిజన్ కార్యదర్శి కె.అర్జున్‌రావు, పీవోడబ్ల్యూ జిల్లా కార్యదర్శి శిరోమణి, ఏఐకేఎంఎస్ డివిజన్ కార్యదర్శి పాశం అప్పారావు, పీవైఎల్ జిల్లా నాయకులు షేక్.లాల్‌మియా, జె.భరత్, జి.దేవ, దారావత్ శ్రీనివాస రావు, మందా సురేష్, ఎన్.ఆజాద్ ప్రసంగించారు.


సమావేశంలో మాట్లాడుతున్న పుల్లయ్య

9నుంచి ఆళ్లపాడులో కబడ్డీ పోటీలు


బ్రోచర్లను ఆవిష్కరిస్తున్న కాంగ్రెస్ నాయకులు

బోనకల్, జనవరి 4: మండలంలోని ఆళ్లపాడు గ్రామంలో ఏని మిది మండలాల కబడ్డీ, క్రికెట్ పోటీలను ఆమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యం లో ఈ నెల9 నుంచి 15వరకు నిర్వ హించనున్నట్లు కాంగ్రెస్ పార్టీ మం డలాధ్యక్షుడు గాలి దుర్గారావు తెలిపారు. మండలంలోని ఆళ్లపాడు గ్రా మంలో గురువారం క్రీడా పోటీల బ్రోచర్లను కాంగ్రెస్ నాయకులు ఆవి ష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మధిర, బోనకల్, చింతకాని, ఎర్రుపాలెం, ముదిగొండ, కొణిజర్ల, వైరా, వత్సవాయి మం డలాల క్రీడాకారులు పోటీలకు రావాలని కోరారు. ఆసక్తిగల క్రీడా కారులు తమ జట్ల పేర్లను నమోదు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్ర మంలో కాంగ్రెస్ నాయకులు పార కోటేశ్వరావు, మందడపు రవి, బుం గా రాములు, కందుల పాపా రావు, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజలంతా ఐకమత్యంతో మెలగాలి

సామాజిక సమరసతా రాష్ట్ర కన్వీనర్ ప్రసాద్


సభలో మాట్లాడుతున్న అప్పాల ప్రసాద్

బోనకల్, జనవరి 4: భిన్నత్వంలో ఏకత్వం గుర్తించి ప్రజలం దరూ ఐకమత్యంతో మెలగాలని సామాజిక సమరసతా రాష్ట్ర కన్వీనర్ అప్పాల ప్రసాద్ సూచించారు. బోనకల్ గ్రామంలోని శివాల య ప్రాం గణంలో గురువారం జరిగిన సామాజిక సమరసతా సమ్మేళ నంలో ఆయన పాల్గొని ప్రజలకు విచక్షలేని సమాజం గురించి దిశానిర్దేశం చేశా రు. హిందూ సమాజంలో కొన్ని సంవత్సరాలుగా చోటుచేసుకున్న వివక్ష త, అంటరానితనాన్ని తొలగించాలన్నారు. అందరూ సమానమన్న భావ న కలిగినపుడే ఆదర్శ సమాజ నిర్మాణం జరుగుతుందన్నారు. ఈ కార్యక్ర మంలో శ్రీరక్ష హాస్పిటల్స్ అధినేత గొంగూర వెంకటే శ్వర్లు, రిటైర్డ్ ఐజి బొమ్మకంటి శంకర్‌రావు, జడ్పీటీసీ బాణోతు కొండ, సొసైటీ చైర్మన్ యా ర్లగడ్డ చిన్ననర్సింహ, శివాలయ, ఆంజనేయ దేవాలయాల చైర్మన్‌లు మరీదు తిరుపులు, బొమ్మ కంటి రంగరావు, యార్లగడ్డ రాఘవ, లక్కి శెట్టి అశోక్, మల్లెల నాగరాజు, అశోక్, సాయి, గోపి పాల్గొన్నారు.

'ఎత్తిపోతల'తో భూములు సస్యశ్యామలం

వందనంలో భట్టిదంపతులకు ఘన సన్మానం


గజమాలతో భట్టి దంపతులను సత్కరిస్తున్న దృశ్యం

చింతకాని, జనవరి 4: నిత్యం కక్షలు కార్పణ్యాలతో కర్రపుటేరులు పారే గ్రామాలలో ఎత్తిపోతల పథకం నిర్మించి బీడు భూముల ను సాగులోకి తీసుకువచ్చి పచ్చని పంటలు పండిస్తున్నట్లు టీపీసీ వర్కింగ్ ప్రెసిడెంట్,స్థా నిక ఎమ్మెల్యే మల్లు భట్టివిక్రమార్క తెలిపా రు. చింతకాని మండలం వందనం గ్రామంలో వందనం, కొదుమూరు గ్రామాలకు లిఫ్టు ని ర్మాణం చేసి పంట పొలాలకు సాగు నీరు అం దిస్తున్న సందర్భంగా గురువారం వందనం గ్రామంలో గ్రామస్తులు, అఖిలపక్ష పార్టీలు, లిఫ్టు ఇరిగేషన్ కమిటీ సభ్యులు భట్టిదంపతు లకు ఘన సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తను శాసనసభ్యుడిగా గెలిపిస్తే వందనం,కొదుమూరు గ్రామాలకు లిఫ్టు నిర్మాణం చేసి పొలాలకు సాగు నీరు అందిస్తామని హామీఇచ్చానని అది నెరవేరిం దన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీ సీ సభ్యు రాలు కూరపాటి కిరీషా, నాయకులు పెంట్యా ల అప్పారావు, పాశం సంజీవరెడ్డి, అవుల ఐతంరాజు, ఆవుల లక్ష్మీకాంతరెడ్డి, షేక్ మెహి న్, ఉద్దండ్ సాహెబ్ తదితరులు పాల్గొన్నారు.

'ఏబీఎన్-ఆంధ్రజ్యోతి' స్ఫూర్తితో

మోదుగు ఆకుల్లో అయ్యప్పస్వాముల సద్ది

బోనకల్, జనవరి 4: ఏబీఎన్-ఆంధ్రజ్యోతి స్ఫూర్తితో బోనకల్ మండలం బ్రహ్మణపల్లి గ్రామం లో అయ్యప్ప దీక్షాపరులు ప్లాస్టిక్ వస్తువులను వాడ మంటూ ప్రతిజ్ఞ చేశారు. గ్రామంలో జరిగిన పడి పూజలో కూడ స్వచ్ఛ శబరిమల కోసం తాము ముం దుంటామని గురుస్వామి రావుట్ల సత్యనారాయణ చారి స్వాములందరిని చైతన్య పరిచారు. ఇందులో భాగంగా సద్ది చేసేందుకు గాను ప్లాస్టిక్ వస్తువులు లేకుండా స్వాములందరూ మోదుగు ఆకుల్లో భోజ నం చేశారు. తాగడానికి కూడా స్టీల్ గ్లాసులను వాడా రు. తమ వంతుగా ప్లాస్టిక్ నిషేధానికి కట్టుబడి ఉం టామని అందరూ స్పష్టంచేశారు.


మోదుగు ఆకులలో సద్దిచేస్తున్న స్వాములు

మంద కృష్ణ అరెస్టుకు నిరసనగా ఎమ్మార్పీఎస్ రాస్తారోకో

బోనకల్/కల్లూరు/ముదిగొండ/ఎర్రుపాలెం, జనవరి 4: ఎమ్మార్పీఎస్ నేత మంద కృష్ణ అరెస్టుకు నిరసనగా గురువారం బోనకల్- జగ్గయ్యపేట రహదారిపై ఎమ్మార్పీఎస్ నాయకులు రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ కోసం శాంతియుతంగా దీక్ష చేస్తున్న తమ అధినేతను అక్రమంగా నిర్బంధించడం అప్రజా స్వామ్యమన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కోట హన మంతురావు, గద్దల వెంకటేశ్వర్లు, వెంకటరత్నం పాల్గొన్నారు.

కల్లూరు ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో గురువారం ముఖానికి గంతలు కట్టుకుని అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన కార్య క్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ నాయ కులు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ కోసం ప్రభుత్వం అఖిలప క్షాన్ని ఢిల్లీకి పంపాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు పరిగడుపు రాము, బొల్లెపోగు కృష్ణ, జొన్నలగడ్డ నవీన్, జి.కృష్ణ, పిచ్చయ్యలు పాల్గొన్నారు. ముదిగొండలో మండల అధ్యక్షుడు మునేష్‌మాదిగ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఎర్రుపాలెం అంబేద్కర్ సెంటర్లో సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేశా రు. నాయకులు కూరపాటి ప్రభాకర్, దేవకొండ వెంకటేశ్వర్లు తదితరులు ఈ నిరసనలో పాల్గొన్నారు.


కల్లూరులో నిరసన తెలుపుతున్న నాయకులు

బిడ్డా... భారమయ్యామా?

- దయనీయస్థితిలో వృద్ధ దంపతులు
- ఇంటి ఎదుట నిరసన
- వేధించలేదు: కుమారుడు



నిరసన తెలుపుతున్న వృద్ధ దంపతులు

పాల్వంచ టౌన్, జనవరి 4: నవమాసాలు మోసి కని పెంచారు. ప్రయోజకుడిని చేశారు. వృద్ధాప్యంలో ఉన్న తల్లిదండ్రులకు చేదోడువాదోడుగా ఉండాల్సింది పోయి అమానవీయంగా ప్రవర్తించాడు ఆ కుమారుడు. ఏకంగా ఇంటి నుంచి గెంటేశాడు. పాల్వంచ పట్టణం గట్టాయిగూడేనికి చెందిన పమ్మి సుదర్శనాచారి, స్వరాజ్యలక్ష్మి దంపతులకు ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. కుమార్తెల పెళ్లి చేశారు. కుమారుడు ప్రేమ వివాహం చేసుకుని వేరే కాపురం పెట్టాడు. సుదర్శనాచారి కేటీపీఎస్‌లో ఫోర్‌మన్‌గా పనిచేసి పదవీ విరమణ పొందాడు. సతీష్‌ను ఆర్థిక సమస్యలు చుట్టుముట్టడంతో తండ్రి చెంతకు చేరాడు. భార్యతో సహ వచ్చాడు. ఈనేపథ్యంలో పదవీ విరమణ సొమ్ముతో ఓ దుకాణం పెట్టించాడు. మొదట్లో సతీష్ ఆయన భార్య సుదర్శనాచారి, స్వరాజ్యలక్ష్మితో బాగానే ఉండేవారు. తర్వాత సూటిపోటి మాటలతో వేధించేవారు. కొన్నాళ్లు భరించిన ఆ వృద్ధదంపతులు ఇల్లు వదిలి బంధువుల ఇళ్లకు వెళ్లారు. ఇలా రెండు సంవత్సరాలు గడిపారు. గతంలో స్వరాజ్యలక్ష్మికి మూడుసార్లు హృద్రోగానికి సంబంధించి శస్త్రచికిత్సలు జరిగాయి. సుదర్శనాచారి మధుమేహంతో బాధపడుతున్నాడు. బంధువుల ఇళ్లల్లో ఉండలేక గురువారం సొంతింటికి వచ్చారు. విషయం తెలుసుకున్న కుమారుడు ఇంటికి తాళం వేశాడు. ఇంట్లోకి వెళ్లే ప్రయత్నం చేసినా రానీయలేదు. దీంతో సుదర్శనాచారి,రాజ్యలక్ష్మి ఇంటి ఎదుట నిరసనకు దిగారు. ఈక్రమంలో సీఐ, కులపెద్దలు సమక్షంలో పంచాయతీ నిర్వహించారు. ఈనెల19న ఇల్లు అప్పగించేలా అంగీకరించటంతో వారు శాంతించారు.

ఇబ్బంది పెట్టలేదు : కుమారుడు సతీష్

'నేను నా భార్య మా అమ్మనాన్నల ఇంట్లో ఉంటున్నాం. మేం వారిని ఇబ్బంది పెట్టలేదు. వారే బంధువుల ఇళ్లకు వెళ్లారు. గురువారం వారు వస్తున్న విషయం మాకు తెలియదు. కొత్త ఇల్లు దొరకగానే ప్రస్తుతం మా అమ్మనాన్నల ఇంటిని ఖాళీచేస్తాం.

కరెంట్‌కాటుకు యువరైతు బలి

- మరో ఇద్దరికి గాయాలు
- ఇదే కుటుంబంలో మూడునెలల్లో ఇద్దరి మృతి

ఏన్కూరు, జనవరి 4: విద్యుదాఘాతం కారణంగా ఓ యువరైతు మృతిచెందాడు. ఈ సంఘటన ఏన్కూర్ మండల పరిధిలో జరిగింది. ఇమామ్‌నగర్ గ్రామానికి చెందిన లకావత్ సంతోష్(24) వ్యవసాయం జీవనాధారంగా జీవిస్తున్నాడు. గురువారం గ్రామానికి సమీపంలోని తమ పొలంలో విద్యుత్‌మోటారు చెడిపోయింది. దాన్ని బాగుచేసేందుకు మెకానిక్ నవీన్, సంతోష్, ఉపేందర్ కలిసి పొలం దగ్గరకు వెళ్లారు. అక్కడ మోటారు బాగుచేశారు. ఆతర్వాత విద్యుత్‌మోటారులో పైపులు దించేటప్పుడు పక్కనే ఉన్న 11కేవీ ట్రాన్స్‌ఫార్మర్‌కు పైపు తగిలి విద్యుత్‌షాక్‌కు గురయ్యారు. ఈముగ్గురిని ఏన్కూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తీసుకొచ్చారు. అందులో సంతోష్ పరిస్థితి విషమించటంతో 108వాహనం ద్వారా ఖమ్మం తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతిచెందాడు. నవీన్, ఉపేందర్‌కు తీవ్ర గాయాలయ్యాయి. కాగా వారిని మెరుగైన వైద్యం కోసం ఖమ్మం ఆసుపత్రికి తరలించారు. సంతోష్ హైదరాబాద్‌లో ఐటీఐ పూర్తి చేశాడు. గత ఏడాది నుంచి ఉద్యోగం కోసం ఎదురు చూస్తున్నాడు. ఖాళీగా ఉండకుండా ఏడాది నుంచి వ్యవసాయం చేస్తున్నాడు. ఊహించని పరిస్థితుల్లో చేతికొచ్చిన కొడుకు మృత్యువాతపడటంతో తల్లిదండ్రులు కన్నీరుమున్నీరవుతున్నారు. మృతదేహంపై పడి కుటుంబసభ్యులు రోదిస్తున్న తీరు హృదయవిదారకరంగా మారింది.



సంఘటన స్థలం ఇదే



సంతోష్(ఫైల్)

కుటుంబాన్ని వెంటాడుతున్న ప్రమాదాలు

ఇదిలా ఉండగా ఇదే కుటుంబానికి చెందిన ఇద్దరు మూడునెలల క్రితం జూలూరుపాడు సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు.ఈ సంఘటన మరువక ముందే ఆ కుటుంబంలో మరో యువకుడు విద్యుదాఘాతంతో మృతిచెందటంతో ఇమామ్‌నగర్ గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

పాల్వంచలో మహిళ హత్య

- అనుమానంతో కోడలిని అదుపులోకి తీసుకున్న పోలీసులు





దుర్గమ్మ మృతదేహం, భాగ్యరాణిని అదుపులోకి తీసుకుంటున్న పోలీసులు

పాల్వంచ రూరల్, జనవరి 4: పాల్వంచ మున్సిపాలిటీలోని వెంకటేశ్వరహిల్స్ కాలనీలో ఓమహిళ హత్యకు గురైంది. ఈ సంఘటన గురువారం జరిగింది. వెంకటేశ్వర హిల్స్ కాలనీలో నివాసముంటున్న బూర్గుల దుర్గమ్మ(55) కేటీపీఎస్‌లో గల టెలిఫోన్ ఎక్స్ఛేంజ్‌లో క్యాజువల్ కాంట్రాక్టర్‌గా పని చేస్తున్నారు. ఆమెకు కుమారుడు రాజేష్, కోడలు భాగ్యరాణి ఉన్నారు. వీరంతా కలిసే ఉంటున్నారు. కొడుకు రాజేష్ కేటీపీఎస్‌లో కారు డ్రైవర్‌గా పని చేస్తున్నాడు. భాగ్యరాణికి దుర్గమ్మకు మధ్య తరచూ గొడవలు జరుగుతున్నాయి. ఈక్రమంలో దుర్గమ్మ గురువారం హత్యకు గురైంది. కుమారుడు రాజేష్ వచ్చి తల్లి హత్యను తెలుసుకొని పోలీసులకు సమాచారం అందించారు. ఈ హత్యపై కోడలు భాగ్యారాణిపై అనుమానం ఉండటంతో పోలీసులు ఆమెను అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు. సీఐ రాఘవేందర్ రావు కేసు నమోదు చేశారు.

లారీ ఢీ.. యువకుడి దుర్మరణం



ప్రేమ్‌కుమార్ (ఫైల్)

కామేపల్లి, జనవరి4: అతివేగంతో లారీ మోటార్‌సైకిల్‌ను ఢీకొట్టిన సంఘటనలో యువకుడు మృతి చెందాడు. ఈ ఘటన మండల పరిధిలోని గోవింద్రాల గ్రామంలో డోర్నకల్-కొత్తలింగాల ప్రధాన రహదారిపై గురువారం జరిగింది. గోవింద్రాల గ్రామానికి చెందిన హట్కూర్ ప్రేమ్‌కుమార్(21) ద్విచక్ర వాహనంపై చేనుకు వెళ్లాడు. తిరిగి ఇంటికి వస్తుండగా గ్రామ శివరులో డోర్నకల్ నుంచి వస్తున్న లారీ ఢీకొట్టింది. ఈప్రమాదంలో ప్రేమ్‌కుమార్ తలకు బలమైన గాయం కావటంతో అక్కడికక్కడే మృతిచెందాడు. మృతుడి తండ్రి శంకర్ ఫిర్యాదు మేరకు లారీ డ్రైవర్ బానోతు శ్రీనుపై కేసునమోదు చేసినట్లు కామేపల్లి ఎస్ఐ రంజిత్‌కుమార్ తెలిపారు.

ఏసీబీ వలలో అవినీతిచేప

- రూ. 2 వేలు లంచం తీసుకుంటూ చిక్కిన ఖమ్మం అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్





దర్యాప్తు నిర్వహిస్తున్న ఏసీబీ అధికారులు, ఏసీబీకి పట్టుబడిన ఏసుపాదం

ఖమ్మం క్రైం, జనవరి4: ఖమ్మం సర్కిల్-2 లేబర్ ఆఫీసర్‌గా పనిచేస్తున్న అంబటి ఏసుపాదం రూ.2వేల లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డాడు. ఓ ట్రావెల్స్ సంస్థ రిజిస్ట్రేషన్‌కు సంబంధించి బాణోత్ శ్రీనివాసరావు అనే వ్యక్తి నుంచి లంచం డిమాండ్ చేయగా.. బాధితుడు ఏసీబీని ఆశ్రయించాడు. అతడి ఫిర్యాదుతో తన సిబ్బందితో రంగంలోకి దిగిన ఏసీబీ డీఎస్పీ సత్యనారాయణ నిందితుడు లంచం తీసుకుంటుండగా పట్టుకున్నారు. తాజా ప్రభుత్వ నిబంధనల ప్రకారం కార్లు తదితర వాహనాల రిజిస్ట్రేషన్‌కు లేబర్ అధికారి తనిఖీచేసి సర్టిఫికెట్ ఇవ్వాల్సి ఉంది. ఈ సర్టిఫికెట్ ఆధారంగా ఆర్టీఏ అధికారులు వాహనాలను రిజిస్టర్ చేస్తారు. దీంతో శ్రీనివాసరావు అనే కార్ ట్రావెల్స్ నిర్వాహకుడు తన కారుకు ఫిట్‌నెస్ సర్టిఫికెట్ కోసం గత నెల 23న మీ సేవలో లేబర్ అధికారికి దరఖాస్తు చేశాడు. నిబంధనల ప్రకారం దరఖాస్తు చేసిన మూడు రోజుల్లో సర్టిఫికెట్ ఇవ్వాల్సి ఉండగా లేబర్ అధికారి ఏసుపాదం అతనిని రోజుల తరబడి తిప్పుతున్నాడు. దీంతో శ్రీనివాసరావు నిలదీయటంతో తనకు రూ.3వేల లంచం ఇవ్వాలని డిమాండ్ చేశాడు. దీంతో బాధితుడు ఏసీబీని ఆశ్రయించాడు. గురువారం రూ.2వేలు ఇస్తుండగా పథకం ప్రకారం ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. దాడిలో ఏసీబీ సీఐ రమణమూర్తి పాల్గొన్నారు.

కిరోసిన్ పోసుకొని వ్యక్తి ఆత్మహత్య

బూర్గంపాడు,జనవరి4: కిరోసిన్ పోసుకొని వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ సంఘటన బుధవారం అర్ధరాత్రి సమయంలో చోటుచేసుకుంది. బూర్గంపాడు మండలకేంద్రానికి చెందిన చిన్నబత్తిని.బాలరాజు(40) పెయింటింగ్ పనులు చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. ఇటీవల మద్యానికి బానిసయ్యాడు. ఈక్రమంలో బూర్గంపాడులోని మైనారిటీ పాఠశాల సమీపంలో అర్ధరాత్రి సమయంలో ఒంటిపై కిరోసిన్ పోసుకుని నిప్పు అంటించుకున్నాడు. శరీరం పూర్తిగా కాలిపోవడంతో పరిస్థితి విషమించి అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడికి భార్య కళావతి, కూతురు ప్రవీణ ఉన్నారు. భార్య ఫిర్యాదు మేరకు బూర్గంపాడు ఎస్ఐ సంతోష్‌కుమార్ కేసు నమోదు చేశారు.

మైనర్‌పై లైంగికదాడి: కేసు నమోదు

అశ్వారావుపేట రూరల్, జనవరి 4: బాలికపై లైంగికదాడి ఘటనలో ఓ వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు సీఐ అబ్బయ్య తెలిపారు. ఈనెల 2న అశ్వారావుపేట మండలంలోని అచ్యుతాపురం గ్రామానికి చెందిన బాలికలు(కవల పిల్లలు) ఇంట్లో ఉన్నారు. దమ్మపేటకు చెందిన పి.వెంకటేశ్వరరావు అనే వ్యక్తి ఇంటికి వచ్చి మంచినీళ్లు కావాలని అడిగాడు. ఈక్రమంలో ఓ బాలికపై లైంగికదాడి చేశాడు. బాధితురాలు గురువారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దీంతో వెంకటేశ్వరరావుపై సీఐ అబ్బయ్య కేసు నమోదు చేశారు.

పెళ్లికి అంగీకరించిన ప్రియుడు

- ప్రేమికుల కుటుంబాలకు ఆళ్లపల్లి ఎస్ఐ కౌన్సెలింగ్

ఆళ్లపల్లి, జనవరి 4: ప్రేమించి పెళ్లికి నిరాకరించిన ఘటనలో కథ సుఖాంతమైంది. పెళ్లికి ఆ యువకుడు అంగీకరించటంతో వివాదం సద్దుమణిగింది.ఆళ్లపల్లి మండలంలో మైలారం గ్రామంలో రెండోరోజూ సమ్మక్క ప్రియుడి ఇంటి ఎదుట ఆందోళన చేసింది. ఈ ఘటనపై బుధవారం ఫిర్యాదు తీసుకున్న ఆళ్లపల్లి ఎస్ఐ మేకల కుమారస్వామి ఇరు కుటుంబాల పెద్దలకు,రాజబాబుకు కౌన్సెలింగ్ ఇచ్చారు. దీంతో రాజబాబు, ఆ యువతిని పెళ్లి చేసుకునేందుకు అంగీకరించాడు. ప్రియుడి తల్లిదండ్రులు పెళ్లికి ఒప్పుకోలేదని ఆళ్లపల్లి ఎస్ఐ కుమారస్వామి చెప్పారు. మళ్లీ శుక్రవారం కౌన్సెలింగ్ ఇస్తామన్నారు.

సెల్‌ఫోన్ల చోరీ ముఠా అరెస్ట్

ఖమ్మంక్రైం, జనవరి4: సెల్‌ఫోన్లు చోరీ చేసే ముఠాను పోలీసులు అరెస్ట్ చేశారు. వారి నుంచి రూ.ఆరులక్షలు విలువ చేసే 63 సెల్‌ఫోన్లు, రూ1.90లక్షలు స్వాధీనం చేసుకున్నారు. కొద్ది రోజుల క్రితం మయూరి సెంటర్‌లోని కొరియర్ సంస్థకు హైదరాబాద్ నుంచి సెల్ ఫోన్లు దిగుమతి అవుతున్నాయి. వీటిని ఆ ముఠా సభ్యులు కాజేశారు. నిందితులు రైల్వేస్టేషన్‌లో ఉన్నట్లు సమాచారం రావటంతో టూటౌన్ సీఐ రాజిరెడ్డి అదుపులోకి తీసుకున్నారు.మహబూబాబాద్‌కు చెందిన బానోత్ రవీందర్, మహబూబ్‌నగర్ జిల్లా కేతేపల్లికి చెందిన నంగిన మెని శివరాములు, ఈ దొంగతనానికి పాల్పడ్డారు.

ఇల్లెందులో ఇంటర్ విద్యార్థిని కిడ్నాప్

ఇల్లెందుటౌన్, జనవరి4: ఇల్లెందు జగదాంబ సెంటర్ సమీపంలోగల కాకతీయనగర్ కొలిమిచింత వద్ద ఇంటర్ విద్యార్థిని దుండగులు కిడ్నాప్ చేశారు. ఇద్దరు గుర్తు తెలియని వ్యక్తులు ఆటోలో వచ్చి లాక్కెళ్లారు. మోటార్ సైకిల్‌పై వస్తున్న ఓ యువకుడు ఇది గమనించాడు. ఎవరని ప్రశ్నించే సమయంలోనే ఆటో ఇక్కడి నుంచి వెళ్లిపోయింది. బాధితురాలు పట్టణంలోని ఒక ప్రవేట్ కళాశాలలో ఇంటర్ చదువుతోందని కాకతీయనగర్ మహిళలు పేర్కొన్నారు. సంఘటన సమాచారం అందుకున్న పోలీసులు నెం. 2 బస్తీ, కాకతీయనగర్ తదితర ప్రాంతాల్లో విస్తృతంగా గాలింపు చర్యలు చేపట్టారు.

దినఫలాలు

అదృష్టసంఖ్యలు : 5, 6, 8


మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): ప్రకటనలు, బోధన రంగాల వారికి అనుకూలం. చిన్నారుల విషయంలో బాధ్యతను నిర్వర్తిస్తారు. సృజనాత్మకంగా వ్యవహరించి వృత్తి, వ్యాపారాల్లో లక్ష్యాలు సాధిస్తారు. ప్రియతములు, చిన్నారుల వైఖరి మనస్తాపం కలిగిస్తుంది.


వృషభరాశి: (ఏప్రిల్21-మే20): ప్రయాణాల్లో అసౌకర్యం కలుగుతుంది. వేడుకలు, సమావేశాలకు ఏర్పాట్లు చేస్తారు. కుటుంబ సభ్యుల వైఖరి ఆవేదన కలిగిస్తుంది. రియల్ ఎస్టేట్, గృహ నిర్మాణ రంగాల వారికి ఉత్సాహం కలిగించే సమాచారం అందుతుంది. సంకల్పం ఫలిస్తుంది.


మిథునరాశి: (మే21-జూన్21): సన్నిహితుల ఆరోగ్యం కలవరపెడుతుంది. విద్య, ప్రయాణాలు, కాంట్రాక్టు వ్యవహారాలకు అవసరమైన నిధులు సర్దుబాటవుతాయి. రవాణా, బోధన రంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరంగా ఉంటుంది.


కర్కాటకరాశి: (జూన్22-జూలై23): బహుమతులు అందుకుంటారు. స్పెక్యులేషన్స్, పందాలు, పోటీల్లో ఆర్థికంగా లాభిస్తుంది. పెట్టుబడుల్లో నిదానం అవసరం. విలువైన వస్తువులు సేకరిస్తారు. అదనపు ఆదాయం కోసం చేసే ప్రయత్నాలుఫలిస్తాయి. సంకల్పం నెరవేరుతుంది.



సింహరాశి: (జూలై24-ఆగస్ట్23): ఉద్యోగం, నూతన వ్యాపార విషయాల్లో ప్రోత్సాహకరం. ఆరోగ్యంపై దృష్టి సారిస్తారు. పట్టుదలతో పనిచేసి లక్ష్యాలు సాధిస్తారు. విందు, వినోదాల్లో పరిమితి పాటించాలి. వ్యాపార వ్యవహారాల్లో కీలక నిర్ణయాలు తీసుకుంటారు.


కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): దీర్ఘకాలిక పెట్టుబడులకు అనుకూలం. సినీ, రాజకీయ రంగాల వారికి శుభప్రదం. ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాల్లో ఆటంకాలు ఎదురవుతాయి. దూరంలో ఉన్న ప్రియతముల కలయిక ఆనందం కలిగిస్తుంది.


తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): బంధుమిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు. గృహ రుణాలు మంజూరవుతాయి. సహకార సంఘాలు, కాలనీ సమావేశాల్లో అసౌకర్యం కలుగుతుంది. ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరం. వేడుకలు, శుభకార్యాలకు ఏర్పాట్లు చేస్తారు.


వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): వృత్తి, వ్యాపారాలకు సంబంధించిన కీలక సమాచారం అందుకుంటారు. ఇంటర్వ్యూలలో ఆశించిన ఫలితాలు రాకపోవచ్చు. ప్రముఖులతో సమావేశాలు సత్ఫలితాలనిస్తాయి. పెద్దల సహకారంతో విద్యా సంస్థలతో పనులు పూర్తిచేస్తారు.


ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): అంచనాలు ఫలిస్తాయి. ఆర్థిక విషయాల్లో బంధుమిత్రుల సహకారం లభిస్తుంది. సంకల్పం ఫలిస్తుంది. ఆర్థికపరమైన సమావేశాలు, చర్చల్లో నిరాశ తప్పకపోవచ్చు. దూర ప్రయాణాలకు అవసరమైన నిధులు సమకూర్చుకుంటారు.


మకరరాశి(డిసెంబర్22-జనవరి21): రుణ ప్రయత్నాలు ఫలించకపోవచ్చు. సంస్మరణలు, ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొంటారు. పాత వస్తువుల విక్రయంపై దృష్టి సారిస్తారు. లక్ష్య సాధనలో గత అనుభవం తోడ్పడుతుంది. పెట్టుబడులపై దృష్టి పెడతారు.


కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): ప్రత్యర్థులపై కన్నేయండి. బృంద కార్యక్రమాలు, వేడుకల్లో పాల్గొంటారు. జనసంబంధాలు విస్తరిస్తాయి. న్యాయ పోరాటాల్లో విజయం దోబూచులాడే అవకాశం ఉంది. దూరంలో ఉన్న బంధుమిత్రుల కలయిక ఆనందం కలిగిస్తుంది.


మీనరాశి: (ఫిబ్రవరి19-మార్చి20): కొత్త పనుల ప్రారంభానికి అనుకూల సమయం కాదు. వృత్తి, వ్యాపారాల్లో ఆర్థికంగా ప్రోత్సాహకరంగా ఉంటుంది. సహోద్యోగుల సహకారంతో ఆర్థికపరమైన లక్ష్యాలు సాధిస్తారు. వృత్తిపరమైన శిక్షణకు అనుకూలం.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

ఆలయ సమాచారం..



● భద్రాచలం రామయ్య

కాటేజీ/సదనం	మొత్తం	ఖాళీలు
కాటేజీలు	26	11
వందగదుల సదనం	62	32
శ్రీరామ సదనం	18	06
టీటీడీ సదనం	26	16
సౌమిత్రి సదనం	30	13

తెల్లవారుజామున 4.30 నుంచి 5.30 వరకు, ఉదయం 7 గంటల నుంచి 1గంట వరకు, మధ్యాహ్నం 3 నుంచి 8.30 వరకు సర్వదర్శనం.

సంప్రదించండి..
దేవస్థానం కేంద్రీయ విచారణ కార్యాలయం : 08743-232467, 7660007671

నిత్య సేవలు ఇలా..

- తెల్లవారుజామున 4.30కి సుప్రభాతసేవ.
- 5.30 నుంచి 7గంటల వరకు బాలభోగం, నివేదన సేవాకాలం.
- ఉదయం 8.30 గంటల నుంచి 9.30 గంటల వరకు సహస్రనామార్చన.
- 8.30 నుంచి 11.30 వరకు, 12.30 నుంచి 1గంట వరకు, 3 నుంచి 8 గంటల వరకు మూల వరుల వద్ద అర్చన.
- 9.30 నుంచి మధ్యాహ్నం 11.30 వరకు నిత్య కల్యాణం.
- 11.30 నుంచి 12గంటల వరకు రాజభోగం.
- మధ్యాహ్నం 1 గంట నుంచి 3 గంటల వరకు ఆలయ తలుపులు మూస్తారు.
- రాత్రి 7గంటల నుంచి 8 వరకు దర్బారు సేవ.
- 8.30 నుంచి 9 గంటల వరకు నివేదన బోగం అనంతరం పవళింపు సేవ. ఆ తర్వాత ఆలయం తలుపులు మూస్తారు.

ప్రత్యేక దర్శనం టిక్కెట్టు ధర ఒకరికి : రూ.20



● జమలాపురం వెంకన్న

కాటేజీ/సదనం	మొత్తం	ఖాళీలు
టీటీడీ సత్రం	12	00
సీహెచ్ఎన్ఎస్	10	08

నిత్య పూజలు

- *తెల్లవారుజామున 4.30గంటలకు ఆలయాన్ని తెరుస్తారు.*
- *5గంటలకు తీర్థబిందెలు తెచ్చే కార్యక్రమం.*
- *6.30కి మంగళహారతి, మంత్రపుష్పం సమర్పణ.*
- *ఉదయం 7.00గంటలకు బాలభోగ నివేదన.*
- *7.10 నుంచి 12గంటల వరకు సర్వదర్శనం, ఆర్జిత సేవలు.*
- *10.30 గంటలకు స్వామివారి నిత్య కల్యాణం.*
- *సాయంత్రం 3గంటల నుంచి తిరిగి ఆర్జిత సేవలు.*

సంప్రదించాల్సిన నెం: 08749-279855 ● ఈవో రమణమూర్తి: 9491000705 ● ప్రధానార్చకుడు ఉప్పల శ్రీనివాసశర్మ : 9989507300

మళ్లీ ఆందోళనబాటలో అర్చకోద్యోగులు

- ప్రభుత్వ తీరుపై అగ్గిమీద గుగ్గిలం!
- ఆలయాల్లో ఆర్జిత సేవల నిలిపివేతకు నిర్ణయం
- రేపు ఖమ్మంలో రాష్ట్రస్థాయి అత్యవసర సమావేశం

ఖమ్మం సాంస్కృతికం, జనవరి 4: రాష్ట్రంలోని దేవాలయాల్లో పనిచేస్తున్న అర్చక ఉద్యోగులు దేవాదాయ శాఖ అధికారులపై అగ్గిమీద గుగ్గిలమవుతున్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ 2016 జనవరి నాటి వరకు పనిచేస్తున్న అర్చక ఉద్యోగులు 5,645 మందికి ట్రెజరీ జీతాలు ఇచ్చేందుకు జీవోను జారీచేశారు. కానీ జనవరి ఒకటిన రాష్ట్రంలోని ఆలయాల్లో పనిచేస్తున్న అర్చక ఉద్యోగుల్లో కేవలం 738 మందికే ట్రెజరీ ద్వారా సగం జీతాలు ఇచ్చి మిగిలిన జీతం ఆలయం నుంచి తీసుకోమని పేర్కొన్నారు. 5,645 మందిలో కేవలం 738మందికే ఈ వేతనాలు అందాయి. మిగిలిన వారి సంగతి ఏమిటన్నది ప్రశ్నార్థకంగా మారింది. గత నెల రోజులుగా దేవాదాయశాఖ కార్యాలయం, మంత్రుల చుట్టూ తిరిగిన అర్చక ఉద్యోగులు ఇక తిరగలేక తమ ఓపిక నశించిందనే భావనతో తిరిగి ఉద్యమానికి కార్యాచరణ రూపొందించారు. జనవరి నెలలోనూ గత నెల చెల్లించిన వారికే సగం వేతనాలు వచ్చాయి. వీరిలో కూడా మరీ అందరికీ అందలేదు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఇచ్చిన జీవోనే అమలుకు నోచుకోకపోతే ఎవరి జీవో దేవాదాయశాఖ అధికారులు అమలు చేస్తారని ప్రశ్నిస్తున్నారు. 5,645మంది అర్చక, ఉద్యోగుల్లో కొందరికే ఇవ్వాలని ముఖ్యమంత్రి ఎక్కడ పేర్కొనలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వాన్ని, ముఖ్యమంత్రిని బదనాం చేసేందుకే దేవాదాయశాఖ అధికారులు కొందరికి సగం జీతాలు చెల్లిస్తున్నారని తీవ్రస్థాయిలో ఆరోపిస్తున్నారు. ఎక్కడాలేని విధంగా సగం ఆలయాల నుంచి మిగిలిన సగం ట్రెజరీ ద్వారా వేతనాలు చెల్లింపులు ఏమిటో ఆ శాఖాధికారులకే తెలియాలని అర్చక ఉద్యోగులు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. ముఖ్యమంత్రి అధికారులతో, మంత్రులతో సమావేశం జరిపినప్పుడు ఎలాంటి నిరాకరణ చెప్పని అధికారులు ప్రగతిభవనంలో జీవో అందజేసిన తరువాత వేతనాలు ఎందుకు నిలిపివేశారన్నది ప్రశ్నార్థకం. రెండు సంవత్సరాల కాలం సీఎం హామీకి పోగా జీవో జారీచేసిన రెండు నెలల తర్వాత వేతనాలు రాకపోగా సగం జీతాలు ఇచ్చి కూడా రెండు నెలలు గడవడంతో మిగిలిన అర్చక, ఉద్యోగులు తీవ్రస్థాయిలో అధికారులపై ధ్వజమెత్తుతున్నారు.

ముఖ్యమంత్రి 2017అక్టోబర్ 14న హైదరాబాద్ ప్రగతిభవన్‌లో అర్చక ఉద్యోగులకు ట్రెజరీ వేతనాలు 5,645 మంది చెల్లింపునకు మంత్రులు, అధికారుల సమయంలో అర్చక, ఉద్యోగులకు జీవో కాపీని అందజేశారు. ఎలాంటి నిరాకరణలు ఉన్నా అప్పుడు చెబితే సరిపోయేది కదా. తర్వాత కూడా ట్రెజరీ వేతనాలు చెల్లింపులకు రెండు నెలల గడువు ఉంది. ఆ తర్వాత అయినా ఈ చెల్లింపు అందరికీ వర్తించదనే అంశాన్ని ముఖ్యమంత్రికి తెలపాల్సిన బాధ్యత దేవాదాయశాఖ అధికారులకు ఉంది. కేవలం 738మందికి సగం వేతనాలు చెల్లింపుచేశారని అధికారుల్ని ప్రశ్నిస్తున్నారు.

ఓపిక లేకనే...

మాటిమాటికీ అధికారుల కాళ్లావేళ్ల పడటం, మంత్రుల చుట్టూ తిరగడం ఏమిటన్నది అర్చక ఉద్యోగుల్లో నెలకొన్న భావన. ముఖ్యమంత్రి జీవోనే చెల్లకపోతే ఏం చేసేదని, తిరిగి ఉద్యమబాటకు సిద్ధమయినట్లు తెలుస్తోంది.

అంతా గందరగోళం...

దేవాదాయశాఖలో పనిచేస్తున్న అర్చక, ఉద్యోగులకు కొందరికి ట్రెజరీ వేతనాలు వచ్చినా సగమే రావడం, మరికొందరికి అసలు రాకపోవడం, సగం వచ్చిన వారు మిగిలిన సగం ఆలయాల్లో నుంచి తీసుకోవాలనడం అంతా గందరగోళంగా మారింది. సగం జీతాలు ఆలయాల్లో నుంచి ఇవ్వాలని ఈవో, మేనేజర్‌కు ఎలాంటి ఆర్డర్స్ లేవు. దీంతో ఏం చేయాలని ఈవో, మేనేజర్లు తలలు పట్టుకుంటున్నారు.

రేపు ఖమ్మంలో రాష్ట్రస్థాయి అత్యవసర సమావేశం

మరోసారి ఉద్యమం చేపట్టేందుకు అర్చక, ఉద్యోగులు సిద్ధమయ్యారు. ముఖ్యమంత్రి ఇచ్చిన జీవోను అమలు చేయని దేవాదాయశాఖ అధికారుల వైఖరికి నిరసనగా ఉద్యమంలోకి వెళ్లనున్నట్లు పేర్కొంటున్నారు. ఖమ్మంలో శనివారం రాష్ట్రంలోని అన్ని ఆలయాల అర్చక, ఉద్యోగ సంఘం అధ్యక్ష, కార్యదర్శులతో అత్యవసర సమావేశం ఏర్పాటుచేశారు. ఇప్పటికే అన్ని జిల్లాల అధ్యక్ష, కార్యదర్శులకు సమాచారం పంపినట్లు సమాచారం. అందరి సమక్షంలో ఆలయాల్లో ఆర్జిత సేవల నిలిపివేత తేదీని ప్రకటించనున్నట్లు తెలిసింది. దేవాదాయశాఖ అధికారుల తీరును నిరసిస్తూ ఆలయాల్లో ఆర్జిత సేవలు నిలిపివేతే అది ప్రభుత్వానికి చెడ్డపేరేనని, అధికారుల వల్లే అర్చక ఉద్యోగులు మళ్లీ ఉద్యమబాట పడుతున్నారని అర్చక ఉద్యోగుల సంఘం జేఏసీ నేతలు పేర్కొంటున్నారు.

'సమావేశానికి అందరూ హాజరుకావాలి'

ఖమ్మంలోని గుంటు మల్లేశ్వరస్వామి ఆలయంలో 6న రాష్ట్రంలో అన్ని ఆలయాల అర్చక ఉద్యోగులతో అత్యవసర సమావేశం నిర్వహిస్తున్నట్లు వరంగల్ అర్చక, ఉద్యోగుల జేఏసీ కన్వీనర్ రమేష్ శర్మ, ఖమ్మం అర్చక ఉద్యోగుల జేఏసీ నేతలు దాములూరి వీరభద్రశర్మ, తోటకూర వెంకటేశ్వర్లు, రామశర్మ, ఎన్‌బీ. కృష్ణమాచారి పేర్కొన్నారు. గ్రేటర్ హైదరాబాద్ ఆలయాలతో సహా అన్ని జిల్లాల అధ్యక్ష, కార్యదర్శులు హాజరుకావాలని కోరారు.



పంటల ధరలు (క్వింటాలుకు రూపాయల్లో)

పంట	కనిష్ఠం	గరిష్ఠం
పత్తి	4,000	5,050
మిర్చి	6,200	8,925
మిర్చి (తాలు)	3,500	4,000
కందులు	3,000	4,000
పెసలు	1,900	4,500
మినుములు	-	-
మొక్కజొన్న	1,160	1,160
వేరుశనగ	3,000	4,725

ఎక్సైజ్ అధికారులకు ఉత్తమ ప్రతిభా అవార్డులు


అకున్‌సబర్వాల్‌తో ఎక్సైజ్ సిబ్బంది

ఖమ్మం కమాన్‌బజార్/వైరా, జనవరి 4: ఉమ్మడి ఖమ్మంజిల్లాలో సమర్థవంతంగా నాటుసారాను అరికట్టిన ఎక్సైజ్‌శాఖలోని ఏడుగురికి రాష్ట్రస్థాయి ఉత్తమ సేవ అవార్డులు వరించాయి. ఐదుగురు అధికారులు, ఇద్దరు కానిస్టేబుళ్లు ఈ అవార్డులకు ఎంపికయ్యారు. గురువారం హైదరాబాద్‌లో ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ అకున్‌సబర్వాల్ అవార్డులు ప్రదానం చేశారు. కొంతకాలం కిందట వరకు వైరా ఎక్సైజ్ సీఐగా పనిచేసి ప్రస్తుతం హైదరాబాద్‌లో ఎస్టీఎఫ్ సీఐగా పనిచేస్తున్న ఎం.మోహన్‌బాబు, వైరా ఎక్సైజ్ ఎస్ఐ ఆర్.రాజిరెడ్డి, ఖమ్మం ఎక్సైజ్ స్టేషన్-1 సీఐ కె.రాజు, సీఐ కె.విజయ్‌కుమార్, కొత్తగూడెం ఎక్సైజ్ ఎస్ఐ షేక్ మొహబ్బత్ అహ్మద్, కొత్తగూడెం డీటీఎఫ్ కానిస్టేబుల్ వై.సుమంత్‌కన్నా, ఖమ్మం ఎక్సైజ్ కానిస్టేబుల్ టి.నిర్మల అవార్డులు తీసుకున్నారు. వారిని జిల్లా అధికారులు అంజన్‌రావు, సోమిరెడ్డి తదితరులు అభినందించారు.

విన్నర్స్.. హైదరాబాద్

- ముగిసిన రాష్ట్రస్థాయి బాస్కెట్ బాల్ టోర్నీ
- పురుషుల, మహిళల విభాగాల్లోనూ రాజధాని హవా
- క్రీడల్లో ఖమ్మం ఖ్యాతిని పెంచాలి: ఎమ్మెల్యే అజయ్


హైదరాబాద్, రంగారెడ్డి జట్ల మధ్య మ్యాచ్ దృశ్యం


మొదటి స్థానంలో నిలిచిన హైదరాబాద్ మహిళా జట్టుకు బహుమతి ప్రదానం చేస్తున్న ఎమ్మెల్యే పువ్వాడ అజయ్

ఖమ్మంస్పోర్ట్స్ జనవరి 4: ఖమ్మం నగరంలోని రెండు రోజులుగా జరుగుతున్న రాష్ట్రస్థాయి బాస్కెట్ బాల్ పోటీలు గురువారం ముగిశాయి. పురుషులు, మహిళల రెండు విభాగాల్లోనూ హైదరాబాద్ జట్లు జయకేతనం ఎగరేశాయి. ముగింపు కార్యక్రమానికి నగర ఎమ్మెల్యే పువ్వాడ అజయ్‌కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... క్రీడల ద్వారా ఖమ్మం ఖ్యాతిని ఇనుమడింపచేయాలని అన్నారు. జిల్లాలో క్రీడారంగాన్ని అభివృద్ధి చేయడానికి తాను కృషి చేస్తానని, క్రీడాకరులు ప్రతిభచూపాలని కోరారు. ప్రపంచవ్యాప్తంగా క్రేజ్ ఉన్న బాస్కెట్‌బాల్ క్రీడకు జిల్లాలో కూడా ఆదరణ ఉందని అన్నారు. తన కుమారుడు కూడా ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీలో ఆడాడని తెలిపారు. ఈ సందర్భంగా పెవిలియన్‌గ్రౌండ్ లో ఇండోర్‌స్టేడియం ఏర్పాటు చేయాలని జిల్లా బాస్కెట్‌బాల్ అసోసియేషన్ సెక్రటరీ ఎంవీ రమణ కోరగా.. కృషిచేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. రాష్ట్ర బాస్కెట్‌బాల్ అసోసియేషన్ సెక్రటరీ నార్మన్ ఇసాక్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో బాస్కెట్‌బాల్ హబ్‌గా ఖమ్మంజిల్లా ఉందన్నారు. పోటీలలో ప్రతిభ చూపిన క్రీడాకారులను తెలంగాణరాష్ట్ర జట్టుకు ఎంపిక చేసి, త్వరలో చెన్నైలో జరిగే జాతీయ స్థాయి టోర్నమెంట్‌కు పంపుతామని తెలిపారు. అనంతరం క్రీడాకారులకు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో డిప్యూటి మేయర్ బత్తుల మురళీ, కార్పొరేటర్లు నాగండ్ల దీపక్‌చౌదరి, కమర్తపుమురళి, పగడాల నాగరాజు, డాక్టర్ సతీష్‌బాబు, రవిమారుత్, అథ్లెటిక్స్ కోచ్ గౌస్, వరంగల్ బాస్కెట్‌బాల్ అసోసియేషన్ సెక్రటరీ ప్రతాపరెడ్డి, నెట్‌బాల్ అసోసియేషన్ జిల్లా సెక్రటరీ పీవీ రమణ పాల్గొన్నారు.


హైదరాబాద్, మెదక్ జట్ల మధ్య మ్యాచ్ దృశ్యం

విజేతలు వీరే..

మహిళల విభాగం: ప్రథమ బహుమతి హైదరాబాద్ జట్టు, ద్వితీయ మెదక్ జట్టు, తృతీయ బహుమతి రంగారెడ్డి జట్టు.

పురుషుల విభాగం: ప్రథమ హైదరాబాద్ జట్టు, ద్వితీయ రంగారెడ్డి జట్టు, తృతీయ బహుమతి వరంగల్ జట్టు.

ఉత్సాహంగా T20



- రెండో రోజూ హుషారుగా వెంకటస్వామి మెమోరియల్ క్రికెట్ పోటీలు
- హాజరైన ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షుడు జీవీకే మనోహర్

కొత్తగూడెం పోస్టాఫీస్‌సెంటర్,జనవరి 4: కొత్తగూడెంలోని ప్రకాశం మైదానంలో జరుగుతున్న జి. వెంకటస్వామి మెమోరియల్ టీ-20 క్రికెట్ టోర్నీ ఉత్సాహంగా సాగుతోంది. రెండో రోజు పోటీలకు జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్షుడు జీవీకే. మనోహర్ హాజరయ్యారు. క్రీడాకారులను పరిచయం చేసుకున్న ఆయన మాట్లాడుతూ.. కొత్తగూడెంలో క్రీడాభివృద్ధి కృషి చేస్తామని అన్నారు. 1982లో ఇదే మైదానంలో ఆరంగేట్రం చేసిన హైదరాబాద్ క్రీడాకారుడు అజహరుద్దీన్ ప్రపంచంలోనే ఉత్తమ కెప్టెన్‌గా నిలిచారని అన్నారు. ఇలాంటి టోర్నీలు ఎక్కువగా నిర్వహించడం వల్ల గొప్ప క్రీడాకారులు వెలుగులోకి వచ్చే అవకాశం ఉందన్నారు. ఉమ్మడి జిల్లాల ద్రోణాచార్యులుగా చేకూరి వెంకట్, సన్నీ సోబర్స్‌ను చెప్పుకోవాలన్నారు. క్రికెట్ కోసమే వీరు చేస్తున్న కృషి, పట్టుదల ఎనలేనిదని కొనియాడారు. అనంతరం మహబూబాబాద్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జట్ల మధ్య జరిగిన మ్యాచ్‌లో.. టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న మహబూబాబాద్ జట్టు 19.5 ఓవర్లలో 79 పరుగులకే ఆలౌటైంది. జే. హరీష్ 42 పరుగులు చేయగా, భద్రాద్రి జట్టులో సుధీర్ మూడు వికెట్లు, బి. రాజ్ కుమార్, రెండు వికెట్లు, అజయ్ యాదవ్ రెండు వికెట్లు సాధించారు. మ్యాచ్ అనంతరం ఛేజింగ్ ప్రారంభించిన భద్రాద్రి జట్టు ఆరు ఓవర్లలోనే లక్ష్యం ఛేదించింది. సాయికుమార్ 44 పరుగులు, రిచర్డ్ 34 పరుగులు సాధించారు.

మరో మ్యాచ్‌లో..

మధ్యాహ్నం రెండో మ్యాచ్ ఖమ్మం - సూర్యాపేట జిల్లాల మధ్య జరిగింది. తొలుత బ్యాటింగ్ చేసిన సూర్యాపేట జట్టు 119 పరుగులకు ఆలౌటైంది. సత్య 31 పరుగులు, బి. అనిల్ 23 పరుగులు చేశారు. ఖమ్మం బౌలింగ్ విభాగంలో రాజశేఖర్ 3 వికెట్లు, అభిలాష్ 2 వికెట్లు, హరీష్ 2 వికెట్లు తీశారు. 120 పరుగుల విజయలక్ష్యంతో బరిలోకి దిగిన ఖమ్మం జిల్లా జట్టు 17.2 ఓవర్లలో కేవలం ఒక వికెట్ నష్టపోయి విజయం సాధించింది. నారాయణ 74 పరుగులు (నాటౌట్), సతీష్ 30 పరుగులు (నాటౌట్), శ్రీనివాస్ 30 పరుగులు చేశారు.


క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న జీవీకే మనోహర్

మక్కను రక్షించండిలా..



- సస్యరక్షణతోనే మొక్కజొన్నలో అధిక దిగుబడి
- వైరా కేవీకే కో-ఆర్డినేటర్ హేమంత్ కుమార్



వైరా, జనవరి 4: ప్రస్తుతం మొక్కజొన్న 2-3ఆకుల దశ నుంచి పీచు(సిల్క్) బయటకు వచ్చే దశలో ఉంది. ఈ సమయంలో ఎరువుల యాజమాన్యం, నీటి యాజమాన్యం, సస్యరక్షణ చర్యలు ఎంతో ముఖ్యమైనవి. వాటిని సరిగా చేపట్టినట్లయితే.. మంచి దిగుబడి సాధించే అవకాశముందని వైరా కృషి విజ్ఞాన కేంద్రం కో-ఆర్డినేటర్ జె.హేమంతకుమార్ తెలిపారు.

ఎరువుల యాజమాన్యం..

రబీ మొక్కజొన్నకు 80-90కేజీల నత్రజని, 32కేజీల భాస్వరం, 33కేజీల పొటాష్ ఉండే ఎరువులను ఎకరానికి వేసుకోవాలి.

● నత్రజని సంబంధించిన ఎరువుని నాలుగు దఫాలుగా వాడాలి. విత్తేటప్పుడు, మొకాలు ఎత్తు దశలో(30-35రోజులు), పోటాకు దశలో(40-45రోజులు) పీచు ఏర్పడే దశలో(60-65రోజులు) వేసుకోవాలి.

● భాస్వరం సంబంధించిన ఎరువు మొత్తం దుక్కిలో వేయాలి. పొటాష్ సంబంధించిన ఎరువును సగం మోతాదు దుక్కిలోనూ, పూత దశలో వేసుకోవాలి.

● ప్రస్తుతం వాతావరణం చల్లగా ఉండటం వల్ల భాస్వరం ఎరువులను మోతాదుకు మించి వాడటం వల్ల పంటపై జింకులోపం ఎక్కువ వచ్చే అవకాశముంది. దీని నివారణకు రెండు గ్రాముల జింక్‌సల్ఫేట్ లీటరు నీటికి కలిపి 4-5రోజుల వ్యవధిలో రెండుసార్లు పిచికారీ చేయాలి.

నీటి యాజమాన్యం..

మొక్కజొన్న పంటకు 6-8 నీటితడులు అవసరం అవుతాయి. ముఖ్యంగా మొక్కజొన్నలో పూతకు ముందు, పూత, గింజ పాలు పోసుకునే దశ బాగా సున్నితం. మొక్కజొన్నలో విత్తేటప్పుడు, విత్తిన 15రోజుల తర్వాత, 30-35రోజులకు పూత దశలో, పూత వచ్చిన 15రోజులకు, గింజ పాలుపోసుకునే దశలో నీళ్ల పెట్టాలి. తేలిక నేలలో 1-2తడులు అవసరమవుతాయి.

సస్యరక్షణ..

ప్రస్తుత పరిస్థితుల్లో కాండం తొలిచే పురుగు, పేనుబంక, లద్దెపురుగు పంటను ఆశించే అవకాశముంది. కాండం తొలిచేపురుగు మొక్కలను ఆశించి, ఆకులపై రంధ్రాలను వరుసక్రమంలో పెట్టడం గమనించవచ్చు. లార్వాలు ఎదిగే అంకురాన్ని తినటం వల్ల మొవ్వ చనిపోతుంది. ఇది సాధారణంగా 10-20రోజుల్లో ఆశిస్తుంది. దీని నివారణకుగానూ మోనోక్రోటోఫాస్ ఒక మిల్లీలీటరు లేక క్లోగాంట్రానిలిప్రోల్ 0.3మిల్లీలీటర్లు ఒక లీటరు నీటిలో కలిపి పిచికారీ చేయాలి. పైరు 25-30రోజుల దశలో ఎకరానికి మూడుకేజీల కార్బోఫ్యూరాన్ 3జీ గుళికలను ఆకుల సందులలో వేయాలి.

పేనుబంక..

సాధారణంగా పొడి వాతావరణంలో 30రోజులుపైబడిన పైరును ఆశిస్తుంది. తల్లి, పిల్ల పురుగులు ఆకులు, కాండం నుంచి రసాన్ని పీల్చడం వలన ఆకులు పసుపురంగులో మారి ముడుచుకుపోతాయి. దీని నివారణకు మోనోక్రోటోపాస్ 1.6మిల్లీలీటర్లు లీటరు నీటికి లేదా డైమిథమేట్ రెండు మిల్లీలీటర్లు లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలి.

లద్దె పురుగు..

రబీ కాలంలో 7నుంచి 28రోజుల వయస్సుగల పంటను లద్దె పురుగు ఆశించి ఆకులపైన ఉన్నటువంటి పచ్చని పదార్థం గోకి తినడం వలన ఆకులు జల్లెడలాగా మారుతాయి. జల్లెడగా మారి క్రమేపి ఆకులు చీలికలుగా ఏర్పడుతాయి. నివారణకుగానూ పురుగులు చిన్నగా ఉన్నప్పుడు క్వినాల్‌ఫాస్ రెండు మిల్లీలీటర్లు లేదా మోనోక్రోటోఫాస్ 1.6మిల్లీలీటర్లు ఒక లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలి.

టార్సికమ్, మేడిస్ ఆకు ఎండు తెగులు..

అధిక తేమ, మంచు పడినప్పుడు ఆకులపైన పొడవైన కోలాకారపు బూడిద రంగు మచ్చలు ఏర్పడుతాయి. నివారణకు మాంకోజెబ్ 2.5గ్రాముల లీటరు నీటిలో కలిపి పిచికారీ చేయాలి.

పాముపొడ..

నేలకు దగ్గరగా ఉండే కింది ఆకులపై బూడిద, గోధుమ రంగు మచ్చలు ఒకదాని తర్వాత ఒకటి ఏర్పడి, చూడటానికి పాముపొడ మచ్చలుగా కన్పిస్తాయి. నివారణకుగానూ ప్రొఫికోనజోల్ ఒక మిల్లీలీటరు లేదా హెక్సాకోనజోల్ రెండు మిల్లీలీటర్లు లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలి. ఈ మెళకువలను పాటిస్తే అధిక దిగుబడి సాధించే అవకాశం ఉంది.

మేడారం ఇలా వెళ్దాం..





- ఖమ్మం నుంచి గుండాల మీదుగా మార్గం
- 160 కిలోమీటర్లలో గమ్యం
- దూరం, ట్రాఫిక్ రెండూ తక్కువే
- నాలుగు చక్రాల వాహనాల్లోనూ సులభ ప్రయాణం

గుండాల, జనవరి 4: 'మేడారం..' రాష్ట్రంలోనే అతిపెద్ద జాతర. ఇక్కడ కొలువుదీరిన సమ్మక్క-సారక్కను దర్శించుకునేందుకు పోటెత్తే భక్తులకు లెక్కే ఉండదు. ఇంతటి ప్రతిష్టాత్మకమైన జాతరకు వెళ్లడానికి ఎదురయ్యే ప్రధాన సమస్యల్లో ఒకటి ట్రాఫిక్. రెండోది దూరం. అయితే.. ఈ రెండు ఇబ్బందులను అధిగమించే 'దారి' ఒకటుంది. అదే.. గుండాల మీదుగా సాగే వెళ్లే రహదారి.

ఖమ్మంటూ-మేడారం వయా గుండాల..

ట్రాఫిక్ సమస్య లేకుండా, భక్తులు పెద్దగా ఇబ్బంది పడకుండా గుండాల మీదుగా మేడారం వెళ్లొచ్చు. సాధారణంగా మేడారానికి ఖమ్మం నుంచి కొత్తగూడెం, పాల్వంచ, ఏటూరు నాగారం మీదుగా వెళ్తుంటారు. భక్తుల్లో అధిక భాగం ఈ దారిలోనే వెళ్లడంతో.. ట్రాఫిక్ సమస్య తీవ్రంగా ఎదురవుతుంది. అదే సమయంలో దూరం కూడా మరింత భారమవుతుంది. ఈ సమసయను అధిగమించి, సులభంగా మేడారం చేరుకునేందుకు గుండాల మార్గాన్ని ఎన్నుకోవడం ఉత్తమం. ఖమ్మం నుంచి ఇల్లెందు మీదుగా గుండాలకు చేరుకుని, గుండాల నుంచి 62 కిలో మీటర్ల ప్రయాణం చేస్తే, మేడారం మహజాతరకు చేరుకోవచ్చు. గుండాల-పస్రా మధ్య రహదారిని అభివృద్ధి చేసేందుకు మేడారం జాతర నిధుల నుంచి రూ.10 లక్షలు మంజూరు చేశారు.

సులువుగా ప్రయాణం..

ఇల్లెందు-గుండాల మధ్య డబుల్ రహదారిపై ప్రయాణించి, గుండాల-పస్రా మధ్య దాదాపు 4 కిలోమీటర్లు మట్టి రహదారిపై ప్రయాణం అనంతరం బీటీ రహదారిపై ప్రయాణం చేయవచ్చు. జాతర సమయంలో ప్రైవేటు వాహనాలను తాడ్వాయి మీదుగా మేడారం వెళ్లడానికి పోలీసులు అనుమతించరు. పస్రా మీదుగా మాత్రమే మేడారానికి మళ్లిస్తారు. అందువల్ల ఖమ్మం నుంచి మేడారం వెళ్లే భక్తులు గుండాల దారిని ఎంచుకుంటే ఇబ్బందులు పడకుండా జాతరకు వెళ్లవచ్చు. ఇల్లెందు-గుండాల, గుండాల-పస్రా మధ్య ట్రాఫిక్ సైతం అంతగా ఉండదు. అదే సమయంలో.. అడవి గుండా సాగే ప్రయాణంలో.. వాగులు, వంకల్లో సేదతీరేందుకు అవకాశాలు దండిగా ఉన్నాయి. అదేవిధంగా.. గుండాల మండలంలోని యాపలగడ్డ వద్ద మేడారం సమ్మక్క భర్త పడిగిద్దరాజు పుట్టిన గ్రామాన్ని, మేడారం తిరుగు జాతర ప్రదేశాలను చూడవచ్చు.



జనవరి 31 నుంచి జాతర..

భూపాలపల్లి జిల్లా తాడ్వాయి మండలంలోని మేడారం జాతరను జనవరి 31 నుంచి నిర్వహించడానికి అలయకమిటీ నిర్ణయించింది. ఫిబ్రవరి 1న సమ్మక్క-సారలమ్మలను గద్దెలకు తీసు వస్తారు. అదే రోజు పడిగిద్దరాజును తీసుకవచ్చి, ఎదుర్కోళ్ల కార్యక్రమం నిర్వహిస్తారు. సమ్మక్క-పడిగిద్దరాజులకు పెళ్లి తంతు నిర్వహించి, గద్దెలపైకి తీసుక వస్తారు. దాంతో జాతర ప్రారంభమవుతుంది. 2న భక్తులు మొక్కులు చెల్లించుకుని, తిరుగు ప్రయాణమవుతారు.



What is Merchant Payment Limit?

BANKING KNOWLEDGE / FINANCIAL AWARENESS

1. **'PSB Manthan' is relating to which of the following?**
a) Milk churning
b) Discussions about banks, and their competencies, opportunities to buy or swap loan assets etc. c) Sea Churning
d) Doubts clarification e) None of these
2. **Who are advised to strengthen 'cluster based lending'?**
a) insurance companies b) Banks
c) mutual funds d) NBFCs
e) None of these
3. **Which is called as (Pure) commodity money economy?**
a) where money consists of gold or silver or oxen b) Paper Notes
c) Promissory Notes d) Shares
e) Debentures
4. **'Credit-money economy' consists which of the following?**
a) negotiable debt certificates
b) promises to pay of financial intermediaries which are convertible only in the sense that they can be exchanged into other forms of debt
c) Both (a) and (b) d) Currency Notes
e) None of these
5. **Direct Benefit Transfer (DBT) is Government's major reform initiative to re-engineer the existing delivery processes, ensuring better and timely delivery of benefits using Information & Communication Technology (ICT).DBT focuses on which of the following?**
a) better targeting of beneficiary
b) timely disbursal of benefits
c) curbing of pilferage by de-duplication
d) elimination of ghost beneficiaries etc.
e) All the above
6. **What is the mandatory information required to make an RTGS & NEFT payment?**
a) Amount to be remitted.
b) Remitting customer's account number which is to be debited
c) Name of the beneficiary bank.;Name of the beneficiary.
d) Account number of the beneficiary; Sender to receiver information, if any&IFSC code of the destination bank branch e) All the above
7. **What is Merchant Payment Limit (MPL)?**
a) Merchant Payment Limit is merely a pre-authorization of payment limit where the Corporate can set a limit by pre-approving it for the purpose making payment to any Merchant (Utility bills/taxes) in a single session.
b) Actual payment can take place only if sufficient balance is available in the account. c) Both (a) and (b)
d) Payment to insurance companies
e) None of these
8. **Who are the whole-time members In SEBI?**
a) MadhabiPuriBuch b) G.Mahalingam
c) Sanjeev Kaushik d) All the above
e) None of these
9. **What is the role of Insolvency and Bankruptcy Code (IBC) in the present scenario?**
a) Encourage loans
b) to remove delays in the resolution process
c) promoting advertisements
d) encouraging industrialists
e) None of these
10. **Recenlty Central Government has released the much-required equity capital for which PSBs?**
a) BOI : Rs.2,257 Cr b) BoM : Rs.650 Cr
c) DB: Rs.243 Cr.
d) IDBI Bank: Rs.2729 Cr
e) All the above
11. **Banks are mandated to maintain how much Capital Adequacy Ratio (CAR) (plus a capital conservation buffer 2.5 %)?**
a) 9% b) 5% c) 4%
d) 3% e) 2 %

BANK PO/ CLERKS EXAM SPECIAL

12. **Recently RBI only sold Rs.4,000 Crore bonds and cancelled how much worth bonds?**
a) Rs.11,000 crores (i.e., Rs.3,000 crores in bonds due in 2022, Rs.8,000 crores in bonds due in 2031)
b) Rs.20,000 Crores c) Rs.15,000 Crores
d) Rs.25,000 Crores e) None of these
13. **Which of the following are called as paper - based instruments?**
a) Cheque b) Draft c) Both (a) and (b)
d)Share certificates e) None of these
14. **In India, the payment and settlement systems are regulated by which act?**
a) Banking Regulation Act, 1949
b) Payment and Settlement Systems Act, 2007
c) RBI Act,1934 d) ID Act
e) None of these
15. **Pre-paid payment instruments can be issued in which form?**
a) Smart card b) Magnetic stripe card
c) internet accounts d) internet wallets
e) All the above
16. **In the government securities market, which are introduced?**
a) zero coupon bonds
b) floating rate bonds
c) capital index bonds
d) All the above e) None of these
17. **Who brought out its 'Bankers' Fair Practice' code in June 2004?**
a) IRDAI
b) Indian Banks' Association (IBA)
c) PFRDA d) SEBI e) None of these
18. **Which of the following are credit information companies?**
a) CIBIL
b) Experian Credit Information Company (India) Pvt. Ltd.
c) Equifax Credit Information Services Pvt. Ltd.
d) High Mark Credit Information Company Ltd. e) All the above
19. **What is 'Credit Score'?**
a) It is a number statistically generated which indicates credit worthiness of an individual .
b) It indicates the probability that a person will be able to repay or not a debt extended to him / her on credit.
c) Both (a) & (b) d) Loan limit
e) None of these
20. **When Securitization and Reconstruction of Financial Assets and Enforcement of Security Interest Act was, originally, enacted in India?**
a) 2000 b) 2002 c) 1999 d) 2006
e) None of these
21. **'Acquisition' of a company is also called as what?**
a) merger b) take over of a company
c) amalgamation d) strategic alliance
e) None of these
22. **How many types of mergers (of companies) are there?**
a) horizontal mergers
b) vertical mergers c) extension mergers
d) conglomerate mergers
e) All the above 4 types
23. **Tier- I capital of a bank consists which of the following?**
a) paid-up equity capital
b) issued and fully paid ordinary shares/



common stock and perpetual non-cumulative preference shares and disclosed reserves
c) authorized capital d) All the above
e) None of these
24. **How may pillars are there in the 'Basel II based Framework '?**
a) 4 b) 2 c) 3 d) 1
e) None of these
25. **Who released 'Basel III : A global regulatory framework for more resilient banks and banking systems (also known as Basel III : capital regulations) in December, 2010?**
a) WB b) Basel Committee on Banking Supervision(BCBS)
c) IMF d) ADB e) OECD
26. **What are the aims / objectives of the Basel III?**
a) Improve the banking sector's ability to absorb shocks arising from financial and economic stress, whenever the source.
b) Improve risk management and governance
c) Strengthen banks' transparency
d) All the above
e) None of these
27. **Tier - 2 capital includes which of the following?**
a) Undisclosed reserves
b) Revaluation reserves
c) General provisions/ general loan - loss reserves
d) Hybrid(debt/equity) capital instruments
e) All the above
28. **'Subordinated term debt' includes which of the following?**
a) conventional b) unsecured
c) subordinated debt capital instruments
d) All the above e) None of these
29. **'Guarantees' can be broadly classified into how manytypes?**
a) Performance guarantees
b) Deferred Payment guarantees
c) Financial Guarantees
d) All the above 3 types
e) None of these
30. **A mutual fund is set up in the form of _______ .**
a) a trust
b) a company incorporated under the Indian Companies Act
c) By an Act of parliament
d) partnership e) None of these
31. **Apart from its sponsors, a mutual fund will have which of the following?**
a) trustees
b) Asset Management company
c) custodian
d) All the above e) None of these
32. **What is the main function of an Asset Management Company (AMC)?**
a) hold the securities of various schemes
b) manage the funds by making investments in various types of securities
c) hold its property for the benefit of the unit holders
d) All the above e) None of these
33. **NAV is required to be disclosed by the mutual fund on which basis?**
a) once in 5 years
b) once in 15 years
c) depending on the type of scheme
d) for every 10 years e) None of these
34. **The aim of 'balanced funds' is to provide _______**
a) growth (capital appreciation)
b) regular income
c) both'growth and regular income'
d) lumpsum income e) None of these
35. **How many 'bancassurance models' are there?**
a) corporate agency model or distribution alliance model
b) Joint venture model
c) Merger between a bank and an insurer
d) Build or buy own insurance operation
e) All the above

Praturi Potayya Sarma

Answers

1) b	8) d	15) e	22) e	29) d
2) b	9) b	16) d	23) b	30) a
3) a	10) e	17) b	24) c	31) d
4) c	11) a	18) e	25) b	32) b
5) e	12) a	19) c	26) d	33) c
6) e	13) c	20) b	27) e	34) c
7) c	14) b	21) b	28) d	35) e

7న 'టైమ్' మోడల్ ఎంసెట్

పోటీ పరీక్షల ప్రముఖ కోచింగ్ సంస్థ 'టైమ్'.. ఎంసెట్‌కు సిద్ధమవుతున్న వారికోసం ఈ నెల 7న హైదరాబాద్‌లో ఉచిత ఆన్‌లైన్ మోడల్ ఎగ్జామ్‌ను నిర్వహించనున్నది. ఈ ఏడాది నుంచి తెలంగాణ ఎంసెట్ కూడా ఆన్‌లైన్‌లో నిర్వహించనున్న విషయం తెలిసిందే. అదే విధంగా విద్యార్థులు ఈ నెల 8న 'టైమ్' వెబ్‌సైట్‌లో ఆన్‌లైన్ మాక్ టెస్టులు కూడా ప్రాక్టీస్ చేసుకోవచ్చు. త్వరలో TIME4EAMCET పేరుతో ఒక మొబైల్ యాప్‌ను టైమ్ ప్రారంభించనుంది. ఆన్‌లైన్ మోడల్ ఎంసెట్‌ను రాయాలనుకునే వారు కింద ఇచ్చిన వెబ్ సైట్ లింక్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు.
వెబ్‌సైట్: https://www.time4education.com/local/articlecms/page.php?id=1319

జ్ఞానాత్మక రంగానికి చెందనిది ఏది?

2012 లో అడిగిన ప్రశ్నలు

1. **శూన్య పరికల్పనకు ఉదాహరణ**
1) నీటి లోతుకు పీడనానికి సంబంధం ఉంది
2) నీటి లోతుకు పీడనానికి సంబంధం ఉండే అకాశం అసలు లేదు
3) నీటి లోతుకు పీడనానికి సంబంధం లేదు
4) నీటి లోతుకు పీడనానికి సంబంధం ఉండవచ్చు.

2. **కిందివానిలో ప్రయోగాత్మక జ్ఞానానికి ఉదాహరణ కానిది**
1) సాపేక్ష సిద్ధాంతం
2) న్యూటన్ గమన నియమం
3) బాయిల్ నియమం 4) అర్కిమెడిస్ సూత్రం

3. **'ద్రవరూపంలో లభించే లోహం పాదరసం'- ఇది ఒక?**
1) సిద్ధాంతం 2) సత్యం
3) సాధారణీకరణం 4) పరికల్పన

4) **చంద్రుని చలనాన్ని వివరించే 27 నక్షత్రాల గురించి వివరించిన వేదం?**
1) రుగ్వేదం 2) యజుర్వేదం
3) అధర్వణ వేదం 4) సామవేదం

5. **p విలువను కచ్చితంగా లెక్కించడాన్ని తెలియ జేసిన శాస్త్రవేత్త?**
1) భాస్కరాచార్య 2) కోపర్నికస్
3) ఆర్యభట్టు 4) అరిస్టాటిల్

6. **ఏ నియమానికి ఐన్‌స్టీన్‌కు ప్రథమ నోబెల్ బహుమతి లభించింది?**
1) ద్రవ్యరాశి శక్తి సమతుల్యత
2) రెలెటివిటి సిద్ధాంతం 3) ఫొటో ఎలక్ట్రిక్ ఎఫెక్ట్
4) బ్రౌనియన్ నియమం

7. **వినియోగదారునికి సౌఖ్యవంతమైన జీవనాన్ని అందించడానికి దోహదపడే విజ్ఞాన విలువ?**
1) ఔపయోగిక విలువ
2) వృత్తి విలువ
3) సౌందర్య విలువ
4) ఉత్తేజాన్ని కలిగించే విలువ

8. **సెక్స్‌టంట్ పరికరం పనిచేసే విధానాన్ని బోధించేటప్పుడు ఉపాధ్యాయుడు సహ సంబంధాన్ని అవలంభించగల పాఠ్య విషయాలు**
1) రసాయన శాస్త్రం, రేఖాగణితం
2) భౌతిక శాస్త్రం, భూగోళ శాస్త్రం
3) రసాయన శాస్త్రం, భూగోళశాస్త్రం
4) భౌతికశాస్త్రం, రసాయన శాస్త్రం

9. **విద్యార్థులు 'ప్రయోగానికి కావల్సిన పరికరాలు సమర్థంగా వాడగలిగారు'. వారిలో కింది ఏ నైపుణ్యం పెంపొందుతుంది?**
1) పరిశీలన 2) హస్తలాఘవ
3) నివేదన 4) చిత్ర లేఖన

10. **కిందివానిలో జ్ఞానాత్మక రంగానికి చెందనిది?**
1) విశ్లేషణ 2) సంశ్లేషణ
3) అభిరుచి 4) వినియోగం

11. **ఒక విద్యార్థి 'పీడనానికి, ఘణపరిమాణానికి మధ్యగల సంబంధం చూపే గ్రాఫ్‌ను వ్యాఖ్యానం చేయును' అనే ప్రవర్తన మార్పు కింది ఏ లక్షణానికి సంబంధించింది?**
1) జ్ఞానం 2) వినియోగం
3) నైపుణ్యం 4) అవగాహన

12. **'లక్ష్యాల సాధన కంటే విద్యార్థుల భాగస్వామ్యం ముఖ్యం' అనే వాదాన్ని లేవదీసిన వారు?**
1) ల్యూటమ్ 2) జుకోసన్ 3) కెల్లి 4) సాకట్

13. **ఈ కింది పద్ధతిలో విద్యార్థి స్వయం ప్రతిపత్తి కలిగి ఉండడు.**
1) చారిత్రక పద్ధతి 2) ప్రయోగశాల పద్ధతి
3) ప్రకల్పన పద్ధతి 4) సమస్యా పరిష్కార పద్ధతి

14. **ఈ కింది పాఠంలో దేనిని వ్యక్తిగత ప్రయోగశాల పద్ధతి ద్వారా సమర్థంగా బోధించవచ్చు?**
1) నైట్రిక్ ఆమ్లం తయారు చేయుట
2) ధ్వని రికార్డింగ్, పునరుత్పాదన
3) సాపేక్ష సిద్ధాంతం
4) కటకాల్లో ప్రతిబింబ లక్షణాలు

15. **'పాఠ్య విషయాన్ని విద్యార్థి తన సామర్థ్యానికి తగిన వేగంతో అభ్యసిస్తాడు అనేది కార్యక్రమయుత అభ్యసనానికి చెందిన ఈ కింది సూత్రం.**
1) క్రియాత్మక ప్రతిస్పందన సూత్రం
2) తక్షణ పునశ్చరణ సూత్రం
3) స్వీయగమన సూత్రం
4) విద్యార్థి పరీక్షా సూత్రం

16. **'సూక్ష్మ బోధన తగ్గించిన బోధనా వ్యూహం'. కానీ దీనిలో ఈ కింది అంశం తగ్గించబడదు.**
1) లక్ష్యాత్మక పరిశీలన
2) తరగతి కాలం
3) పాఠ్యాంశ నిడివి
4) తరగతి పరిమాణం

17. **ఈ కిందివానిలో సమ్మిళిత కృత్యం కానిది**
1) సింహావలోకనం 2) ప్రదర్శన
3) సామాన్యీకరణం 4) నియోజనం

18. **ఈ కింది వానిలో ఒకటి పరోక్ష అనుభవం.**
1) విద్యార్థి ప్రదర్శనను పరిశీలించుట
2) విద్యార్థి క్షేత్ర పర్యటనకు వెళ్లుట
3) విద్యార్థి మ్యూజియాన్ని దర్శించుట

టిఆర్‌టి - 2017

స్కూల్ అసిస్టెంట్ - ఫిజికల్ సైన్స్ మెథడాలజీ



4) విద్యార్థి దూరదర్శినిలో పాఠాన్ని చూడటం

19. **త్రిమితీయ ఉపకరణములను తెరపై ప్రతిక్షేపించడానికి ఏ పరికరాన్ని వినియోగిస్తారు?**
1) ఎల్‌సిడి ప్రొజెక్టరు 2) స్లైడ్ ప్రొజెక్టరు
3) ఫిల్మ్ ప్రొజెక్టరు 4) అపార దర్శక ప్రొజెక్టరు

20. **కిందివాటిలో ఒకటి గ్రాఫిక్ ఉపకరణము**
1) పోస్టర్ 2) డయేరియా
3) మాక్ ఆఫ్ 4) రికార్డింగ్

21. **ఈ కింది వాటిలో ఏ బోధనోపకరణం విద్యార్థి దృష్టిని ఆకట్టుకోవడంలో ఎక్కువ ఫలవంతంగా ఉంటుంది.**
1) చార్ట్ 2) చిత్రం
3) నిజవస్తువు 4) నమూనా

22. **ఈ కిందివానిలో ఏ ప్రయోగశాల రిజిష్టరులో విద్యార్థి సంతకం తప్పనిసరి?**
1) ఆర్డరు రిజిష్టరు 2) రిక్వయిర్‌మెంట్ రిజిష్టరు
3) స్టాక్ రిజిష్టరు 4) ఇష్యూ రిజిష్టరు

23. **ఒక విద్యార్థి ప్రమాదవశాత్తు గాఢ ఆమ్లము తాగినట్లయితే అధిక నీటితో పాటు అతనికి ఇవ్వాల్సిన ద్రావణం?**
1) నిమ్మరసం 2) మిల్క్ ఆఫ్ మెగ్నీషియా
3) సోడియం బైకార్బోనేట్ 4) సోడియం క్లోరైడ్

24. **రెండు దండయాస్కాంతాలు, ఇనుప రజను, సిల్క్ దారం ఉపయోగించి ఈ కింది భావనను ప్రదర్శించలేము**
1) విద్యుదయస్కాంతం 2) దిగ్దర్శక ధర్మం
3) అయస్కాంత ధృవాల నియమం
4) అయస్కాంత బలరేఖలు

25. **పాఠశాల తన విద్యా లక్ష్యాలు సాధించడానికి విద్యార్థి నిర్వహించే కార్యకలాపాల సమాహార రూపమే పాఠ్య ప్రణాళిక అని ఎవరు అన్నారు?**
1) కన్నింగ్ హోమ్ 2) సామ్యూల్
3) క్రో అండ్ క్రో 4) అల్బెర్టి అండ్ అల్బెర్టి

26. **మనదేశ సంస్కృతి, సంప్రదాయాలను భద్రపరిచి ముందు తరాలకు అందించే పాఠ్య ప్రణాళికా సూత్రం?**
1) సమైక్యతా సూత్రం 2) కలిపి ఉంచే సూత్రం
3) పరిరక్షణ సూత్రం 4) ఉపయోగితా సూత్రం

27. **సైన్స్ పాఠంలోని ప్రదర్శన వస్తువులను మూల్యాంకనం చేయడానికి ఎన్‌సిఇఆర్‌టి వారి నియమావళి ప్రకారం ఈ కింది అంశానికి ఎక్కువ మార్కులు ఇచ్చారు.**
1) శాస్త్రీయ పద్ధతి 2) నవీన కల్పనా శక్తి
3) క్షుణత 4) సాంకేతిక నైపుణ్యం

28. **సెకండరీ విద్యార్థుల కోసం కేరళ శాస్త్ర సాహిత్య పరిషత్ ప్రచురించే మాసపత్రిక?**
1) యురేకా 2) శాస్త్ర కేరళం
3) శాస్త్రగతి 4) పరిషత్ వార్త

29. **రసాయన సమీకరణాలు రాయడం, గణించడంలో విద్యార్థులకు గల ప్రత్యేక అడ్డంకులను కనుగొనటానికి ఈ కింది మూల్యాంకనాన్ని వాడతారు?**
1) రూపన 2) సంకలన
3) సమస్య నిర్ధారణ 4) స్థాన నిర్దిష్టత

30. **ఈ కిందివానిలో ఒకటి సరైన సమాధానాన్ని ఎంపిక చేసే రకం కాదు**
1) తప్పు ఒప్పు సమాధాన ప్రశ్నలు
2) జతపరిచే ప్రశ్నలు 3) ఖాళీలను పూరించే ప్రశ్న
4) బహుళైచ్ఛిక ప్రశ్నలు

31. **పరిపృచ్ఛ నిర్వహించే వారు కొన్ని ప్రశ్నలను అడిగి వాటి స్పందనలను స్వయంగా కింది ఏ ఎంక్వయిరీ ఫారమ్‌లో నింపుతారు**
1) ప్రశ్నావళి 2) షెడ్యూల్
3) చెక్‌లిస్ట్ 4) ఏదీకాదు

32. **ఖాళీలను పూరించే ప్రశ్నలకు రాసే సరైన విధానం?**
1) బయోగ్యాస్---------శక్తి వనరు
2) -------------తరగని శక్తి వనరు
3) -----------గ్యాస్------శక్తి------
4) -------గ్యాస్ తరగని-------

2014లో అడిగిన ప్రశ్నలు

33. **ఎల్లప్పుడూ ఒక నిజమైన ప్రవచనము శాస్త్రీయ భావనను న్యాయపర్చే పాత్ర పాటిస్తుంది**
1) అవి విశ్వజనీనమైన నిత్య సత్యాలు
2) అవి లక్ష్యాత్మకతను కలిగి ఉండవు
3) వాటి హద్దు మీరకుండా స్థాపించిన సత్యాలకు లోబడి ఉంటాయి
4) కాలగమనంలో మార్పులు చెందవు

34. **సూర్య చంద్ర క్యాలెండరును రూపొందించిన ఖగోళ శాస్త్రవేత్తలు ఏ దేశస్థులు**
1) గ్రీసు 2) ఈజిప్టు
3) ఇంగ్లాండ్ 4) ఇండియా

35. **'జ్ఞానం మరింత జ్ఞాన సముపార్జన కోసం' అనే భావాన్ని సాధించడానికి ప్రధానంగా ఉపయోగపడే విలువ?**
1) నైతిక 2) బౌద్ధిక
3) సాంస్కృతిక
4) వృత్తిపరమైన



శీలం దేవేందర్‌రెడ్డి
సీనియర్ ఫ్యాకల్టీ

36. **'విలువల వర్గీకరణ అంత సంతృప్తికరంగా లేదు' అని బ్లూమ్ విద్యాలక్ష్యాల వర్గీకరణను విమర్శించిన వారు?**
1) సాకెట్ 2) జాక్సన్
3) ల్యూటన్ 4) ఆర్నెల్

37. **'కంపించే ప్రతి వస్తువు ధ్వనిని ఉత్పత్తి చేస్తుంది' అనే భావనాభ్యసనంలో అభివృద్ధి అయ్యే ముఖ్య స్పష్టీకరణ**
1) సాధారణీకరించును
2) సరైన ప్రయోగ విధానం సూచించును
3) కారణాలు తెలుపును 4) ప్రాగుక్తీకరించును

38. **విద్యార్థులు వివిధ రకాల దారాల మందాలను కనుగొనడానికి చేసే ప్రాజెక్టు?**
1) అధ్యయన 2) అన్వేషణ
3) పరిశీలన 4) సృజనాత్మకత

39. **రెండు వేర్వేరు పదార్థాలతో తయారు చేసిన రెండు ఏకరీతి కాఫీ కప్పుల్లో ఉష్ణ నిల్వ ధర్మాన్ని పోల్చే ప్రయోగం రకం?**
1) ఉదాహరణ 2) ఉత్పాదన3) పరిమాణాత్మక ఫలితాలు కనుగొనడం 4) నిరూపణ

40. **అనుకూల శాబ్దిక పునర్బలనం ఎంపిక చేయండి**
1) తల ఊపడం 2) ముఖ కవళికలు మార్చడం
3) బహుమానం
4) మాటల ద్వారా ప్రశంసించడం

41. **కిందివానిలో అధ్యయన పర్యటనల కన్నా మూర్త అనుభవాన్ని ఇచ్చేవి?**
1) ప్రదర్శనలు 2) నాటకీకరణాలు
3) టీవీ కార్యక్రమాలు 4) నిశ్చల చిత్రాలు

సమాధానాలు

1) 3	10) 3	19) 1	28) 2	37) 1
2) 1	11) 4	20) 1	29) 3	38) 3
3) 2	12) 2	21) 3	30) 3	39) 4
4) 2	13) 1	22) 4	31) 3	40) 4
5) 3	14) 4	23) 2	32) 1	41) 2
6) 3	15) 3	24) 1	33) 3	
7) 1	16) 1	25) 4	34) 2	
8) 2	17) 2	26) 3	35) 2	
9) 2	18) 4	27) 1	36) 4	

అడ్మిషన్స్



వామ్నికామ్

పుణెలోని వైకుంఠ మెహతా నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కో-ఆపరేటివ్ మేనేజ్‌మెంట్(వామ్నికామ్) పీజీ డిప్లొమా కోర్సులో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.

పీజీ డిప్లొమా కోర్సు - అగ్రి బిజినెస్ & మేనేజ్‌మెంట్

అర్హత: డిగ్రీ. క్యాట్/మ్యాట్/గ్జాట్/సీమ్యాట్/ఎటిఎంఎ ఉత్తీర్ణత. **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ ద్వారా
దరఖాస్తు ఫీజు: రూ.500
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: 2018 మార్చి 31
వెబ్‌సైట్: https://vamnicom.gov.in/content/post-graduatediplomamanagement

షిప్పింగ్ కార్పొరేషన్

షిప్పింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా గ్రాడ్యుయేట్ మెరైన్ ఇంజనీర్స్ కోర్సులో ప్రవేశానికి అవివాహితుల నుంచి దరఖాస్తులు కోరుతోంది.
సీట్ల సంఖ్య: 40. **అర్హత:** బిఇ, బిటెక్(మెకానికల్)
వయోపరిమితి: 28 సంవత్సరాలు
ఎంపిక: ఆన్‌లైన్ రాత పరీక్ష
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: 2018 జనవరి 20
హార్డ్‌కాపీల సమర్పణకు చివరి తేదీ: 2018 జనవరి 23
రాత పరీక్ష తేదీ: 2018 ఫిబ్రవరి 4
వెబ్‌సైట్: http://www.shipindia.com/careers/fleet-personnel.aspx

ఎన్‌పిటిఐ

నైవేలీలోని నేషనల్ పవర్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్(ఎన్‌పిటిఐ)లో గ్రాడ్యుయేట్ ఇంజనీర్స్ కోర్సులో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.

గ్రాడ్యుయేట్ ఇంజనీర్స్ కోర్సు

అర్హత: బిఇ(మెకానికల్/ఎలక్ట్రికల్/ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్/ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్/ప్రొడక్షన్/కంట్రోల్ అండ్ ఇన్‌స్ట్రుమెంటేషన్/ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్‌స్ట్రుమెంటేషన్ ఇంజనీరింగ్)
దరఖాస్తు విధానం: ఆఫ్‌లైన్ ద్వారా
చివరి తేదీ: 2018 జనవరి 19
చిరునామా: The Director / Head of Institute
National Power Training Institute,
Southern Region, Block-14 Neyveli- 607 803,
Tamilnadu.

మధిర

11న మహాశివరాత్రి జాతర దుకాణాలకు వేలం

మధిర, జనవరి 4: మహాశివరాత్రి సందర్భంగా ఉత్సవాల్లో దేవాలయ ప్రాంగణంలో దుకాణాలు ఏర్పాటు చేసుకొనేందుకు స్థలాలకు బహిరంగ వేలం నిర్వహించటం జరుగుతుందని మృత్యుంజయస్వామి దేవాలయ ఈవో పి.సత్యనారాయణ తెలిపారు. ఫిబ్రవరి 13నుంచి 17వతేదీ వరకు మహాశివరాత్రి ఉత్సవాలు జరుగుతాయని ఈ ఐదురోజులు లడ్డుప్రసాదాలు, కొబ్బరిచిప్పల స్వీకరణ, లైసెన్స్ హక్కులు పొందుటకు, జెయింట్‌వీల్స్ ఏర్పాటు, ఇతర దుకాణాల ఏర్పాటుకు స్థలం కేటాయించేందుకు వేలం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

సంక్షిప్తం

29న డ్యాన్స్‌పోటీలు

మధిర, జనవరి 4: పవర్‌యూత్ డ్యాన్స్ అకాడమీ పదోవార్షికోత్సవం సందర్భంగా ఈనెల 29వతేదీన మధిరలోని రిక్రియేషన్‌క్లబ్ ఆవరణంలో రాష్ట్రస్థాయి డ్యాన్స్, క్విజ్, వ్యాసరచన పోటీలు నిర్వహిస్తున్నట్లు సంస్థ అధ్యక్షుడు పుతుంబాక శ్రీకృష్ణప్రసాద్ తెలిపారు. నృత్యపోటీల్లో పాల్గొనదల్చిన వారు తమ ఎంట్రీలను పంపుకోవాల్సిందిగా కోరారు. ఈకార్యక్రమంలో ఇన్‌చార్జి బ్రహ్మం, కిరణ్, శ్రావణి, సాయి, సుకుమార్, శివ, పూర్ణచంద్, అభినయ్, వేణు పాల్గొన్నారు.

సీపీఎం నేత అచ్చయ్యకు నివాళి

చింతకాని, జనవరి 4: మండల పరిధిలోని నాగులవంచ గ్రామంలో సీపీఎం సీనియర్ నాయకుడు తాతా అచ్చయ్య సంస్మరణ సభ గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు సామినేని రామారావు మాట్లాడుతూ తాతా అచ్చయ్య పార్టీ బలోపేతంలో కీలక పాత్ర పోషించినట్లు తెలిపారు. గ్రామస్థాయిలో ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేసి జిల్లాలో తిరుగులేని శక్తిగా పార్టీ నిలపాలని ఆయన అన్నారు. ఈకార్యక్ర మంలో పార్టీ మండల కార్యదర్శి మడుపల్లి గోపాల్‌రావు, సర్పంచ్ పడిశాల లక్ష్మీనారాయణ నాయకులు రౌతు జగన్నాథం, అలస్యం రవి, సామినేని అప్పారావు పాల్గొన్నారు.

సీసీ రోడ్డుకు శంకుస్థాపన

చింతకాని, జనవరి 4: మండల పరిధిలోని బొప్పారం గ్రామపంచాయతీ గాంధీనగర్ కాలనీలో ఎమ్మెల్యే నిధులు రూ. 5లక్షలతో నూతనంగా నిర్మించనున్న సీసీ రోడ్డుకు పంచాయతీ కార్యదర్శి బత్తిన శ్రీనివాసరావు,ఉపసర్పంచ్ చలమయ్య గురువారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీసీ రోడ్డు నిర్మాణంలో పూర్తిగా నాణ్యత ప్రమాణాలు పాటించాలని కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కోప్షన్ సభ్యుడు వజీర్‌మియా, గ్రామపంచాయతీ పాలకవర్గం సభ్యులు, గ్రామస్తులు షేక్ షీలారు సాహెబ్,కూరపాటి రాము,ఓర్సు వీరభద్రం,రమేష్,కటకం రామయ్య తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ప్లేట్ల అందజేత

ముదిగొండ, జనవరి 4: మండలంలోని సువర్ణాపురం ప్రాథమిక పాఠశాలలో గురువారం రిటైర్డు ప్రధానోపాధ్యాయుడు పరిశ పుల్లయ్య వితరణగా ఇనుప బీరువా, ప్లేట్లను అందజేశారు. తన మనుమరాలు భీమాశ్రేష్ఠ పుట్టినరోజు సందర్భంగా పాఠశాలలోని 35మంది విద్యార్థులకు భోజనం ప్లేట్లు, ఇనుప బీరువాను ఎంపీపీ పసుపులేటి లక్ష్మీ అందజేశారు. పాఠశాలలో మౌళిక వసతులను గుర్తించి పాఠశాలకు కావాల్సిన పరికరాలను వితరణగా అందజేయటం చాలా సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తోట మౌనిక, ఎస్ఎంసీ ఛైర్మన్ ఎం.లింగయ్య, పాఠశాల హెచ్ఎం ఎం.ప్రసాద్, ఉపాధ్యాయురాలు పి.విజయలక్ష్మి, గ్రామస్తులు దివ్వెల శ్రీనివాసరావు, నర్సింహారావు పాల్గొన్నారు.

సినిమాలు

మధిర

• శాంతి	ఎంసీఏ
• శ్రీలక్ష్మీ శ్రీనివాస	2 కంట్రీస్

భక్తుల కొంగుబంగారం మడుపల్లి శివాలయం

ఆధ్యాత్మికం

మధిర రూరల్, జనవరి 4: మధిర మండలం మడుపల్లి గ్రామంలోగల వందల సంవత్సరాల నాటి పురాతన శివాలయం భక్తుల కొంగుబంగారమై విరాజిల్లుతోంది. ఈ ఆలయమంతా రాతికట్టడమే. ఎక్కడా లేనివిధంగా ఈ రాతికట్టడంతో శివాలయం కన్పిస్తుంది. అంతే కాక ఈ ఆలయం ముఖ్య విశేషం ఏమిటంటే శక్తివంతమైన పెద్ద శివలింగ స్వరూ పం ఉంది. ప్రతీ సోమవారం ప్రత్యేక అభిషేకాలు జరుగుతుంటాయి. మడుపల్లి గ్రామవాసులకు ఈ ఆలయాన్ని ప్రతిరోజూ దర్శించుకొని వెళ్తుంటారు. ముఖ్యంగా కార్తీకామసం నెలఅంతా పెద్ద ఎత్తున పూజా కార్యక్రమాలు జరుగుతుంటాయి. ప్రతి కార్తీకమాస పౌర్ణమి నాడు శివకల్యాణాన్ని అంగరంగవైభవంగా నిర్వహిస్తుంటారు. ఈ శివుని దర్శించుకొని కోరుకుంటే కోర్కెలు తీరుతాయని భక్తుల విశ్వాసం. ముఖ్యంగా అభిషేకాలు చేయించుకొనేందుకు భక్తులు పెద్దసంఖ్య లో తరలివస్తుంటారు.



మడుపల్లిలోని శివాలయం, (ఇన్‌సెట్)లో పరమేశ్వరుడు

జోరుగా 'స్వచ్ఛ సర్వేక్షణ్'



రహదారి వెంట పిచ్చిచెట్లను తొలగిస్తున్న దృశ్యం

మధిర టౌన్, జనవరి 4: మధిర నగర పంచాయతీలో స్వచ్ఛసర్వేక్షణ్ కార్యక్రమంలో భాగంగా మధిర పట్టణంతోపాటు విలీన గ్రామాల్లో పారిశుధ్య కార్యక్రమాలను ముమ్మరంగా నిర్వహిస్తున్నారు. పలువార్డుల్లో చైర్‌పర్సన్, కమీషనర్ పనులను పరిశీలించారు. స్వచ్ఛసర్వేక్షణ్ పనులను పరిశీలించేందుకు ఢిల్లీ నుంచి త్వరలో ప్రత్యేక బృందం మధిర నగర పంచాయతీకి రానున్న సమాచారంతో నగర పంచాయతీ ప్రత్యేక చొరవ తీసుకొని పారిశుధ్య పనులు చేపట్టింది.

పందిళ్లపల్లిలో మరుగుదొడ్ల నిర్మాణాలపై సోషల్ ఆడిట్

చింతకాని, జనవరి 4: మండల పరిధిలో పందిళ్లపల్లి గ్రామంలో స్వచ్ఛభారత్‌లో భాగంగా నిర్మించిన మరుగుదొడ్ల నిర్మాణాలను గురువారం కేంద్ర సోషల్ ఆడిట్ బృందం సభ్యులు పరిశీలించారు. గ్రామంలో 2015-16లో నూరుశాతం మరుగుదొడ్ల నిర్మాణాలు పూర్తిచేసి గ్రామాన్ని 2016లో ఓడీఎఫ్‌గా ప్రకటించారు. ఈసందర్భంగా ఆడిట్ బృందం సభ్యులు గ్రామం లో నిర్మించిన 426 మరుగుదొడ్లను పరిశీలించారు. మరుగుదొడ్ల నిర్మించుకున్న లబ్ధిదారులు వాటిని ఉపయోగిస్తున్నారా... లేదా అని లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు.

ఈ కార్యక్రమంలో ఈవో ఆర్డీ రామయ్య, పంచాయతీ కార్యదర్శి బత్తిన శ్రీనివాసరావు, బృందం సభ్యులు శేఖర్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

మధిర నుంచి విజయవాడకు మినీ బస్ సర్వీస్‌లు

మధిర, జనవరి 4: నూతన సంవత్సర కానుకగా మధిర డిపో ఆధ్వర్యంలో మధిర నుంచి విజయవాడకు పల్లెవెలుగు మినీబస్సులను ప్రవేశపెడుతున్నట్లు డిపో మేనేజర్ శ్రీహర్ష తెలిపారు. ఈబస్సులు మధిర నుంచి కంచిక చర్ల వరకు యథావిధిగా వెళ్తాయని అక్కడి నుంచి కేవలం ఒక స్టేజ్ హాల్టింగ్‌తో విజయవాడ వెళ్తుందన్నారు. దీని వల్ల ప్రయాణసమయం తక్కువగా ఉంటుందని, కొత్తగా వచ్చిన మినీసర్వీస్‌లను ఈరూట్లో నడపటం జరుగుతుందని ఈబస్సుల్లో ఎటువంటి బస్‌పాసులు అనుమతించటం జరగదని తెలిపారు. ప్రయాణికులు ఈ సదుపాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



విజయవాడకు వెళ్లే మినీబస్సు ఇదే..

బిల్డింగ్ కార్మికుల సమ్మె

నాలుగురోజులుగా నిలిచిపోయిన భవన నిర్మాణ పనులు

మధిర, జనవరి 4: భవన నిర్మాణ కార్మికులు కూలీరేట్లు పెంచాలని డిమాండ్ చేస్తూ జనవరి ఒకటోతేదీ నుంచి సమ్మెలోకి దిగారు. మధిరలో వివిధ మేస్త్రీల కింద రెండువేలమంది కార్మికులు భవన నిర్మాణరంగంలో పనిచేస్తున్నారు. వీరు సమ్మెబాట పట్టడంతో పట్టణంలోని భవన నిర్మాణాలు అర్ధాంతరంగా నిల్చిపోయాయి. మధిరలో భవన నిర్మాణరంగంలో 500వరకు మేస్త్రీలే ఉన్నారు. వీరంతా పెద్ద మేస్త్రీల కింద పనిచేస్తున్నారు. బిల్డింగ్ వర్కర్స్ సమ్మెతో తాపీ పనులతోపాటు మార్బుల్, రాయి వర్కర్లు, సెంట్రింగ్, రాడ్‌బెండింగ్ తదితర కార్మికులకు పని లేకుండాపోయింది. వీరంతా నాలుగురోజులుగా పనులు చేయటం లేదు. ప్రతి సంవత్సరం జనవరి ఒకటోతేదీ నుంచి కూలీరేట్లు పెంచాలని బిల్డింగ్ వర్కర్స్ సమ్మె చేయటం ఆనవాయితీగా వస్తుంది. గత ఏడాది కూలీకి రూ.320, మేస్త్రికి రూ.520చొప్పున రేట్లు నిర్ణయించారు. సంవత్సరం మధ్యలో కూలీకి రూ.350 తీసుకుంటున్నారు. ఇప్పుడు ఈరేట్లను కూలీకి రూ.450, మేస్త్రికి రూ.550 ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. నాలుగురోజులుగా పనులు నిలిపివేసిన పెద్దమేస్త్రీలకు, భవన యజమానులకు, కూలీలకు మధ్య ఇంతవరకు చర్చలు మొదలుకాలేదు. దీంతో వందలాది భవనాల నిర్మాణాలు ఆగిపోయాయి. సంవత్సరకాలంలోనే కూలీరేట్లు రెండుసార్లు పెరిగాయని ఇప్పుడు రూ.350నుంచి రూ.450చేయాలనటంతో భవన యజమానులు బెంబేలెత్తుతున్నారు. ఇప్పటికే సిమెంట్, ఇసుక, ఐరన్ ఇతర నిర్మాణ వస్తువుల రేట్లు ఆకాశాన్నంటుతున్నాయని దీనికితోడు కూలీరేట్లు కూడా మరింత పెంచితే నిర్మాణాలు కష్టతరమవుతుందనే ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇలా ఉండ గా పెద్ద మేస్త్రీలకు వర్కర్లకు మధ్య ఇంత వరకు చర్చలు మొదలుకాకపోవడంతో ఈ సమ్మె ఎంతకాలం కొనసాగుతుందోనని ఇతర అనుబంధ రంగాల వర్కర్లు పేర్కొంటున్నారు.



సమ్మెతో నిల్చిపోయిన నిర్మాణాలు

ఉచిత కరెంట్‌పై రైతులకు వ్యవసాయాధికారుల అవగాహన

మధిర, జనవరి 4: రాష్ట్రప్రభుత్వం అమలుచేస్తున్న 24గంటల ఉచిత కరెంట్‌పై గురువారం మధిర మండల వ్యవసాయ అధికారి డీఎన్‌కే.శ్రీనివాసరావు రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆటో స్టార్టర్లను ప్రతి ఒక్కరూ తొలగించుకోవాలని దీనివల్ల భూగర్భ జలసంరక్షణ జరుగుతుందని తెలిపారు. అలాగే పొలంలో వాలుగా ఉన్నచోట నీటిని నిల్వ ఉంచుటకు నీటిగుంతలు ఏర్పాటుచేసుకోవాలని దానివల్ల కూడా భూగర్భజలాలు పెరుగుతాయని తెలిపారు. పురుమందులు పిచికారి చేసుకునేందుకు ఉపయోగపడుతుందన్నారు. రైతులు తాము పండించిన పంటలైన మిర్చి, పత్తి, అపరాలు వ్యవసాయ మార్కెట్లో అమ్ముకోవటం ద్వారా దళారీల మోసాలబారీనపడకుండా కాపాడుకోవడంతోపాటు గిట్టుబాటు ధర లభిస్తుందని సూచించారు. ఈ సమావేశంలో రైతులు పాల్గొన్నారు.

'అర్హులందరికీ 'డబుల్' ఇళ్లు మంజూరుచేయాలి'

మధిర, జనవరి 4: మధిర పట్టణంమరియు మండలంలో అర్హులైన నిరుపేదలందరికి డబుల్‌బెడ్‌రూం ఇళ్లు మంజూరుచేసి నిర్మించి ఇవ్వాలని బీజేపీ డిమాండ్ చేసింది. ఈమేరకు జిల్లా ప్రధాన కార్యదర్శి విజయరాజు ఆధ్వర్యంలో నాయకులు తహసీల్దార్‌ను కలిసి గురువారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ నిరుపేదలందరికి రెండుపడకల ఇళ్లు నిర్మిస్తామని హామీ ఇచ్చిన రాష్ట్రప్రభుత్వం అమలుచేయకుండా ప్రజలను మోసగిస్తుందని విమర్శించారు. అరకొరగా కొన్నిఇళ్లను నిర్మించి మభ్యపెడుతున్నారని తెలిపారు. కేంద్రప్రభుత్వం ఒక్కో ఇంటికి రూ.1.60లక్షలు మంజూరు చేస్తున్నప్పటికీ రాష్ట్రప్రభుత్వం ఆనిధులను ఖర్చు చేయకుండా ఇతర మార్గాలకు మళ్లిస్తుందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు డీవీఎన్.సోమేశ్వరరావు, మండల అధ్యక్షుడు బాడిశ అర్జున్‌రావు, పట్టణ అధ్యక్షుడు పాపట్ల రమేష్, బీజేవైఎం జిల్లా కార్యదర్శి రామిశెట్టి నాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి స్వర్ణాకర్, పట్టణ అధ్యక్షుడు నాగభూషణం, చిలివేరు సాంబశివరావు, శేషు, మాధవసాయి, రామకృష్ణ, శేషయ్య, శ్రీను, దుర్గారావు పాల్గొన్నారు.

'తాగునీటి సమస్యను పరిష్కరించాలి'

మధిర, జనవరి 4: నగర పంచాయతీ పరిధిలోని 18, 19 వార్డుల్లో నెలకొన్న మంచినీటి సమస్యను పరిష్కరించాలని టీమాస్ జిల్లా స్టీరింగ్‌కమిటీ సభ్యుడు మాదినేని రమేష్ డిమాండ్ చేశారు. గురువారం సంఘం ఆధ్వర్యంలో నాయకులు వార్డుల్లో పర్యటించి సమస్యలపై సర్వే నిర్వహించారు. ముఖ్యంగా డ్రైనేజీ, సిమెంట్‌రోడ్లు, పింఛన్లు వంటి సమస్యలు తమదృష్టికి వచ్చినట్లు తెలిపారు. మడుపల్లిలో వాటర్ ప్లాంట్ అపరిశుభ్రంగా ఉందని, మడుపల్లిని పంచాయతీగా ఉంచాలని గ్రామస్తులు కోరారన్నారు. కార్యక్రమంలో నాయకులు పాపినేని రాంనర్సయ్య, శీలం నర్సింహారావు, మండవ కృష్ణారావు, ఆవుల శ్రీను, పణీంద్రకుమారి పాల్గొన్నారు.

విద్యార్థులకు దుస్తుల పంపిణీ

మధిర టౌన్, జనవరి 4: మధిర ఎన్‌జీవోఎస్ కాలనీలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు గురువారం ఎంఈవో వైప్రభాకర్ ఏకరూప దుస్తులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యనభ్యసించే విద్యార్థులకు దుస్తులు, పుస్తకాలు, మధ్యాహ్న భోజనంతోపాటు నాణ్యమైన విద్యనందిస్తుందని విద్యార్థులు చక్కగా చదువుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు బూసా కోటేశ్వరరావు, రాధాకృష్ణ పాల్గొన్నారు.

పీఎస్ఆర్ ట్రస్టు ఆధ్వర్యంలో రోడ్డు పనులు

ఎర్రుపాలెం, జనవరి 4: పీఎస్ఆర్ ట్రస్టు ఆధ్వర్యంలో గురువారం ఎర్రుపాలెం ఎస్సీకాలనీలో శ్మశాన వాటికకు వెళ్లే రోడ్డుపై ఉన్న కంపచెట్లను తొలగించి శుభ్రపర్చారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గూడూరు రమణారెడ్డి, సర్పంచ్ గుర్రాల విజయ, నాయకులు గుర్రాల పుల్లారెడ్డి, దేవరకొండ రవి, జమలయ్య, కోటయ్య, వినోద్, ప్రభాకర్, లక్ష్మయ్య, స్వామి పాల్గొన్నారు.

బ్రిడ్జిని పరిశీలించిన పంచాయతీరాజ్ ఈఈ

కొణిజర్ల, జనవరి 4: మండలంలోని ఉప్పలచలక పంచాయతీ గద్దలగూడెం నుంచి ఆరికాయలపాడు గ్రామాల మధ్య నాబార్డ్ నిధులు రూ.నాలుగు కోట్లతో నిర్మించిన బిడ్జీని గురువారం పంచాయతీరాజ్ ఈఈ సాంభయ్య పరిశీలించారు. బ్రిడ్జి పూర్తి అయినందుకు త్వరలోనే ప్రారంభించనున్నట్లు ఉప్పలచలక గ్రామ సర్పంచ్ బాదావత్ సైదులుకు ఈఈ తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ సైదులు మాట్లాడుతూ బ్రిడ్జిని పంచాయతీరాజ్ అధికారులు పరిశీలించారని, అతి త్వరలోనే ప్రారంభిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ డీఈ రాంచంద్రమౌళి, ఏఈ కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మరుగుదొడ్డి నిర్మాణానికి విరాళం



వైరా, జనవరి 4: స్వచ్ఛభారత్ కింద మండలంలోని సిరిపురం గ్రామంలో వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణానికి అతిపేదవారైన ముగ్గురికి ఆగ్రామానికి చెందిన మోరంపూడి ప్రసాద్ రూ.పదివేల ఆర్థికసహాయం చేశారు. గురువారం ఎంపీడీవో బి.మల్లేశ్వరితో కలిసి లబ్ధిదారులైన రుద్రపోగు తిరుమలమ్మ, ఎలశాల అనసూర్య, వసంత జానకమ్మకు అందజేశారు. సర్పంచ్ తాటి వెంకటేశ్వర్లు, పంచాయతీ కార్యదర్శి ఎస్.హన్మంతరావు, టీఆర్ఎస్ నాయకులు శ్రీరామనేని విజయభాస్కర్, దగ్గుపాటి సత్యనారాయణ పాల్గొన్నారు.

కాంగ్రెస్‌గూటికి రాందాస్‌నాయక్?

- పోట్లతో కలిసి ఢిల్లీ వెళ్లిన టీడీపీ వైరా నియోజకవర్గ ఇన్‌చార్జ్
- నేడు పార్టీలో చేరే అవకాశం!

వైరా, జనవరి 4: వైరా అసెంబ్లీ(ఎస్టీ) నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ మాలోతు రాందాస్‌నాయక్‌చూపు కాంగ్రెస్‌వైపు మళ్లిందనే ప్రచారం సాగుతోంది. గురువారం చోటు చేసుకున్న పరిణామాలు ఇందుకు ఊతమిస్తున్నాయి. గతంలో తనకున్న సత్సంబంధాలతో రాందాస్‌నాయక్ హైదరాబాద్‌లో రేవంత్‌రెడ్డిని కలిశారని విశ్వసనీయవర్గాల సమాచారం. అవసరమైతే జిల్లాకు చెందిన పోట్ల నాగేశ్వరరావుతో కలిసి గురువారంరాత్రి ఢిల్లీకి వెళ్లి రేణుకాచౌదరి ద్వారా ఏఐసీసీ అధ్యక్షుడు రాహుల్‌గాంధీని కలిసే అవకాశముందని



చంద్రబాబుతో రాందాస్‌నాయక్ (ఫైల్)

కూడా తెలిసింది. రేవంత్‌రెడ్డి టీడీపీని వీడి కాంగ్రెస్‌లో చేరిన నాటినుంచే రాందాస్‌నాయక్ తన రాజకీయభవితవ్యంపై మథనపడుతున్నారు. 2009, 2014ఎన్నికల్లో టీడీపీ టికెట్‌ఆశించి భంగపడ్డారు. రేవంత్‌రెడ్డి టీడీపీలో ఉన్నంతకాలం తన భవిష్యత్‌కు ఇబ్బంది లేదని భావించిన రాందాస్‌నాయక్.. ఆయన పార్టీవీడటంతో టీడీపీలో కొనసాగటంపై తర్జనభర్జన పడుతున్నారు. ఎన్నోఏళ్లనుంచి పోట్లతో ఉన్న సాన్నిహిత్యంతో ఇటీవల కొన్నిసార్లు ఖమ్మంలో ఆయన్ను రాందాస్ కలిశారనే ప్రచారమూ ఉంది. అప్పటినుంచి చర్చలు జరుగుతున్నాయని తెలిసింది. కాంగ్రెస్‌లో తనకు భవిష్యత్ కల్పిస్తారనే భరోసాను రేవంత్‌రెడ్డి, రేణుకాచౌదరి, పోట్లపై ఉంచుతున్నారని వినికిడి. గురువారం రేవంత్‌రెడ్డినుంచి పిలుపురావటంతో రాందాస్‌నాయక్ హుటాహుటిన హైదరాబాద్ వెళ్లారు. ఈ విషయమై రాందాస్‌నాయక్‌ను 'ఆంధ్రజ్యోతి' సంప్రదించగా.. కాంగ్రెస్‌లో చేరికపై ప్రస్తుతానికి ఎలాంటి ఆలోచనలేదన్నారు. అయితే, రాందాస్ వ్యవహారాన్ని టీడీపీ జిల్లా నాయకత్వం ఇప్పటికే పసిగట్టినట్లు సమాచారం.

పేదల కోసం పోరాడేది కమ్యూనిస్టులే

- సీపీఐ నాయకుడు కూనంనేని



మాట్లాడుతున్న సాంబశివరావు

ఏన్కూరు, జనవరి 4: పేదప్రజల సమస్యల పరిష్కారం కోసం పోరాడేది కమ్యూనిస్టు పార్టీయేనని సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అన్నారు. గురువారం మండల పరిధిలోని పీకేబంజర, పైనంపల్లి తండాల్లో వివిధ పార్టీల నుంచి సుమారు 50కుటుంబాలవారు సీపీఐలో చేరారు. పార్టీ జెండాను ఆవిష్కరించిన అనంతరం జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ పేదప్రజలకు అండగా వారి సమస్యల పరిష్కారం కోసం నిత్యం పోరాడే పార్టీ ఒక్క కమ్యూనిస్టుపార్టీ మాత్రమేనన్నారు. కేసీఆర్ నిజాంవారసుడిగా పనిచేస్తున్నాడే తప్ప ప్రజానాయకుడిగా వ్యవహరించటం లేదన్నారు. గిరిజనులకు 12శాతం రిజర్వేషన్ అమలుపర్చకుండా ఎస్టీల మధ్య గొడవలు సృష్టిస్తూ సమస్యలను పక్కదారి పట్టిస్తున్నారని, డబుల్‌బెడ్‌రూం ఇళ్లు కలగానే మిగిలిపోయాయని విమర్శించారు. సమస్యల పరిష్కారం కోసం తమపార్టీ ఎంతటిపోరాటానికైనా సిద్ధమేనన్నారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి బాగం హేమంతరావు, నియోజకవర్గ ఇన్‌చార్జి యర్రా బాబు, రంజిత్‌కుమార్, తెప్పల సత్యం, అమరనేని వీరభద్రం, వరదబోయిన శ్రీను, అశోక్, కృష్ణ, మన్మధరావు, సంపత్, మోతిలాల్, ముత్తయ్య, సీతారాములు పాల్గొన్నారు.

రోడ్డు ఏర్పాటుకు గ్రామస్థుల వినతి

కారేపల్లి, జనవరి 4: కారేపల్లిలోని సినిమాహాలు సెంటరునుంచి బీసీ కాలనీ వరకు రోడ్డు ఏర్పాటు చేయాలని కోరుతూ గురువారం బీసీ కాలనీవాసులు సర్పంచ్ మండెపుడిరాణి ఆధ్వర్యంలో తహసీల్దార్ శ్రీనివాస్‌రావుకు వినతిపత్రం అందచేశారు. సర్పంచ్ మాట్లాడుతూ గతంలో రోడ్డు మంజూరైందని అయితే దానిని ఓ వ్యక్తి అడ్డుకున్నారన్నారు. ఆగిపోయిన రోడ్డు పనులను ప్రారంభించాలని తహసీల్దార్‌ను కోరారు. గ్రామస్థులు అందచేసిన వినతిపత్రాన్ని కలెక్టర్ దృష్టికి తీసుక వెళ్లి రోడ్డు ఏర్పాటుకు కృషి చేస్తానని తహసీల్దార్ హామీ ఇచ్చారు.

సాగునీటి సరఫరా కొనసాగించాలి: ఎంపీపీ

వైరా, జనవరి 4: వైరా రిజర్వాయర్ ఆయకట్టులో ముమ్మరంగా వరినాట్లు వేస్తున్న నేపథ్యంలో ముందుగా ప్రకటించిన ఐదోతేదీ నుంచి కాకుండా వారబందీ తేది పొడిగించి సాగునీటి సరఫరా వారంరోజులు కొనసాగించాలని ఎంపీపీ సమత కోరారు. గురువారం ఐబీ డీఈ శ్రీనివాస్‌ను ఆయకట్టు రైతులు, రైతుసంఘం ప్రతినిధులు, వైరా ఎంపీపీ సమత సంయుక్తంగా కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ఆయకట్టు పరిధిలో 70నుంచి80శాతం మాత్రమే నాట్లు పూర్తయ్యాయన్నారు. పండుగలు, కూలీల కొరత, చలికి నారు ఎదుగుదల లేకపోవడం వలన వరినాట్లు కొంత ఆలస్యమవుతున్నాయని తెలిపారు. నీటి సరఫరాను కొనసాగించాలని కోరారు. వైరా రిజర్వాయర్‌లో నీటి నిల్వ 12అడుగులకు వచ్చిన నేపథ్యంలో సాగర్‌జలాలు విడుదల చేయాలని రిజర్వాయర్‌ను పూర్తిస్థాయి సామర్థ్యంతో నింపాలని డిమాండ్ చేశారు. రైతులు జాగ్రత్తగా నీటిని వినియోగించి సాధ్యమైనంత త్వరగా నాట్లు పూర్తిచేయాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో రైతుసంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు బొంతు రాంబాబు, సీపీఎం పట్టణ, రూరల్ కార్యదర్శులు సుంకర సుధాకర్, తోట నాగేశ్వరరావు, రైతుసంఘం అధ్యక్ష, కార్యదర్శులు పైడిపల్లి సాంబశివరావు, గొల్లపూడి ప్రకాశరావు, కర్నాటి హన్మంతరావు, పుల్లయ్య, వెంకటయ్య పాల్గొన్నారు.

టీఆర్ఎస్‌కు పలువురి రాజీనామా

- ఎమ్మెల్యే మదన్‌లాల్ వైఖరే కారణమని ప్రకటన
- పార్టీ వీడిని వారిలో మాజీ ఎంపీపీ

కారేపల్లి , జనవరి 4: ఎమ్మెల్యే మదన్‌లాల్ నియంత పోకడకు నిరసనగా గురువారం మండలానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు టీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు గురువారం వారు ఓ ప్రకటనలో ప్రకటించారు. మాజీ ఎంపీపీ సీనియర్ నాయకులు బాణోత్ దేవ్లానాయక్, పేరుపల్లి సర్పంచ్ దారవత్ ఈరీ, సీతారాంపురం ఎంపీటీసీ సభ్యులు సక్రాం, మాదారం సర్పంచ్ దారవత్ మంగీలాల్, మండల రైతు సమన్వయ కమిటి సభ్యులు దమ్మలపాటి ప్రసాదు, మండల పార్టీ మాజీ కార్యదర్శి అడ్డగోడ అయిలయ్యతో పాటు పలువురు పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ తాము మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఎంపీ పోంగులేటి శ్రీనివాస్‌రెడ్డితో పాటు టీఆర్ఎస్‌లో చేరినట్లు తెలిపారు. ఎమ్మెల్యే పార్టీ కార్యకర్తలను, ప్రజాప్రతినిధులను పట్టించుకోకుండ తన ఇష్టానుషారుంగా వ్యవహకరిస్తున్నారని ఆరోపించారు. రాజీనామా లేఖలను పార్టీ అధ్యక్షుడుకి పంపిస్తున్నాట్లు తెలిపారు. పార్టీని నమ్ముకోని పనిచేస్తున్న వారికి కాకుండ మదన్‌లాల్ పార్టీ వ్యతిరేకులకు పనులు చేస్తున్నట్లు వారు ఆరోపిచారు.

భగీరథ ట్రయల్‌రన్ విజయవంతం



వైరా, జనవరి 4: వైరా మిషన్ భగీరథ ట్రయల్‌రన్ విజయవంతమైంది. గతనెల 31న మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ట్రయల్‌రన్‌ను ప్రారంభించారు. వైరా రిజర్వాయర్ వద్ద ఉన్న ఇన్‌టేక్‌వెల్ నుంచి రెండువైపులా ఉన్న పైపులైన్లకు ట్రయల్‌రన్ నిర్వహించారు. కొణిజర్ల మండలం తనికెళ్ల గ్రామానికి సమీపంలోని ముక్రీగుట్టలపై ఒక నీటి శుద్ధి కేంద్రాన్ని నిర్మించారు. వైరా నుంచి ఈ నీటిశుద్ధి కేంద్రం 16.5కిలోమీటర్ల దూరం ఉంది. గురువారం నాటికి వైరా నుంచి ఆశుద్ధి కేంద్రానికి పైపులైన్ ద్వారా నీరు చేరింది. వైరా నుంచి కల్లూరుకు సమీపంలోని కనకగిరి గుట్టలపై ఉన్న నీటిశుద్ధి కేంద్రానికి మరో పైపులైన్ ద్వారా ట్రయల్‌రన్ వేశారు. వైరా నుంచి ఈపైపులైన్ దూరం 19.5కిలోమీటర్ల దూరం ఉంది. శుక్రవారం నాటికి ఈనీరు కనకగిరి గుట్టల నీటిశుద్ధి కేంద్రానికి చేరుతుందని అంచనా వేస్తున్నారు. మిషన్ భగీరథ ఈఈ శ్యామ్‌రావు, డీఈఈ వాణిశ్రీ, ఏఈఈలు సత్యసాయి, మహేంద్ర, మూర్తి ట్రయల్‌రన్‌ను పర్యవేక్షిస్తున్నారు.

క్రీడలతో మానసికోల్లాసం: ఎస్ఐ నాగరాజు



కబడ్డీ ఆడుతున్న దృశ్యం

ఏన్కూరు, జనవరి 4: మండల పరిధిలోని గంగులనాచారం గ్రామంలో పెద్దమ్మతల్లి, గణేష్ యూత్ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలను గురువారం ఏన్కూరు ఎస్ఐ తోట నాగరాజు ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ క్రీడలు శారీరక, మానసిక ఉల్లాసానికి దోహదపడతాయన్నారు. గ్రామస్థాయి నుంచి జాతీయస్థాయి వరకు క్రీడాపోటీల్లో ప్రతిభకనపర్చి మంచి పేరు తీసుకురావాలని, ఎలాంటి గొడవలకు చోటులేకుండా ప్రశాంతంగా పోటీలు నిర్వహించుకోవాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ వెంకటముత్తమ్మ, నిర్వాహకులు సుధీర్‌కుమార్, వినోద్‌కుమార్, నర్సింహారావు, అశోక్, కోటేశ్వరరావు, పెద్దులు, గోవిందు, నరేష్, శ్రీకాంత్, గంగులు, వెంకయ్య పాల్గొన్నారు.

సంక్షిప్తం

అదివాసీల ధర్నా అడ్డగింత

కారేపల్లి జనవరి 4: అదివాసీ గిరిజనుల కార్యచరణ ఆందోళనలో బాగంగా గురువారం తలపెట్టిన తాహసీల్దార్ కార్యాలయాల ముట్టడిని పోలీసులు అడ్డుకున్నారు. మండలంలో ప్రస్తుతం 144వ సెక్షన్ అమలులో వుందన్నారు. గుంపులుగా తిరిగితే అరెస్టులు చేస్తామని చెప్పడంతో అదివాసీలు ఆందోళన చేయకుండానే వెనుతిరిగారు.

'డబుల్' అర్హుల జాబితా తహసీల్దార్‌కు అందజేత

వైరా, జనవరి 4: వైరాలో డబుల్‌బెడ్‌రూం పథక అర్హుల జాబితాను బీజేపీ ఆధ్వర్యంలో గురువారం తహసీల్దార్ కోట రవికుమార్‌కు అందజేశారు. గత ఏడాది జూలై 24న 160మంది దరఖాస్తుల జాబితా సమర్పించిన విషయాన్ని తహసీల్దార్‌కు గుర్తుచేశారు. వైరాలో ప్రభుత్వ స్థలాలున్నా డబుల్‌బెడ్‌రూంల ఇళ్లనిర్మాణంలో జరుగుతున్న నిర్లక్ష్యాన్ని ఖండించారు. అర్హులైన వారికి ఇళ్లు నిర్మించాలని తహసీల్దార్‌ను కోరారు. బీజేపీ నాయకులు శీలం రామకృష్ణారెడ్డి, వేముల నాగేశ్వరరావు, నేలవెల్లి రామారావు, సంపసాల వరదరాజు, మహేష్, నరేష్, లగడపాటి మధు పాల్గొన్నారు.

లక్ష్యం దాటిన కు.ని ఆపరేషన్లు

కారేపల్లి, జనవరి 4: ప్రాథమిక ఆర్యోగ కేంద్రంలో గురువారం 16 మందికి కుటుంబ నియంత్రణ అపరేషన్లు నిర్వహించారు. దీంతో ఆరోగ్య కేంద్రంలో ఆరు నెలల వ్యవధిలో రికార్డుస్థాయిలో కు.ని అపరేషన్లు చేసినట్లు వైద్యులు తెలిపారు. ఇప్పటికి 116 మందికి అపరేషన్లు చేశామని జిల్లా వైద్యులు డాక్టర్ హరినాద్, స్థానిక వైద్యులు డాక్టర్ హనుమంత్‌రావు, డాక్టర్ చందనతెలిపారు. రానున్న రోజుల్లో మరిన్ని అపరేషన్లు చేసి జిల్లాలోనే మొదటి స్థానంలో నిలిచేందకు ప్రయతం చేస్తామని తెలిపారు. నూరుశాతం అపరేషన్లు విజయవంతంగా జరిగినందకు సిబ్బంది అభినందించారు.ఈకార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

అల్పాహారానికి దాతల వితరణ

ఏన్కూరు, జనవరి 4: మండల పరిధిలోని తిమ్మారావుపేట హైస్కూల్లో పదోతరగతి విద్యార్థుల అల్పాహారానికి పలువురు దాతలు వితరణగా నగదు అందజేశారు. ఏడీ కె.చంద్రయ్య, వీరబాబు, ఉంగరాల వెంకటేశ్వర్లు ఆర్థికసాయం చేశారు.

సారా తయారీదారులకు రూ. 20వేల జరిమానా

కారేపల్లి, జనవరి 4: మండలం పరిధిలోని సూర్యతండాకు చెందిన గుగలోత్ గీత నాటు సారాతయారు చేస్తుండగా గురువారం ఎక్సైజ్ సిబ్బంది పట్టుకున్నారు. ఆమెకు రూ.20 వేల జరిమాన విధించిన్నట్లు ఎక్సైజ్ ఎస్ఐ బాబు తెలిపారు. గుగులోత్ గీత గతంలో నాటు సారా తయారుచేసి విక్రయిస్తుండగా పట్టుకొని తాహసీల్దార్ శ్రీనివాస్‌రావు వద్ద పలు మార్లు బైండవర్ కేసులు నమోదు చేసిన ఆమెలో మార్పురాలేదన్నారు. గురువారం ఆమెకు రూ.20వేలు జరిమానా విధించామన్నారు.

డబుల్ ట్రబుల్..!



మధ్యలో నిలిచిపోయిన డబుల్ బెడ్‌రూం నిర్మాణాలు

(ఆంధ్రజ్యోతి ప్రతినిధి - ఖమ్మం)

ఉమ్మడి జిల్లాలో అన్నిచోట్ల డబుల్‌బెడ్‌రూం ఇళ్లనిర్మాణం శరవేగంగా జరుగుతుండగా మధిర నియోజకవర్గంలో మాత్రం నత్తనడకన సాగుతోంది. నిధులు అందుబాటులో ఉన్నా చెల్లింపుల్లో జాప్యం కారణంగా పనులు ముందుకు సాగడంలేదు. అక్కడ పర్యవేక్షించే ఇంజనీరింగ్ అధికారి చెల్లింపుల్లో జాప్యం చేస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. వాస్తవానికి డబుల్ బెడ్‌రూం ఇళ్లనిర్మాణానికి జిల్లాలో నిధులు పుష్కలంగానే ఉన్నాయి. సుమారు రూ.69కోట్ల వ్యయంతో మొదటి విడతలో 3,600, రెండో విడతలో 5వేల ఇళ్లనిర్మాణం జిల్లాలో చేపట్టారు. మధిర నియోజకవర్గంలో 1,000ఇళ్లకు గాను 700ఇళ్లనిర్మాణం మొదలైంది. వాటిల్లో చాలా వరకు స్లాబ్ వరకు వచ్చాయి. మిగిలిన ఇళ్లకు స్థలాల సమస్య ఉంది. ఇందులో కూడా కొన్ని ప్రారంభమయ్యాయి. అయితే సంబంధిత ఇళ్లనిర్మాణానికి చెల్లింపుల్లో జాప్యం జరుగుతున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి.

పర్యవేక్షక అధికారి నిర్లక్ష్యంతో నిలిచిన నిర్మాణాలు..

మధిర నియోజకవర్గంలో ఇళ్ల నిర్మిస్తున్న సంస్థలకు సుమారు రూ.5కోట్లకుపైగా చెల్లింపులు జరగాల్సి ఉంది. నిర్మాణాలకు సంబంధించి అన్నీ ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేసినా ఆఫ్‌లైన్‌లో చెల్లింపులు చేస్తామని ఇంజనీరింగ్ అధికారులు చెబుతుండటం, నిధులు అకౌంట్‌లోకి వచ్చినా చెల్లింపులు చేయకుండా జాప్యం చేస్తుండటంతో అక్కడ పనులన్నీ ఆగిపోయాయి. మొదటి దశ ఇళ్లనిర్మాణం ఏప్రిల్‌లో ప్రారంభమైంది. ఆరు నెలల్లో పూర్తికావాల్సి ఉంది. రెండోదశ ఇళ్లనిర్మాణం కూడా ఈ ఫిబ్రవరికి పూర్తికావాలి. అయితే రెండు విడతలుగా చేపట్టిన ఇళ్లనిర్మాణంలో వర్షాల కారణంగా కొంత జాప్యం జరిగినా అక్టోబర్ వరకు కొంత పనులు వేగంగా జరిగాయి. ఆ తరువాత బిల్లులు చెల్లించకుండా జాప్యం చేస్తుండటంతో కాంట్రాక్టర్లు పనులు నిలిపివేశారు. గడిచిన మూడు నెలలుగా మధిర నియోజకవర్గంలో డబుల్ బెడ్‌రూం ఇళ్లనిర్మాణం నత్తనడకన సాగుతోంది. ఇక్కడ ఇళ్లనిర్మాణాన్ని పరిశీలిస్తున్న ఒక ఇంజనీరింగ్ అధికారి తమ కుమారుడి చేత జిల్లాలో మరోచోట డబుల్ బెడ్‌రూం ఇళ్ల నిర్మాణం చేపట్టి అక్కడ మాత్రం పనుల కంటే ముందే నిధుల చెల్లింపులు చేస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. పనులు జరుగుతున్న చోట మాత్రం చెల్లింపుల్లో జాప్యం చేస్తూ ఇబ్బందులకు గురిచేస్తున్నారని, ఈ విషయమై ఇప్పటికే ఉన్నతస్థాయి అధికారులకు ఫిర్యాదు చేసినట్టు సమాచారం. పైస్థాయి నుంచి ఫోన్లు చేస్తే పనుల్లో నాణ్యత లేదంటూ సమాధానం దాటవేస్తున్నారని, క్వాలిటీ కంట్రోల్ అధికారులను పంపమంటే పంపించడం లేదన్న ఆరోపణలు కూడా ఉన్నాయి. ఇక సదరు అధికారి తమ కుమారుడికి ద్విచక్రవాహనాల షోరూం పెట్టించి కాంట్రాక్టర్ల చేత బైక్‌లు కూడా కొనుగోలు చేయించినట్టు ఆరోపణలు వస్తున్నాయి. బిల్లుల చెల్లింపుల్లో పర్సంటేజీల విషయంలో కూడా అందరి కంటే కాస్త ఎక్కువగానే గుంజుతున్నట్లు తెలిసింది.

ప్రభుత్వ ఆదేశాలు బేఖాతరు..

డబుల్ బెడ్‌రూం ఇళ్ల విషయంలో ఎవరు ఎలాంటి అవినీతికి పాల్పడకూడదని ఆదేశాలున్నా ఇక్కడ మాత్రం అడిగినంత ఇస్తేనే బిల్లు కదిలే పరిస్థితి నెలకొంది. మధిర నియోజకవర్గం మొత్తం మీదు సుమారు రూ.5కోట్లకు పైగా చెల్లింపులు నిలిచిపోయాయి. కాంట్రాక్టర్లు పెట్టిన పెట్టుబడులకు బిల్లులు రాకపోవడంతో పనులు నిలిపివేశారు. దాంతో నిర్మాణం పూర్తయ్యి గృహప్రవేశాలు జరగాల్సి ఇళ్లు ఇంకా స్లాబు దశలోనే దర్శనమిస్తున్నాయి. జిల్లాలో ఇతర నియోజకవర్గాల్లో వేగంగా జరుగుతున్నా ఇక్కడ మాత్రం పనులు నత్తనడకన సాగుతున్నాయి. ఇక్కడ బిల్లుల చెల్లింపులో జాప్యం జరుగుతుండటంతో కొందరు కాంట్రాక్టర్లు ఇతర జిల్లాల్లో ఇళ్లనిర్మాణానికి మొగ్గు చూపుతున్నారు. ఇప్పటికైనా అధికారులు బిల్లుల చెల్లింపుల విషయంలో చర్యలు తీసుకోవాలని పలువురు కాంట్రాక్టర్లు సూచిస్తున్నారు. జిల్లాలో ఇతర చోట్లకూడా 'డబుల్ బెడ్‌రూం' నిర్మాణాలు చేపట్టిన సంస్థలకు బకాయిలు వెంటనే చెల్లిస్తేనే ప్రభుత్వ లక్ష్యం నెరవేరే అవకాశముందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

ఆర్‌డబ్ల్యూఎస్‌లో ఉద్యోగోన్నతుల పండుగ

- 21మంది ఏఈలకు డీఈలుగా పదోన్నతులు
- ముగ్గురు డీఈలకు బదిలీ
- ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం

ఖమ్మం కలెక్టరేట్, జనవరి4: గ్రామీణ తాగునీటిసరఫరా (ఆర్‌డబ్ల్యూఎస్)శాఖలో ఉద్యోగులకు సంక్రాంతి పండుగకు ముందే వచ్చింది. ప్రభుత్వం 21ఏఈలకు డీఈలుగా పదోన్నతులు కల్పించింది. వారందరికీ పోస్టింగులను కూడా కల్పిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. నేడో రేపో వారు విధుల్లో చేరే అవకాశం ఉంది. వీరితో పాటు జిల్లాలో పనిచేస్తున్న ముగ్గురు డీఈలను కూడా బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.

పదోన్నతులు పొందిన ఏఈలు వీరే

పేరు	ప్రస్తుత స్థానం	డీఈగా పోస్టింగుస్థానం
టి. బాబు	తల్లాడ మండలం	కరీంనగర్
టి స్వరూపరాణి	వైరా	సత్తుపల్లి
పి అభిషేక్	సత్తుపల్లి	డోర్నకల్
పి శైలజ	ఖమ్మం	ఖమ్మం
ఏ కళ్యాణ్	ఖమ్మం	కరీంనగర్
పి.శ్రీనివాసరావు	ఎర్రుపాలెం	భద్రాచలం
బి .పద్మావతి	ఖమ్మం	ఇల్లెందు
ఎం.రవి	మణుగూరు	నిర్మల్
కె.వెంకటసాయిరాం	మధిర	ధర్మపురి
ఎస్‌డి.సలీం	అశ్వారావుపేట	సిరిసిల్ల
టి.రమేష్	భద్రాచలం	కాటారం
గ్రిడ్ ఇంజనీర్స్		
ఎ.రామారావు	ఇల్లెందు	భైంసా
ఎం.మురళీకృష్ణ	ఖమ్మం	ఖమ్మం
పి.ఏసోబు	మణుగూరు	భద్రాచలం
ఈ.మురళి	ఖమ్మం	ధర్మపురి
కెటిఎన్ ప్రశాంత్	పాల్వంచ	మహబూబాబాద్
పి.మహేందర్	కల్లూరు	మణుగూరు
జి.వీరభద్ర బ్రహ్మదేవ్	భద్రాచలం	మణుగూరు
బి.ఎస్‌ఆర్‌కె.సత్యసాయి	ఖమ్మం	పాల్వంచ
బదిలీ అయిన డీఈలు		
డి.పుష్పలత	ఖమ్మం	ఆర్‌డబ్ల్యుఎస్‌సర్కిల్ ఖమ్మం
ఎ.రవికుమార్	ఖమ్మం	వరంగల్
టి.అర్జున్‌రావు	కొత్తగూడెం	క్యూసీ కొత్తగూడెం

'కలప పట్టు.. కాసులు కొట్టు' పై డీఎఫ్‌వో ఆరా

(ఆంధ్రజ్యోతి-ఖమ్మం)

జిల్లా నుంచి కలప అక్రమ రవాణ యథేచ్ఛగా సాగుతున్న విషయంపై అటవీశాఖలో స్మగ్లర్లకు కొమ్ముకాస్తున్న సిబ్బంది ఎవరు అన్న విషయాలపై జిల్లా అటవీశాఖ అధికారి హిరామత్ ఆరా తీశారు. సంపాదనే ధ్యేయంగా కొందరు అక్రమార్కులు అడవులపై పడి వృక్ష సంపదను తెగనరుకుతుంటే కాసుల కక్కుర్తితో కలప అక్రమ రవాణాకు కొందరు అటవీశాఖ సిబ్బంది సహకరిస్తున్నారంటూ 'ఆంధ్రజ్యోతి'లో 'కలప పట్టు .. కాసులు కొట్టు' శీర్షికన కథనం ప్రచురితమైన విషయం విదితమే. దానికి స్పందించిన ఆయన రాత్రి, పగలు తేడా లేకుండా సాగుతున్న ఈ దందాను అడ్డుకోవాల్సిన సదరు శాఖ సిబ్బంది పెద్దసార్‌ల పేర్లు చెప్పి వసూళ్లకు పాల్పడుతున్న వారు ఎవరనే విషయాలపై వివరణ ఇవ్వాలని, ఆ ప్రాంతంలో నిఘా పటిష్ఠం చేయాలని రేంజర్ ప్రసాద్‌కు ఆదేశాలు జారీచేశారు. విషయం ఉన్నతాధికారుల వరకు చేరడంతో కలపను అక్రమంగా తరలిస్తున్న లారీల నుంచి నగదు వసూలు చేస్తోన్న అటవీశాఖ సిబ్బంది గుండెల్లో భయం పట్టుకుంది. దాంతో ప్రతిరోజూ ఎన్టీఆర్ సర్కిల్ ప్రాంతంలో తిష్టవేసే సదరు సిబ్బంది గురువారం మాత్రం కనీసం అటువైపు తిరిగిచూడకపోవడం గమనార్హం.

నేడు కాంగ్రెస్‌లో చేరనున్న మాజీ ఎమ్మెల్సీ పోట్ల

ఖమ్మంటౌన్ జనవరి 4: జిల్లాకు చెందిన మాజీ ఎమ్మెల్సీ పోట్ల నాగేశ్వరరావు ఢిల్లీలో కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు రాహుల్‌గాంధీ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరనున్నారు. శుక్రవారం రాజ్యసభ సభ్యురాలు రేణుకాచౌదరి ఆధ్వర్యంలో కాంగ్రెస్‌లో చేరేందుకు పోట్ల గురువారం ఢిల్లీ వెళ్లారు. ఆయనతోపాటు వైరా నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్ రాందాస్‌నాయక్, పలువురు సర్పంచ్‌లు, మాజీ ఎంపీటీసీలు కాంగ్రెస్‌లో చేరనున్నారు. కార్యక్రమానికి కాంగ్రెస్‌నేత రేవంత్‌రెడ్డి హాజరుకానున్నారు.

నో పాలి'ట్రిక్స్'

ఖమ్మంసంక్షేమవిభాగం, జనవరి 4: 'ఎక్కడ పోగొట్టుకున్నారో.. అక్కడే వెతుక్కోవాలని' జిల్లా కలెక్టర్ అధికారులకు సూచించారు. పోయినచోటే ప్రతిష్ట నిలుపుకోవాలని ఎస్సీ కార్పొరేషన్ అధికారులకు మార్గదర్శనం చేశారు. గడిజిన మూడేళ్లలో జిల్లా వ్యాప్తంగా చేపట్టిన ఎస్సీ రుణాల పంపిణీలో పలు ఆరోపణలు వెలువడ్డాయి. ఈ వ్యవహారంలో పలువురు అధికారులు కోర్టుమెట్లు కూడా ఎక్కాల్సి వచ్చింది. ఈ క్రమంలో కోర్టు దిక్కరణ కేసులు నమోదు కావటంతో జిల్లా ప్రతిష్ఠ సైతం మసగబారింది. 2015-16లో రాష్ట్ర వ్యాప్తంగా ఎస్సీ కార్పొరేషన్ రుణాల మంజూరు కోసం విడుదల చేసిన నోటిఫికేషన్ ముగిసే సమయానికి కూడా ఖమ్మం కార్పొరేషన్ అధికారులు కనీసం జాబితాలను ఇవ్వలేక పోయారు. దీంతో వివాదం తలెత్తింది. గడువు లోపు దరఖాస్తు చేసినా తమకు ఎందుకు రుణం ఇవ్వటం లేదని 65మంది కోర్టును ఆశ్రయించారు. దీంతో రెండు సంవత్సరాలు పాటు లబ్ధిదారులు కోర్టుల చుట్టూ తిరిగారు. 2016-17లో 158మంది లబ్ధిదారుల ఎంపికలో అనేక వివాదాలు జరిగాయి. దాంతో జిల్లాలో రుణాల పంపిణీ ఎస్సీ కార్పొరేషన్‌కు పెద్ద సవాల్‌గా మారింది. ఈ వ్యవహారంలో జిల్లా నుంచి ఓ అధికారిని హైదరాబాద్‌కు బదిలీ చేశారు.

ఇద్దరు ఐఏఎస్‌లతో 134మంది లబ్ధిదారుల ఎంపిక

ఖమ్మం కార్పొరేషన్‌లో వివాదరహితంగా 2017-18రుణాలను ఇవ్వాలని కలెక్టర్ లోకేష్‌కుమార్ ఎస్సీ కార్పొరేషన్ ఈడీ సత్యనారాయణకు ఆదేశించారు. ఎటువంటి రాజకీయ పైరవీలకు తావులేకుండా దళితులకు రుణాలను ఇవ్వాలని కార్యచరణ చేశారు. ఇందుకు ఖమ్మం కార్పొరేషన్ కమిషనర్ సందీప్‌కుమార్‌ఝాతో పాటుగా జిల్లాలో శిక్షణ పొందుతున్న ఐఏఎస్ అధికారి హన్మంత్ కుడింబాను పరిశీలనకు పంపారు. మొత్తం 50డివిజన్లలో డ్రా ద్వారా లబ్ధిదారుల ఎంపిక జరగాలని ఆదేశించారు. దీంతో గత రెండు రోజులుగా 24డివిజన్లలో డ్రా విధానంలో లబ్ధిదారులను ఎంపిక చేశారు. దరఖాస్తులు చేసిన ప్రతి లబ్ధిదారుడికి ఫోన్‌లో డ్రా తేదీని తెలియజేశారు. డ్రా కేంద్రాల వద్ద దరఖాస్తులు చేసిన వారి జాబితాలను ప్రదర్శనకు ఉంచుతున్నారు. జాబితాలో ఉన్న ప్రతి పేరుకు ఒక టోకెన్ అందజేస్తున్నారు. వీడియో రికార్డింగ్ చేస్తూ మైక్‌లో డ్రాలో వచ్చిన లబ్ధిదారుడి పేరుని చదివి నిబంధనల మేరకు లబ్ధిదారుల ఎంపిక చేస్తున్నారు. మిగిలిన 26డివిజన్లను రెండు రోజుల్లో పూర్తిచేసి లబ్ధిదారుల జాబితా అనంతరం వారికి కాన్సెంట్ లేకుండా రుణాలను మంజూరు చేసి యూనిట్లు ఖచ్చితంగా అమలు జరిగేలా చూసేందుకు గత మూడు రోజులుగా ఇద్దరు ఐఏఎస్‌లతో పాటు ఖమ్మం ఎస్సీ కార్పొరేషన్ అధికారులు బాధ్యతలు నిర్వహిస్తున్నారు.

శిక్షణా కలెక్టర్ పర్యవేక్షణలో.. సత్యనారాయణశర్మ, ఈడీ

కలెక్టర్ లోకేష్‌కుమార్ ఇచ్చిన మార్గదర్శకాల మేరకు నగర కమిషనర్ సందీప్‌కుమార్ ఝా, శిక్షణ కలెక్టర్ హన్మంత్‌కుడింబా పర్యవేక్షణలో డ్రా పారదర్శకంగా నిర్వహిస్తున్నాం. దరఖాస్తులు చేసిన వారికి సమాచారం అందజేసి డ్రా కేంద్ర వద్ద వారికి టోకేన్లు ఇచ్చి వీడియో చిత్రీకరణతో డివిజన్లు వారీగా లబ్ధిదారుల ఎంపిక జరుగుతోంది.

ఒకటికి మూడు

చిత్రంలో కనిపిస్తున్న వాటిని తెలుగు, ఇంగ్లీష్, హిందీ భాషల్లో ఏమంటారంటే..!

1.బఠానీ

2. PEAS

3. मटर



జంబ్లింగ్ వర్డ్స్

ఈ కింది పదాలను సరిచేయండి

1. hoscol ▶..............
2. mptele ▶..............
3. lyeolw ▶..............
4. inbraow ▶..............
5. lihodya ▶..............

పద్యం

మిరపగింజచూడ మీద నల్లగనుండు
కొరికిచూడ లోనజూరుకు మనును
సజ్జనులగువారి సారమిట్లుండురా!
విశ్వదాభిరామ వినురవేమ.

భావం : మిరపకాయ నల్లగా ఉన్నా కొరికితే ఎంత కారంగా ఉంటుందో సజ్జనుల ప్రభావం అలాగే ఉంటుంది. దుర్జనులను మార్చే శక్తి వారికి ఉంటుంది.



ఒరటిల్వే ఎజేహోంగ వానే... దక్షిణాఫ్రికాకు చెందిన ఈ బుడతడి వయసు ఐదేళ్లు. ఇతను ప్రపంచంలోనే అతి చిన్న క్లబ్ డీజేగా చరిత్ర సృష్టించాడు. ఏదో పేరుకు కాదు, అతని బుజ్జి చేతుల్లో డీజే చరిత్రలోని పలు రికార్డులు బద్దలవుతున్నాయి.

డీజే బుడతడు!

ఒరటిల్వే(డీజేఆర్చ్‌జూనియర్)ప్రపంచంలోనే అతి చిన్న వయస్సు డీజేగా గుర్తింపు పొందాడు అతనికి చిన్నతనంలో అతని తండ్రి ఆడుకోవటానికి ఐపాడ్ మిని ఇచ్చాడు. అందులో ఉన్న డీజే యాప్‌లతో ఆడుకోవటం ప్రారంభించాడు. క్రమంక్రమంగా అతనికి డీజే నైపుణ్యాలు అలా చిన్నతనంలోనే అలవాటయ్యాయి. ఆ తరువాత క్లబ్‌ల్లో నేరుగా వేదికలపైనే డీజేను ప్రాక్టీసు చేయటం ప్రారంభించాడు. అలా మూడేళ్ల వయసులోనే పోటీల్లో పాల్గొని పలు బహుమతులు సాధించాడు. అతనికి ప్రేక్షకుల గుంపులు ముందు డీజే ప్రదర్శన చేయటం అంటే చాలా ఇష్టం. కేవలం డీజేగా మాత్రమే కాదు తనదైన స్టైల్స్‌తోనూ ప్రేక్షకులను ఉర్రూతలూగిస్తాడు. జొహన్నెస్‌బర్గ్ లోని ఓ బార్‌లో గంటసేపు డీజేగా ప్రదర్శన కొనసాగించి ప్రపంచంలోనే అతి చిన్న వయస్సు డీజేగా ఘనతను సాధించాడు. ఇంతకు ముందు ఈ రికార్డు జపాన్ బాలుడు ఆరేళ్ల బాలుడు త్సుకి మొరిటా పేరు మీద ఉంది. ఒరటిల్వే తండ్రి అతని గొప్పతనానికి మురిసిపోతున్నాడు.





సూక్తి



అద్దమే నా మంచి మిత్రుడు. ఎందుకంటే నేను ఏడ్చినప్పుడు అది తిరిగి నవ్వదు కనుక!!


- చార్లీ చాప్లిన్

చుక్కలు కలపండి





బొమ్మ గీయండి



నోరు తిరుగుతోందా?

I Have got a date at a quarter to eight, i will see you at the gate, so don't be late.



పొడుపు కథ

దాస్తే పిడికిలిలో దాగుతుంది....
తీస్తే ఇల్లంతా జారుతుంది.

సామెత

అందరికీ
శకునం చెప్పే
బల్లి తాను
పోయి కుడితిలో
పడ్డట్టు!

అవునా?

నాలుకపై సుమారు 9వేల రుచి గ్రంథులుంటాయి.


జవాబులు

జంబ్లింగ్‌వర్డ్స్:1. school 2. temple 3. yellow 4. rainbow 5. holiday పొడుపుకథ : దీపం వెలుగు జనరల్ నాలెడ్జ్ : న్యూయార్క్, నీడను గుర్తించండి:4

జనరల్ నాలెడ్జ్

ఐక్యరాజ్యసమితి ప్రధాన కేంద్ర ఎక్కడ ఉంది?

నీడను గుర్తించండి



పేదలకు సేవ చేయాలన్నదే లక్ష్యం


బాధ్యతలు స్వీకరిస్తున్న సబ్‌కలెక్టర్ పమెలా సత్పథి

- **విద్య, వైద్యం, స్త్రీ శిశు సంక్షేమానికి అధిక ప్రాధాన్యం**
- **నా బాధ్యతలను నూరుశాతం నిర్వహించేందుకు కృషి**
- **రామాలయంలో ప్రత్యేక పూజలు**
- **బాధ్యతలు చేపట్టిన సబ్‌కలెక్టర్ పమెలా సత్పథి**

భద్రాచలం, జనవరి 4: 'మాది ఒడిశాలోని కోరాపుట్ జిల్లా మల్కనగిరి ప్రాంతం. భద్రాచలం ఏజెన్సీ ప్రాంత పరిస్థితులకు దగ్గరగా ఉండే ప్రాంతం. భద్రాచలంలో తొలి పోస్టింగ్ రావడం సంతోషంగా ఉంది..' అని గురువారం భద్రాచలం సబ్ కలెక్టరుగా బాధ్యతలు చేపట్టిన పమెలా సత్పథి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆమె విలేకరులతో మాట్లాడుతూ తొలినుంచి మా కుటుంబం ఏజెన్సీ ప్రాంతం. పేదల సమస్యలపై అవగాహన ఉంది. వారికి సేవ చేయాలంటే సివిల్ సర్వెంటుగానే సాధ్యమని భావించి సివిల్ సర్వీసెస్ రాసి ఐఏఎస్‌కు ఎంపికయ్యానన్నారు. విద్య, వైద్యం, స్త్రీ శిశు సంక్షేమానికి అధిక ప్రాధాన్యం ఇస్తానన్నారు. ప్రభుత్వ అధికారిగా నా బాధ్యతలను నూరుశాతం నిర్వహించేందుకు అంకితభావంతో కృషి చేస్తానని సబ్‌కలెక్టరు ఆమె పేర్కొన్నారు.

ఆర్డీవో నుంచి బాధ్యతల స్వీకరణ

భద్రాచలం ఆర్డీవో బి.శివనారాయణరెడ్డి నుంచి సబ్‌కలెక్టరు పమెలా సత్పథి గురువారం సాయంత్రం బాధ్యతలు స్వీకరించారు. ఈ సమయంలో ఆర్డీవో భద్రాచలం రెవెన్యూ డివిజన్ పరిధిలో మండలాలు, గ్రామాలు, అటవీ విస్తీర్ణం తదితరాలను వివరిం చారు. అంతకుముందు సబ్‌కలెక్టరు కార్యాల యానికి చేరుకున్న ఆమెకు ఆర్డీవో శివ నారాయణరెడ్డి, తహసీల్దారు పీవీ రామకృష్ణ, సిబ్బంది అభినందనలు తెలిపారు. అలాగే భద్రాచలం ఐటీడీఏ ఏపీవో జనరల్ భీమ్‌రావు, ఎంపీడీవో రమాదేవి, మేజరు పంచాయతీ కార్యదర్శి సీహెచ్ శ్రీనివాసరావు మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

పేరు: పమెలా సత్పథి
స్వస్థలం: సునబేడా, కోరాపుట్ జిల్లా, ఒడిశా
విద్యార్హత: బీఈ కంప్యూటర్స్
వృత్తి అనుభవం: సీఎస్ఐఆర్‌లో సైంటిస్టుగా, ఇన్ఫోసిస్‌లో సాఫ్ట్‌వేర్ ఇంజనీరుగా
ఐఏఎస్ బ్యాచ్: 2014 బ్యాచ్ 51వ ర్యాంకు
శిక్షణ: అసిస్టెంటు కలెక్టరుగా రంగారెడ్డి జిల్లా కలెక్టరు రఘునందనరావు వద్ద
తొలి పోస్టింగ్: భద్రాచలం సబ్‌కలెక్టరుగా బాధ్యతలు
తల్లిదండ్రులు: డిఫెన్స్ రీసెర్స్ అండ్ వెవలప్‌మెంటు ఆర్గనైజేషన్ ఆఫీసర్ ఆర్కే సత్పథి - ప్రబామై ఆచార్య
భర్త: డా.దీపాంకర్, ఆర్థోపెడిక్ సర్జన్, ఒడిశా ప్రభుత్వ వైద్యాధికారి
లక్ష్యం: పేదలకు అంకితభావంతో సేవ చేయడం


వేద ఆశీర్వచనం పలుకుతున్న అర్చకుడు

రామాలయంలో ప్రత్యేక పూజలు

సబ్‌కలెక్టరుగా బాధ్యతలు చేపట్టేందుకు వచ్చిన పమెలా సత్పథి ముందుగా భద్రాద్రి రామయ్యను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా దేవస్థానం అధికారులు ఆమెకు సంప్రదాయబద్ధంగా స్వాగతం పలికారు. ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం సబ్‌కలెక్టరుకు దేవస్థానం వైదిక సిబ్బంది వేదఆశీర్వచనం చేశారు. రామాలయ ప్రధాన అర్చకులు ఆలయ ప్రాశస్త్యాన్ని వివరించారు.



కాంగ్రెస్‌లో పలువురి చేరిక

ఖమ్మం అర్బన్, జనవరి4: నగరంలోని పలు పార్టీలకు చెందిన ముస్లిం నాయకులు, కార్యకర్తలు గురువారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. డీసీసీ మైనార్టీ సెల్ నాయకులు తాజుద్దీన్, ఫజల్ నేతృత్వంలో కాంగ్రెస్‌లో చేరిన వీరికి డీసీసీ అధ్యక్షుడు అయిత సత్యం కాంగ్రెస్ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి మైనార్టీ సెల్ కృషి చేయాలని సూచించారు.

ఏబీఎన్-ఆంధ్రజ్యోతి స్ఫూర్తితో

మోదుగు ఆకుల్లో అయ్యప్పస్వాముల సద్ది

ఆధ్యాత్మికం

బోనకల్, జనవరి 4: ‘ఏబీఎన్-ఆంధ్రజ్యోతి’ స్ఫూర్తితో బోనకల్ మండలం బ్రహ్మణపల్లి గ్రామం లో అయ్యప్ప దీక్షాపరులు ప్లాస్టిక్ వస్తువులను వాడమంటూ ప్రతిజ్ఞ చేశారు. గ్రామంలో జరిగిన పడి పూజలో కూడ స్వచ్ఛ శబరిమల కోసం తాము ముందుంటామని గురుస్వామి రావుట్ల సత్యనారాయణ చారి స్వాములందరిని చైతన్య పరిచారు.ఇందులో భాగంగా సద్ది చేసేందుకు గాను ప్లాస్టిక్ వస్తువులు లేకుండా స్వాములందరూ మోదుగు ఆకుల్లో భోజ నం చేశారు. తాగడానికి కూడా స్టీల్‌గ్లాసులను వాడా రు. తమ వంతుగా ప్లాస్టిక్ నిషేధానికి కట్టుబడి ఉం టామని అందరూ స్పష్టంచేశారు.



మోదుగు ఆకులలో సద్దిచేస్తున్న స్వాములు

‘ఎత్తిపోతల’తో భూములు సస్యశ్యామలం

వందనంలో భట్టిదంపతులకు ఘన సన్మానం



భట్టి దంపతులను గజమాలతో సత్కరిస్తున్న దృశ్యం

చింతకాని, జనవరి 4: నిత్యం కక్షలు కార్పణ్యాలతో కర్తపుటేరులు పారే గ్రామాలలో ఎత్తిపోతల పథకం నిర్మించి బీడు భూముల ను సాగులోకి తీసుకువచ్చి పచ్చని పంటలు పండిస్తున్నట్లు టీపీసీ వర్కింగ్ ప్రెసిడెంట్,స్థానిక ఎమ్మెల్యే మల్లు భట్టివిక్రమార్క తెలిపా రు. చింతకాని మండలం వందనం గ్రామంలో వందనం, కొదుమూరు గ్రామాలకు లిఫ్ట నిర్మాణం చేసి పంట పొలాలకు సాగు నీరు అం దిస్తున్న సందర్భంగా గురువారం వందనం గ్రామంలో గ్రామస్తులు, అఖిలపక్ష పార్టీలు,లిఫ్ట ఇరిగేషన్ కమిటీ సభ్యులు భట్టిదంపతులకు ఘన సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తను శాసనసభ్యుడిగా గెలిపిస్తే వందనం,కొదుమూరు గ్రామాలకు లిఫ్ట నిర్మాణం చేసి పొలాలకు సాగు నీరు అందిస్తామని హామీఇచ్చానని అది నెరవేరిందన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీ సీ సభ్యురాలు కూరపాటి తిరీషా, నాయకులు పెంట్యాల అప్పారావు, పాశం సంజీవరెడ్డి, అవుల ఐతంరాజు, ఆవుల లక్ష్మికాంతరెడ్డి, షేక్ మెహిన్, ఉద్దండ్ సాహెబ్ తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ 15వ డివిజన్ అధ్యక్షుడిగా నాగార్జునపు శ్రీను

ఖమ్మం మామిళ్ల గూడెం, జనవరి4: టీడీపీ 15వ డివిజన్ అధ్యక్షుడిగా నాగార్జునపు శ్రీను ఎన్నికయ్యారు. గురువారం పార్టీ కన్వీనర్ కూరపాటి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో నిర్వహించిన సంస్థాగత ఎన్నికల్లో ఆయనను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా నాగార్జునపు శ్రీను, ప్రధాన కార్యదర్శిగా పి బ్రహ్మయ్య, చౌదరిలను ఎన్నుకున్నారు. వీరితో పాటు 12వ డివిజన్ అధ్యక్ష కార్యదర్శులుగా శీలం ఏడుకొండలు, మున్నంగి కోటేశ్వరరావు, 13వ డివిజన్ అధ్యక్షునిగా మందడపు వీరభద్రారెడ్డి, బుంజులూరి వెంకటేశ్వరరావు ఏక్రగీవంగా ఎన్నికయ్యారు. నూతన అధ్యక్ష కార్యదర్శులకు నియామకపు పత్రాలను కన్వీనర్ కూరపాటి వెంకటేశ్వర్లు అందచేశారు. ఈ కార్యక్రమంలో ఏలూరి శ్రీనివాసరావు, గొడ్డేటి మాధవరావు, శీలం దుర్గారావు,. సజ్జానాగరాజు, అబ్రపూడి జనార్ధన్, యం శేషు, డి నాగేశ్వరరావు, రజాక్, శ్రీరంగం వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



నియామకపు పత్రాలను అందజేస్తున్న కూరపాటి వెంకటేశ్వర్లు

కాంగ్రెస్‌లోకి వైరా టీడీపీ ఇన్‌చార్జ్ రాందాస్‌నాయక్?

వైరా, జనవరి 4: వైరా అసెంబ్లీ(ఎస్టీ) నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్ మాలోతు రాందాస్ నాయక్‌చూపు కాంగ్రెస్‌వైపు మళ్లిందనే ప్రచారం సాగుతోంది. గురువారం చోటుచేసుకున్న పరిణామాలు ఇందుకు ఊతమిస్తున్నాయి. గతంలో తనకున్న సత్సంబంధాలతో రాందాస్‌నాయక్ హైదరాబాద్‌లో రేవంత్‌రెడ్డిని కలిశారని విశ్వసనీయవర్గాల సమాచారం. అవసరమైతే జిల్లాకు చెందిన పోట్ల నాగేశ్వరరావుతో కలిసి గురువారంరాత్రి ఢిల్లీకి వెళ్లి రేణుకాచౌదరి ద్వారా ఏఐసీసీ అధ్యక్షుడు రాహుల్‌గాంధీని కలిసే అవకాశముందని కూడా తెలిసింది. రేవంత్‌రెడ్డి టీడీపీని వీడి కాంగ్రెస్‌లో చేరిన నాటినుంచే రాందాస్‌నాయక్ తన రాజకీయ భవితవ్యంపై మథనపడుతున్నారు. 2009, 2014ఎన్నికల్లో టీడీపీ టికెట్‌ఆశించి భంగపడ్డారు. రేవంత్‌రెడ్డి టీడీపీలో ఉన్నంతకాలం తన భవిష్యత్‌కు ఇబ్బంది లేదని భావించిన రాందాస్‌నాయక్.. ఆయన పార్టీవీడటంతో టీడీపీలో కొనసాగటంపై తర్జనభర్జన పడుతున్నారు. ఎన్నోఏళ్లనుంచి పోట్లతో ఉన్న సాన్నిహిత్యంతో ఇటీవల కొన్నిసార్లు ఖమ్మం లో ఆయన్ను రాందాస్ కలిశారనే ప్రచారమూ ఉంది. అప్పటినుంచి చర్చలు జరుగుతున్నాయని తెలిసింది. కాంగ్రెస్‌లో తనకు భవిష్యత్ కల్పిస్తారనే భరోసాను రేవంత్‌రెడ్డి, రేణుకాచౌదరి, పోట్లపై ఉంచుతున్నారని వినికిడి. గురువారం రేవంత్‌రెడ్డినుంచి పిలుపురావటంతో రాందాస్‌నాయక్ హుటాహుటిన హైదరాబాద్ వెళ్లారు. ఈ విషయమై రాందాస్‌నాయక్‌ను ‘ఆంధ్రజ్యోతి’ సంప్రదించగా.. కాంగ్రెస్‌లో చేరికపై ప్రస్తుతానికి ఎలాంటి ఆలోచనలేదన్నారు. అయితే, రాందాస్ వ్యవహారాన్ని టీడీపీ జిల్లా నాయకత్వం ఇప్పటికే పసిగట్టినట్లు సమాచారం.



రాందాస్‌నాయక్

హైదరాబాద్ హంటర్ బ్యాడ్మింటన్‌లో నగర క్రీడాకారిణి ప్రతిభ

ఖమ్మంస్పోర్ట్స్ జనవరి 4: హైదరాబదులో ఈనెల 2, 3 తేదీలలో జరిగిన హైదరాబాద్ హంటర్స్ బ్యాడ్మింటన్ టోర్నీలో నగర క్రీడాకారిణి, హార్వెస్ట్ పాఠశాలలో చదువుతున్న బి.ప్రశంస అండర్ - 13 బాలికల విభాగంలో సింగిల్స్‌లో కాంస్య పతకం, డబుల్స్‌లో రజత పతకం సాధించిది. పోటీలలో తెలంగాణ రాష్ట్రానికి చెందిన 64 మంది క్రీడాకారులు పాల్గొనగా ప్రశంస ప్రతిభ చూపి విజయం సాధించడం పట్ల జిల్లాలోని క్రీడాకారులు, బ్యాడ్మింటన్ అసోసియేషన్ బాధ్యులు అభినందించారు.

నేడు నగరంలో విద్యుత్ సరఫరా నిలిపివేత

ఖమ్మం కమాన్‌బజార్, జనవరి 4: నగరంలోని ప్రభుత్వ ఆసుపత్రి, ఎన్ఎస్‌టీ సబ్‌స్టేషన్ల పరిధిలో శుక్రవారం ఉదయం పదిగంటల నుంచి సాయంత్రం మూడుగంటల వరకు మరమ్మతుల కారణంగా విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఏడీఈ బాలాజీ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. కలక్టర్ కార్యాలయం రోడ్, ప్రభుత్వాసుపత్రి ప్రాంతం, జమ్మిబండ, నెహ్రూనగర్, వైరా రోడ్, బాలాజీనగర్, ఎన్నెస్టీ రోడ్డు, గట్టయ్య సెంటర్, రమణగుట్ట, సహకార నగర ప్రాంతాల ప్రజలు సహకరించాలని కోరారు.

విజేతలకు బహుమతులు అందజేత

ఖమ్మంసాంస్కృతికం, జనవరి 4: నగరంలోని 7, 10, 11 డివిజన్లలో గురువారం జరిగిన ముగ్గుల పోటీల విజేతలకు ఎమ్మెల్యే పువ్వాడ అజయ్ కుమార్, ఆయన సతీమణి పువ్వాడ వసంతలక్ష్మి బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలకు సంక్రాంతి సందర్భంగా పోటీలు నిర్వహించడం అభినందనీయమన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే అజయ్‌కుమార్

కోటి ఎకరాలకు సాగునీటికి తీసుకునే చర్యలేవి ?

ఎంపీ పొంగులేటి

ఖమ్మం టౌన్, జనవరి 4: తెలంగాణలో కోటి ఎకరాలకు సాగునీటిని అందించేందుకు కేంద్రం ఎలాంటి చర్యలు తీసుకుంటుందో తెలపాలని ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి గురువారం పార్లమెంటులో లిఖితపూర్వకంగా ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రాజెక్టులను నిర్మించి కోటి ఎకరాలకు నీరు అందించే విషయంలో నిధుల కోసం కేంద్రాన్ని సంప్రదించిందని, ఈ విషయంపై కేంద్రం తీసుకున్న చర్యలను వివరించాలని కోరారు. దీనికి సంబంధిత మంత్రి సమాధానమిస్తూ 2016 -17లో రాష్ట్రంలో ఆరు ప్రాజెక్టుల నిర్మాణానికి కేంద్రం రూ. 547.625 కోట్లు విడుదల చేసిందన్నారు. 2017-18కి శ్రీరామ్‌సాగర్ ప్రాజెక్టు - 2 నిర్మాణానికి రూ. 13.242 కోట్లు విడుదల చేసినట్టు తెలిపారు.

మందకృష్ణ అరెస్ట్ అక్రమం: టీడీపీ అధ్యక్షుడు తుళ్లూరి

ఖమ్మం మామిళ్లగూడెం, జనవరి4: ప్రజావ్యతిరేక విధానాలు అవలంభిస్తున్న రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించే లక్ష్యంతో ఉపవాస దీక్ష చేపట్టిన మంద కృష్ణమాదిగను అరెస్ట్ చేయడం హేయనీయమని టీడీపీ జిల్లా అధ్యక్షుడు తుళ్లూరి బ్రహ్మయ్య పేర్కొన్నారు. మందకృష్ణను చూసి టీఆర్ఎస్ ప్రభుత్వం ఆందోళన చెందుతోందన్నారు. తక్షణమే మందకృష్ణను విడుదల చేసి సీఎం క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.

‘మహా రుద్ర యాగాన్ని విజయవంతం చేయాలి’

ఖమ్మం మయూరిసెంటర్, జనవరి4: గోదావరి నది మధ్యలో ఉన్న పట్టిసీమ క్షేత్రంలోని ఇసుక తిన్నెలపై తాత్కాలిక యాగశాల నిర్మించి లక్షల మంది భక్తులతో నిర్మించతలపెట్టిన మహారుద్ర యాగాన్ని విజయవంతం చేయాలని ప్రజాసత్తా సంఘ వ్యవస్థాపక, అధ్యక్షుడు ఎస్ఏ వలీ తెలిపారు. గురువారం నగరంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఫిబ్రవరి 13న మహా శివరాత్రి సందర్భంగా మహారుద్ర యాగం నిర్వహిస్తున్నట్టు ఆయన తెలిపారు.

‘అపార్ట్ మెంట్లలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలి’

ఖమ్మం క్రైం, జనవరి4: అపార్ట్‌మెంట్లలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని టుటౌన్ సీఐ రాజిరెడ్డి సూచించారు. టుటౌన్ పరిధిలోని అపార్ట్ మెంట్ల నిర్వాహకులతో గురువారం పోలీస్ స్టేషన్‌లో అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ నేర నియంత్రణకు సీసీ కెమెరాల ఏర్పాటు తప్పనిసరి అన్నారు. నగరంలో శాంతి భద్రతల సంరక్షణకు అపార్ట్‌మెంట్ల అసోసియేషన్ నేతలు పోలీస్ శాఖకు సహకరించాలని కోరారు.

రూ. 10వేల అందజేత



ఖమ్మం సాంస్కృతికం, జనవరి4: నగరంలోని శ్రీకృష్ణసాయి ఆశ్రమంలో పూజారిగా పనిచేస్తున్న పురుషోత్తమ శాస్త్రికి రూ.10వేలను కేశవరావు, రేఖ దంపతులు వేములపల్లి శ్రీకాంత్, దివాకర్ గుప్తా, నాగేశ్వర్ ద్వారా గురువారం అందజేశారు. పూజారి ద్విచక్రవాహనాన్ని గుర్తు తెలియని వ్యక్తులు ఇటీవల దహనం చేశారు. వాహనం కోసం వీటిని అందించినట్టు ఆలయ చైర్మన్ లగడపాటి రామారావు తెలిపారు.

కేసీఆర్‌కు బుద్ధి చెప్పడం ఖాయం

కాంగ్రెస్ మైనార్టీ సెల్ రాష్ట్ర చైర్మన్ ఫకృద్దీన్



మాట్లాడుతున్న ఫకృద్దీన్

ఖమ్మం అర్బన్, జనవరి4: మాయ మాటలతో మభ్య పెడుతున్న కేసీఆర్‌కు రాష్ట్ర ప్రజలు తగిన బుద్ధి చెప్పడం ఖాయమని కాంగ్రెస్ మైనార్టీ సెల్ రాష్ట్ర చైర్మన్ ఫకృద్దీన్ హెచ్చరించారు. నగరంలోని కాంగ్రెస్ జిల్లా కార్యాలయంలో సంజీవరెడ్డి భవన్‌లో గురువారం జరిగిన మైనార్టీ సెల్ సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. మైనార్టీలకు 12 శాతం రిజర్వేషన్ కల్పిస్తానని మాట ఇచ్చిన ముఖ్యమంత్రి కాలయాపన చేస్తుండటం తప్ప హామీ నెరవేర్చలేదన్నారు. ప్రజలు పోరాడి సాధించిన తెలంగాణలో ఏ వర్గానికి ఆశించిన అవకాశాలు దక్కటం లేదన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ అధికార పీఠం ఎక్కింది మొదలు మోసపూరిత హామీలతో కాలయాపన చేస్తున్నారని ఆరోపించారు. ముస్లింలకు ఇచ్చిన హామీలను నెరవేర్చక పోతే ప్రజలు తగిన బుద్ధి చెప్పటం ఖాయమన్నారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి మైనార్టీసెల్ తీవ్ర కృషి చేయాలన్నారు. జిల్లాలో మైనార్టీ కమిటీలను సకాలంలో పూర్తి చేయడం ద్వారా క్షేత్రస్థాయిలో కాంగ్రెస్ బలోపేతానికి సహకరిచాలన్నారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు తాజుద్దీన్, రాష్ట్ర కన్వీనర్ ఎండీ ఫజల్, డీసీసీ అధ్యక్షుడు అయిత సత్యం పాల్గొన్నారు.

వాసవీ క్లబ్ రీజియన్ చైర్మన్ల నియామకం



శ్రీనివాస్, మల్లేశ్వర్

ఖమ్మం సాంస్కృతికం, జనవరి3: వాసవీ క్లబ్ ఇంటర్నేషనల్ జిల్లా రీజియన్ చైర్మన్లుగా గుమ్మడివెల్లి శ్రీనివాస్, మంకాల మల్లేశ్వర్ నియమితులయ్యారు. 2017లో జోన్ చైర్మన్లుగా ఉత్తమ సేవలు అందించినందుకు వీరికి పదోన్నతి కల్పించారు. జిల్లా కార్యాలయంలో గురువారం వాసవీక్లబ్ ఇంటర్నేషనల్ మాజీ అధ్యక్షుడు తాడిపర్తి వెంకట్రావు, జిల్లా గవర్నర్ చిదిరాల లింగయ్య వీరిచేత ప్రమాణ స్వీకారం చేయించారు. వీరి ఎంపిక పట్ల గెల్లా కృష్ణవేణి, మాడిశెట్టి మదన్‌మోహన్, గెల్లా జగన్‌మోహన్‌రావు తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

సంక్షిప్తం

'పాఠశాల విద్య బలోపేతంలో యాజమాన్య కమిటీదే ప్రాధాన్యం'

ఖమ్మం ఎడ్యుకేషన్, జనవరి4: పాఠశాల విద్యా బలోపేతంలో పాఠశాల యజమాన్య కమిటీ ప్రాధాన్యం ఎంతో ఉందని డీఈవో వాసంతి అన్నారు. గురువారం నగరంలోని డైట్ కళాశాలలో హెచ్‌ఎంలకు, పాఠశాల యజమాన్య కమిటీకి నిర్వహించిన ఒక్కరోజు ఓరియెంటేషన్ కార్యక్రమంలో డీఈవో పాల్గొని మాట్లాడారు. బడి ఈడు పిల్లలందర్ని పాఠశాలల్లో చేర్పించాలన్నారు. పాఠశాల యజమాన్య కమిటీ సభ్యులు ఇందుకు కృషి చేయాలన్నారు. డీసీపీవో విష్ణువందన పిల్లల హక్కులు, పరిరక్షణ గురించి తెలిపారు. కార్యక్రమంలో రిసోర్స్‌పర్సన్స్, పాఠశాలల సముదాయాల హెచ్‌ఎంలు పాల్గొన్నారు.

పోలీస్ కమిషనరేట్ మినిస్టీరియల్‌స్టాఫ్ ఎన్నిక

ఖమ్మం క్రైం, జనవరి4: పోలీస్ కమిషనరేట్ మినిస్టీరియల్ స్టాఫ్ ఎన్నికలు గురువారం కమిషనరేట్ కార్యాలయంలో జరిగాయి. ఈ సందర్భంగా స్టాఫ్ అండ్ అసోసియేషన్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్ష, కార్యదర్శులుగా ఎండీ ఉమర్, అద్దంకి రమాదేవి, ఉపాధ్యక్షులుగా ఎస్‌కే కరీం, కోశాధికారిగా వసంత, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా వి. సుజాత, సభ్యులుగా జి, కాంతి, జి, ఝాన్సీలక్ష్మి, కె. రజిత, కె. కిరణ్‌కుమార్, జమీలా లను ఎన్నుకున్నారు.

'కోడ్' ల్యాబ్స్‌కు 47 మంది విద్యార్థుల ఎంపిక

ఖమ్మం మయూరిసెంటర్, జనవరి 4: హైదరాబాద్‌కు చెందిన ప్రముఖ సాఫ్ట్‌వేర్ సంస్థ కోడ్‌ల్యాబ్స్‌కు ఇంటర్నేషనల్ సర్వీసెస్ ప్రైవేటు లిమిటెడ్ సంస్థ నిర్వహించిన క్యాంపస్ ఇంటర్వ్యూలో జిల్లా నుంచి 47 మంది ఎస్‌బీఐటీ విద్యార్థులు ఎంపికైనట్టు ఆ కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ చింతనిప్పు లాలయ్య గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ నెల 3న జరిగిన ట్రైనీ సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ ఉద్యోగాలకు ఇంటర్వ్యూలు నిర్వహించారని అన్నారు. తమ కళాశాలకు చెందిన బీటెక్, ఈసీఈ, సీఎస్ఈ, ఈఈఈ, ఫైనలియర్ విద్యార్థులు 270 మంది హాజరయ్యారని తెలిపారు. ఇంటర్వ్యూల్లో ఎంపికైన విద్యార్థులను కరస్పాండెంట్ అభినందించారు. అభినందించిన వారిలో డైరెక్టర్స్ ఎస్‌వీ. సూర్యనారాయణ, కొండపల్లి రామారావు, కృష్ణమూర్తి, టీపీవో మధిర శ్రీనివాస్, కార్తీక్ ఉన్నారు.

'త్రీటౌన్ అభివృద్ధికి నిధులు కేటాయించాలి'



మాట్లాడుతున్న మహ్మద్ సలాం

ఖమ్మం బైపాస్‌రోడ్డు, జనవరి4: త్రీటౌన్ అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించాలని ఈ ప్రాంతం సమస్యలకు నిలయంగా మారిందని సీపీఐ జిల్లా కార్యవర్గసభ్యుడు మహ్మద్ సలాం అన్నారు. నగరంలోని 44వ డివిజన్‌లో ముఖ్యనాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉన్న అవకాశాలన్ని ఇతర ప్రాంతాలకు తరలిస్తూ త్రీటౌన్ ప్రాంతంలో వారు లేకుండా చేస్తున్నారని ఆయన అన్నారు. త్రీటౌన్ ప్రాంతంలో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సురేష్, నూనె శశిధర్, శ్రీనివాస్, రాము, శ్రీనివాస్, వీరయ్య, సత్యనారాయణ, చరణ్, యశ్వంత్ పాల్గొన్నారు.

ఉత్తమ వ్యాయామ ఉపాధ్యాయుడిగా మల్లయ్య



అవార్డు ప్రదానం చేస్తున్న దృశ్యం

ఖమ్మం స్పోర్ట్స్, జనవరి4: సావిత్రి బాయి పూలే జయంతి సందర్భంగా వివిధ రంగాల్లో ప్రతిభ కనబర్చిన వారికి వరంగల్ లోని అంబేద్కర్ భవన్‌లో పూలే రాష్ట్రస్థాయి అవార్డు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఖమ్మం కేంద్రీయ విశ్వ విద్యాలయానికి చెందిన పీఈటీ ఏ. మల్లయ్య ఉత్తమ వ్యాయామ అవార్డును అందుకున్నారు. రాష్ట్ర జాతీయ స్థాయిలో విజయం సాధించేలా కృషి చేసినందుకు ఈ అవార్డును ఆయనకు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఆయనను పలువురు అభినందించారు. ఈ అవార్డు అందుకోవడం పట్ల ఆనందంగా ఉందని మల్లయ్య పేర్కొన్నారు.

ఆకట్టుకుంటున్న చేనేత హస్తకళా మేళా





జ్యూయలరీ తిలకిస్తున్న మహిళలు, టవళ్లను పరిశీలిస్తున్న దృశ్యం



విక్రయానికి ఉన్న దుస్తులు

ఖమ్మం సాంస్కృతికం, జనవరి4: నగరంలోని టీటీడీ కల్యాణ మండపంలో స్వదేశీ హ్యాండీక్రాఫ్ట్ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చేనేత హస్తకళల ప్రదర్శన అందర్ని ఆకట్టుకుంటోంది. సుమారు 60 స్టాల్స్‌ను ఏర్పాటుచేశారు. వివిధ ప్రాంతాలకు చెందిన చేనేత వస్త్రాలు, డ్రస్ మెటీరియల్స్, ఖాదీ మెటీరియల్ స్టాల్స్ ఆకర్షణీయంగా ఉన్నాయి. పోచంపల్లి నారాయణ పేట, వెంకటగిరి, గద్వాల్ జరీ, కాటన్ శారీస్, సిల్క్ చీరలు, బంజారా గాగ్ర డ్రస్‌లు, మెటీరియల్, కాటన్ షర్ట్స్, రకరకాల స్టాల్స్ ఉన్నాయి. కొండపల్లి, ఏటికొప్పాక, రోజ్‌వుడ్, సారంగపూర్ వస్తువులు, వెండి ముత్యాల ఆభరణాలు ఆకర్షణీయంగా ఉన్నాయి. కళాకారులచే నేరుగా అమ్మకాలు జరుపుతున్నారు. వివిధ రకాల స్టాల్స్‌లోని వస్తు అమ్మకాలను తిలకించేందుకు ప్రజలు వస్తున్నారు. ఈ నెల 10వ తేదీ వరకు ఈ ప్రదర్శన అమ్మకాలు ఉంటాయని నిర్వాహకులు చిరంజీవి తెలిపారు.

'ప్రజాసమస్యల పరిష్కారంలో విఫలం'

ఖమ్మం అర్బన్, జనవరి 4: నగరంలో ప్రజా సమస్యల పరిష్కారంలో మునిసిపల్ కార్పొరేషన్ విఫలమైందని టీ మాస్ టుటౌన్ కమిటీ నేత వై. విక్రమ్ ఆరోపించారు. ప్రజాసమస్యలను గుర్తించేందుకు టీ మాస్ కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన సర్వేలో భాగంగా గురువారం నగరంలోని 33వ డివిజన్‌లో ఇంటింటి సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా విక్రమ్ మాట్లాడుతూ.. డివిజన్‌లో అనేక సమస్యలు ఉన్నా వాటిని పరిష్కరించడంలో సంబందిత శాఖలు తీవ్ర నిర్లక్ష్యం వహిస్తున్నాయని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో నాయకులు నర్రా రమేష్, బుర్రి వెంకట్ కుమార్, తాళ్లూరి రాము, కుక్కల గురుమూర్తి, గౌస్, డి. వీరబాబు పాల్గొన్నారు.



సర్వే చేస్తున్న టీ మాస్ నేతలు

నగరంలో సినిమాలు

8	ఆదిత్య	ఒక్కక్షణం
8	తిరుమల	జుమాన్‌జీ
8	వినోద	ఎంసీఏ
8	శ్రీనివాస	హలో
8	నర్తకి	ఖాకీ
8	సుందర్	ప్రాజెక్ట్ జడ్
8	కిన్నెరసాని	2 కంట్రీస్

ఖమ్మం



'ఎస్టీ జాబితా నుంచి తొలగించలేరు..'

కామేపల్లి, జనవరి4: రాష్ట్రంలో లంబాడాలను ఎస్టీ జాబితా నుంచి తొలగించడం ఎవరి తరం కాదని నంగారాభేరి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రవిచంద్రచౌహాన్ అన్నారు. మండల కేంద్రంలో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు. రాష్ట్రంలో ఆదివాసులు లంబాడాలపై దాడులు చేయటం బాధాకరమన్నారు. ఆదివాసులు ప్రతిభతోనే ఉన్నత ఉద్యోగాలు పొందాలన్నారు.

సంక్షిప్తం

నేడు కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

రఘునాథపాలెం, జనవరి4: మండలంలోని రేగులచలక, కోయచలక, కోటపాడు, చిమ్మపుడి, పాపటపల్లి, బూడిదెంపాడు, మంచుకొండ, శివాయిగూడెం గ్రామాలలో శుక్రవారం కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను ఎమ్మెల్యే అజయ్‌కుమార్ ఇంటింటికి తిరిగి పంపిణీ చేయనున్నట్టు టీఆర్‌ఎస్ నాయకుడు గుత్తా రవి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా శారదా కళాశాల నుంచి బైక్ ర్యాలీ ఉంటుందని, గ్రామాగ్రామాన టీఆర్ఎస్ దిమ్మెల ప్రారంభం ఉంటుందని ఆయన తెలిపారు.

రూ. 50,200 గుట్కాల పట్టివేత

ఖమ్మం క్రైం, జనవరి4: త్రీటౌన్, టాస్క్ ఫోర్స్ పోలీసులు దాడి చేసి త్రీటౌన్ ప్రాంతంలో గురువారం రూ. 50,200 విలువైన గుట్కా ప్యాకెట్లను వేర్వేరు చోట్ల స్వాధీనం చేసుకున్నారు. కొదుమూరు బ్రహ్మం అనే వ్యక్తి వద్ద రూ. 47 వేల విలువ చేసే గుట్కా ప్యాకెట్లను, చావా నరేష్ అనే కిరాణ వ్యాపారి వద్ద రూ. 3200 గుట్కా ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నారు.

ఆటోస్టార్టర్ల తొలగింపుపై తీర్మానం


ఆటోస్టార్టర్లను తొలగిస్తున్న దృశ్యం

రఘునాథపాలెం, జనవరి4: మోటార్లకు అమర్చిన ఆటోస్టార్టర్లతో భూగర్భజలాలు అడుగంటుతాయని మండల వ్యవసాయాధికారి భాస్కర్ అన్నారు. మండలంలోని రైతు సమన్వయ సమితి సమావేశాలు ఏర్పాటు చేయించి ఆటోస్టార్టర్ల తొలగింపు పై తీర్మానాలు చేయించాలని ఏఈవోలకు సూచనలు చేశారు. దీంతో ఏఈవోలు కుమార్‌రాజా, బుచ్చిబాబు మండలంలోని ఈర్లపుడి, కూసుమంచి, దారేడు తదితర గ్రామాల్లో రైతు సమన్వయ సమితి సమావేశాలు నిర్వహించి తీర్మానాలు చేయించారు. అనంతరం మోటార్ల వద్దకు వెళ్లి ఆటోస్టార్టర్లతో జరిగే అనర్థాలను రైతులకు వివరించి వాటిని తొలగించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సమితి సభ్యులు పాల్గొన్నారు.

పారదర్శకంగా ఎంపికలు
మేయర్ పాపాలాల్

ఖమ్మం కార్పొరేషన్, జనవరి4: పారదర్శకంగా ఎస్సీ రుణాల లబ్ధిదారుల ఎంపికలు జరుగుతున్నాయని మేయర్ పాపాలాల్ పేర్కొన్నారు. రెండో రోజైన శుక్రవారం పదినుంచి 25డివిజన్లలో లబ్ధిదారులను ఎంపికచేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ పారదర్శకంగా లబ్ధిదారులను ఎంపిక చేసేందుకు డివిజన్లలోనే లాటరీలు తీస్తున్నామని అన్నారు. కాగా లబ్ధిదారులకు సమాచారంఇవ్వడంలో ఆలస్యం చేస్తున్నారని 18వడివిజన్ కాంగ్రెస్ కార్పొరేటర్ వడ్డెబోయిన నర్సింహారావు వాగ్వాదానికి దిగారు.

పద్మశాలీలకు అండగా టీఆర్ఎస్ ప్రభుత్వం
ఎమ్మెల్యే పువ్వాడ అజయ్‌కుమార్


సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అజయ్‌కుమార్

రఘునాథపాలెం, జనవరి 4: పద్మశాలీలకు అండగా రాష్ట్ర ప్రభుత్వం ఉంటోందని ఎమ్మెల్యే పువ్వాడ అజయ్‌కుమార్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో ఆ సంఘం మండల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ కులవృత్తులకు ఆదరణ కోల్పోయి కూలీలుగా మారుతున్న వారికి సీఎం కేసీఆర్ చేయూతనందిస్తున్నారన్నారు. నియోజకవర్గంలో ఏర్పాటుచేయనున్న టెక్స్‌టైల్‌పరిశ్రమలో పద్మశాలీలకు అత్యదిక ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నట్లు తెలిపారు. ఈసందర్భంగా సంఘం మండల కమిటీని ఎన్నుకున్నారు. మండల అధ్యక్ష, కార్యదర్శులుగా బండారు పెద్ద కనకయ్య, ఏరువ వెంకటేశ్వర్లును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షుడిగా కూరపాటి వెంకటేశ్వర్లు, గౌరవ అధ్యక్షుడిగా లక్ష్మీనారాయణ, కోశాధికారిగా దార్న నర్సింహారావులను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రెంటాల ప్రసాద్, సంఘం జిల్లా అధ్యక్షుడు బొమ్మ రాజేశ్వరరావు, సంఘం నాయకుడు, కార్పొరేటర్ కమర్తపు మురళి, జల్లా వెంకటేశ్వర్లు, ఉదారు పద్మ, మచ్చా శ్రీను, వెంకన్న, రాంనారాయణ, ఉపేందర్‌రావు, వీరబాబు, స్వర్ణలత, సుదర్శన్‌రావు, గుడిపుడి రామారావు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలకు
క్రీడా సామగ్రి వితరణ

రఘునాథపాలెం, జనవరి4: మండలంలోని మంచుకొండ ప్రాథమిక పాఠశాలకు, నగరంలోని అల్లీపురం పాఠశాలకు, రూరల్ మండలంలోని తల్లంపాడు, తెల్దారుపల్లి పాఠశాలకు లయన్స్ క్లబ్ ఆఫ్ డైమండ్ ఖమ్మం వారి ఆధ్వర్యంలో గురువారం క్రీడా వస్తువులను వితరణగా అందించారు. ఈ సందర్భంగా జోన్ చైర్మన్ యలమద్ది వెంకటేశ్వర్లు మాట్లాడారు. చదువుతోపాటు క్రీడలు మానసికోల్లాసాన్ని కలిగిస్తాయన్నారు. రూ.25వేల సామగ్రిని అందించినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో తీగల మోహన్‌రావు, కమలమ్మ, కోటయ్య, సంగయ్య, హెచ్‌ఎం వెంకటరెడ్డి, క్లబ్ ప్రెసిడెంట్ విశ్వేశ్వరరావు, కృష్ణమూర్తి, శేషగిరిరావు, శారద, వేణు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న దృశ్యం

భూములపై వీఆర్‌వోలకు అవగాహన ఉండాలి
జేసీ వినయ్‌కృష్ణారెడ్డి


మాట్లాడుతున్న జేసీ వినయ్‌కృష్టారెడ్డి

కామేపల్లి, జనవరి4: గ్రామాల్లోని భూములపై వీఆర్‌వోలకు పూర్తి అవగాహన ఉండాలని జేసీ వినయ్‌కృష్ణారెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయాన్ని గురువారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. పలు రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. భూ ప్రక్షాళన కార్యక్రమంలో ప్రతీ దరఖాస్తుపై వివరణతో కూడిన ఫైల్‌లు వీఆర్‌వోలు ఏర్పాటు చేయాలన్నారు. గ్రామంలో సాగు, ప్రభుత్వ, ఇళ్ల స్థలాలపై పరిజ్ఞానం కలిగి ఉండాలన్నారు. అర్హత కలిగిన ప్రతీ రైతుకు పట్టాలు అందిస్తామన్నారు. ఏజెన్సీ చట్టం అమలులో ఉన్నందున 1968కి ముందు క్రయం చేసిన భూముల వివరాలను రికార్డుల్లో పరిశీలించారు. ఎల్‌టీఆర్ భూముల వివరాలకు ప్రత్యేక ఫైల్ ఏర్పాటు చేయాలన్నారు. ఎల్‌టీఆర్ ఫైల్‌పై వీఆర్‌వో, ఆర్‌ఐ, డీటీ, తహసీల్దార్ నలుగురు పెన్నుతో సంతకాలు చేయాలన్నారు. నిబంధనల మేరకు పనులు చేయాలన్నారు. ప్రతీ వీఆర్‌వో వివరాలను ఆన్‌లైన్‌లో పొందపర్చాలన్నారు. కామేపల్లి మండల రెవెన్యూ సిబ్బంది పనితీరు మార్చుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ వేణుగోపాల్, ఆర్‌ఐలు వెంకన్న, యాకుబ్‌పాషా, వీఆర్‌వోలు పాల్గొన్నారు.

ఈపాస్‌తోనే రేషన్ సరుకులు

రఘునాథపాలెం జనవరి4: ఈపాస్ విధానం ద్వారానే రేషన్ సరుకులు అందించనున్నట్టు రఘునాథపాలెం డీటీ సురేష్ బాబు, అర్బన్ డీటీ విజయ్‌బాబు తెలిపారు. సురేష్‌బాబు రఘునాథపాలెంలో, విజయ్ బాబు మంచుకొండలో ఈపాస్ మిషన్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. రేషన్ దుకాణాల్లో అందించే సరుకులు పక్కదారిపట్టకుండా ప్రభుత్వం ఈపాస్ విధానాన్ని ప్రవేశపెట్టిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌కే ఇబ్రహీం, ఉస్మాన్, జానీ, సూర్యం పాల్గొన్నారు.

'ట్రాఫిక్ రూల్స్ పాటిస్తే ప్రమాదాలు దూరం'

రఘునాథపాలెం, జనవరి 4: ట్రాఫిక్ రూల్స్ పాటించడం వల్ల ప్రమాదాలకు దూరంగా ఉంటారని ట్రాఫిక్ ఏసీపీ సదానిరంజన్ సూచించారు. గురువారం మండలంలోని వీవీసీ పాఠశాలలో ట్రాఫిక్ రూల్స్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. సరదాకు కూడా పెద్దలు పిల్లలకు డ్రైవింగ్ అప్పగించరాదన్నారు. మద్యంమత్తులో వాహనాల నడపవద్దన్నారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్‌ఐలు చిట్టిబాబు, నాగేశ్వరరావు, ప్రిన్సిపాల్ విద్యుల్లత, వైస్‌ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

కక్ష పూరితంగా వ్యవహరిస్తున్న షాడో సర్పంచ్
పంగిడి రోడ్డు నిర్మించాలంటూ గ్రామస్థుల ఆందోళన

రఘునాథపాలెం, జనవరి4: మండలంలోని పంగిడి నుంచి ఎన్వీ బంజర వరకు నిర్మిస్తున్న రోడ్డు పనుల విషయంలో స్థానిక సర్పంచ్ కుమారుడు అన్ని తానై షాడో సర్పంచ్‌గా వ్యవహరిస్తున్నాడని, కమీషన్ల కోసం అభివృద్ధి పనులను అడ్డుకుంటున్నాడని గ్రామస్థులు ఆరోపించారు. గురువారం ఆందోళనకు దిగిన గ్రామస్థులు మాట్లాడారు. రోడ్డు నిర్మాణంలో ఎలాంటి అవకతవకలు లేవని, కేవలం సర్పంచ్ ఎక్కకవేటర్లు పనులకు ఉపయోగించుకోలేదనే సాకుతో ఇలా వ్యవహరిస్తున్నారన్నారు. పనులు సక్రమంగా లేవని సర్పంచ్ కొడుకు మంగీలాల్ అంటుండగా పనుల్లో ఎలాంటి ఇబ్బందులు లేవని జడ్పీటీసీ సభ్యుడు వీరునాయక్, ఎంపీటీసీ కుమారుడు లకావత్ వీరునాయక్, భావ్‌సింగ్ తదితరులు అంటున్నారు.

నాణ్యతగానే నిర్మాణ పనులు
శ్రీనివాసరాజు డీఈ ఐటీడీఏ

పంగిడి రోడ్డు నిర్మాణ పనుల్లో ఎలాంటి ఇబ్బందులు లేవని క్వాలిటి కంట్రోల్ రిపోర్ట్ ఇచ్చింది. అందులో ఎలాంటి అవకతవకలు లేవు. వంద శాతం నాణ్యతా ప్రమాణాలతో పనులు జరుగుతున్నాయి. గ్రామంలో నెలకొన్న రాకీయాలు అభివృద్ధి పనులపై చూపించకూడదు. పనుల్లో నాణ్యత లేకుంటే కాంట్రాక్టర్‌కు బిల్లులు నిలిపివేస్తాం.

'లంబాడాలను ఎస్టీజాబితా నుంచి తొలగించాలి'


కామేపల్లిలో ధర్నా చేస్తున్న ఆదివాసులు

కామేపల్లి, జనవరి4: రాష్ట్రంలో లంబాడాలను ఎస్టీ జాబితా నుంచి తొలగించాలని కోరుతూ ఆదివాసీ తుడుందెబ్బ కమిటీ ఆధ్వర్యంలో గురువారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా తుడుందెబ్బ జిల్లా అధ్యక్షుడు తాటి రామారావు మాట్లాడారు. రాజ్యాంగం కల్పించిన హక్కుల్లో లంబాడాలు ఎస్టీ జాబితాలో లేరన్నారు. ఈ కార్యక్రమంలో సుదర్శన్, వర్స ప్రసాద్, వెంకటేశ్వర్లు, రవి, రమేష్, స్వామి పాల్గొన్నారు.

వినియోగదారులకు మంచి సేవలు అందించాలి


జ్యోతి ప్రజ్వలన చేస్తున్న సీఐ

ఖమ్మం సాంస్కృతికం, జనవరి4: వినియోగదారులకు మంచి సేవల్ని అందించాలని సీఐ అంజలి సూచించారు. గురువారం రాత్రి నగరంలోని తనిష్క జ్యుయలరీలో జరిగిన కార్యక్రమంలో సీఐ పాల్గొని మాట్లాడారు. రంగురాళ్ల ఆభరణాల మజూరీపై 20శాతం తగ్గింపు ఇవ్వడం అభినందనీయమన్నారు. వజ్రాభరణాల విలువపై 25శాతం తగ్గింపు ఇస్తున్నామని సంస్థ రిటైల్ మేనేజర్ మేఘన తెలిపారు.

కూరగాయలు

రకం	కిలో ధర(రూపాయల్లో)
టమోట	10
వంకాయ	20
బెండకాయ	34
పచ్చిమిర్చి	26
కాకరకాయ	30
బీరకాయ	40
క్యాబేజీ	24
క్యారెట్	60
దొండకాయ	28
ఆలుగడ్డ	16
గోరుచిక్కుడు	34
దోసకాయ	24
సొరకాయ	14
పొట్లకాయ	24
చిక్కుడు	40
చామగడ్డ	44
కంద	60
బీట్‌రూట్	34
బీన్స్	30
ముల్లంగి	40
క్యాప్సికం	50
ములక్కాయ(1)	10
బచ్చలకూర	3
పాలకూర	3
తోటకూర	2.5
గోంగూర	2
కొత్తిమీర	10
ఉల్లిగడ్డలు	45

ఖమ్మం స్పోర్ట్స్

అక్రమ అరెస్టుకు నిరసనగా రాస్తారోకో

తిరుమలాయపాలెం, జనవరి 4:ఎంఆర్‌పీఎస్ కార్యకర్తలను అక్రంగా అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ గురువారం ఎంఆర్‌పీఎస్ ఆధ్వర్యంలో ఖమ్మం వరంగల్ రహదారినపై రాస్తారోకో నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఎంఆర్‌పీఎస్ పాలేరు ఇన్‌చార్జినాగభూషణం మాట్లాడుతు ఎంఆర్‌పీఎస్ అధ్యక్షుడు మందకృష్ణను లక్ష్యంగా చేసుకుని ప్రభుత్వం నిర్బందిస్తుందన్నారు.ఈకార్యక్రమంలో సంఘం మండల అద్యక్షుడు పగిడిపల్లి బాబు, గంటకృష్ణ, శ్రీను, రమేష్, చిరంజీవి, ఉపేందర్, అశోక్, నాగేష్ పాల్గొన్నారు.

ఆటో స్టార్టర్లు తొలగించాలి


రైతులకు ఏవో సూచన

ఖమ్మంరూరల్ జనవరి 4: సాగుకు 24గంటల విద్యుత్ అందుతున్న నేపథ్యంలో రైతులు వెంటనే ఆటో స్టార్టర్లను తొలిగించాలని ఖమ్మం రూరల్ మండల ఏవో నాగేశ్వరరావు రైతులకు సూచించారు. రూరల్ మండలం తల్లంపాడు, గోళ్లపాడు, గుదిమళ్ల, ఎం.వెంకటాయపాలెం గ్రామాలలో గురువారం రైతుల 24గంటల విద్యుత్ సరఫరాపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు ఆటోస్టార్టర్లను వెంటనే రైతులు తొలిగించి 24గంటల విద్యుత్‌ను సద్వినియోగించుకోవాలన్నారు. అదేవిధంగా రైతులు మిర్చి పంటను ఖమ్మం మార్కెట్‌తోపాటు నేలకొండపల్లి మార్కెట్, ముదిగొండలోని మిల్లుకు కూడా మిర్చిపంటను తీసుకెళ్లవచ్చున్నారు. దీంతోపాటు పెసర, మినుము, వరి విత్తనాలు సబ్సిడీపై అందించేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. రైతులు ఈనెల 6వతేదీ వరకు విత్తనాలు తీసుకెళ్లాలన్నారు. ఈకార్యక్రమంలో గ్రామరైతు సమన్వయ కర్త కేతినేని రవికుమార్, రైతులు కొండ మీది కృష్ణమూర్తి, బొడ్లపాటి నర్సయ్య,రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

భక్తుల ఇలవేల్పు ప్రసన్నాంజనేయస్వామి

ఎన్నెస్పీ కాలవ తవ్వకాలలో బయటపడిన మారుతి విగ్రహం





ఖమ్మంరూరల్ జనవరి 4: ఖమ్మంరూరల్ మండలం మద్దులపల్లి పరిధిలోని సాగర కాలవ పక్కన ఉన్న ప్రసన్నాంజనేయస్వామి భక్తుల ఇలవేల్పుగా పూజలందుకుంటున్నాడు. భక్తులు కోరిన కోరికలు తీరుస్తూ ని త్యం దూప, దీప, నైవేద్యాలందుకుంటున్నాడు.

మట్టి తవ్వకాలలో మారుతి విగ్రహం

సుమారు 50ఏళ్లక్రిత ఎన్ఎస్‌పీ కాలువలు తవ్వుతున్న సమయంలో మద్దులపల్లి వద్ద మారుతి విగ్రహం బయటపడింది. మట్టి తవ్వే కూలీలు విగ్రహాన్ని బయటకు తీసి కాలవకట్టపక్కన ప్రతిష్టించారు. అయితే గత కొన్నేళ్ల క్రితం సాగర్‌కాలువ ప్రాంతంలో గ్రామం ఉండేదని వినికిడి. దీంతో ఆనాటి నుంచి ఈప్రాంత ప్రజలు, మహిళలు స్వామివారికి పూజలు చేస్తున్నారు.

20 ఏళ్లక్రితం ఆలయం నిర్మాణం

సాగర కాలవకట్టక పక్కన ప్రతిష్టించిన మారుతి విగ్రహం నిత్యం వర్షానికి తడుస్తూ, ఎండకు ఎండుతు ఉండేది. భక్తులు అలానే పూజలు చేసేవారు. మద్దులపల్లి ప్రాంతంలో మారుతి గ్రానైట్ యజమాని స్పందించి స్వామివారికి ఆలయ నిర్మాణం చే యించారు. ఆలయ నిర్మాణం చేయించిన య జమాని స్వామి వారిని మారుతిగా పిలుస్తుండడంతో తన గ్రానైట్‌ఫ్యాక్టరీకి కూడా మారుతి గ్రానైట్స్‌గా నామకరణం చేయించారు. అనతరం భక్తుల కోరికలు తీరుస్తుండడంతో భక్తు లు ప్రసన్నాంజనేయస్వామిగా పిలుస్తుంటారు

నెరవేరుతున్న కోరికలు?

ఈ ప్రసన్నాంజనేయస్వామి వారిని దర్శించుకుని కోరికలు కోరుకున్న వెంటనే భక్తుల కోరికలు తీరుతయని భక్తుల విశ్వాసం. ప్రధానంగా ఆలయంకు ఆనుకుని సాగర్ కాలవ ప్రవహిస్తుండడంతో భక్తులు కాలవలో పుణ్యస్నానాలు ఆచరించి తొమ్మిది ప్రదక్షిణలు చేసి స్వామివారిరని కోరికలు కోరుకుంటే అది వెంటనే నెరువుతున్నాయని భక్తులు వాపోతుంటారు. ప్రతి ఏటా కార్తీక పౌర్ణమి పండుగరోజు మద్దులపల్లి తోపాటు మండలంలోనరి తల్లంపాడు, తెల్దారుపల్లి, గుర్రాలపాడు, గొల్లగూడెం, ఆరెంపుల, పొన్నెకల్, కూసుమంచి, తిరుమలాయపాలెం, ముదిగొండ మండలాల నుంచి భక్తులు పెద్దఎత్తున వచ్చిసాగర్ కాలవలో పుణ్యస్నానాలు ఆచరించి ప్రసన్నాంజనేయస్వామి వారిని దర్శించుకుంటారు.

సంక్షిప్తం

జాతర వేలం ఖరారు

ఖమ్మంరూరల్, జనవరి 4: ఖమ్మంరూరల్ మండలం తీర్థాల సంగమేశ్వరాలయంలో ఫిబ్రవరి 13నుంచి18వరకు జరిగే జాతరకు సంబంధించిన కొబ్బరికాయలు, లడ్డుప్రసాదం, కొబ్బరిచిప్పలు, మరమరాలు, జెయింట్‌వీల్, స్థలాలకు గురువారం తీర్థాల ఆలయంలో వేలం నిర్వహించారు. ఈసందర్భంగా కొబ్బరికాయలు రూ.3.12లక్షలు, లడ్డూ ప్రసాదం రూ.1.98లక్షలు, కొబ్బరిచిప్పలు రూ.1.8లక్షలు, మరమరాలు రూ.72వేలు, జెయింట్‌వీల్ రూ.71వేలు, స్థలాలు రూ.2.6లక్షలులకు వేలం నిర్వహించారు. మొత్తం రూ.9లక్షల67వేలకు వేలం నిర్వహించినట్టు అధికారులు తెలిపారు. గతేడాది రూ.9లక్షల 28వేలకు వేలం జరగగా ఈఏడాది గతంకంటే రూ.41వేలు అదాయం పెరిగినట్టు ఆలయ కమిటీ చైర్మన్ కొప్పుల చంద్రశేఖర్ తెలిపారు. ఈకార్యక్రమంలో ఈవో పి.ప్రసాద్, గ్రామసర్పంచ్ కస్తూరమ్మ తదితరులు పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ఎంపీడీవో

తిరుమలాయపాలెం జనవరి 4: తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్ (టీఆర్‌టీఎఫ్) ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వాల్‌టేబుల్, క్యాలెండర్‌ను గురువారం ఎంపీడీవో వెంకటపతిరాజు, ఎంఈవో సత్యనారాయణ ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో సంఘం అధ్యక్ష, కార్యదర్శులు ధరావత్ రాములు, వి.రవీందర్, రాష్ట్ర కౌన్సిలర్లు బిబాలాజీ, అనిల్‌కుమార్, ఉపేందర్, జీవన్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

లీగల్‌సెల్ అథారిటీ కార్యదర్శి వినోద్‌కుమార్



మాట్లాడుతున్న వినోద్‌కుమార్

తిరుమలాయపాలెం, జనవరి 4: సమాజంలో ప్రతి ఒక్కరు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని జిల్లా లీగల్‌సెల్ అధారిటీ కార్యదర్శి వినోద్‌కుమార్ కోరారు. లీగల్‌సెల్ ఆద్వర్యంలో చట్టాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు నిరక్షరాస్యత, అవగాహన లోపంతో చట్టాలను తెలుసుకోక అనేక మంది నష్టపోతున్నారన్నారు. ప్రతి ఒక్కరు చదువుకోవాలని, చదువుద్వారానే గ్రామాభివృద్ధి చెందుతుందన్నారు. చట్టం దృష్టిలో అందరు సమానులేనని ఎవరికి పక్షపాతం చూపదన్నారు. చట్టాలపై ప్రజల్లో అవగాహన కలిపించేందుకు గాను లీగల్ సెల్ ఆద్వర్యంలో సదస్సులు నిర్వహించామన్నారు. అలాగే బాల్యవివాహాలను అరికట్టాలని కోరారు. బాలలచే పనిచేయిస్తే చటటపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఎవరికైనా అన్యాయం జరిగితే న్యాయసేవా సంస్థద్వారా ఉచిత న్యాయం చేస్తామన్నారు. ఈసందర్భంగా సంజీవ్‌కుమార్, వృద్దులకు అందించిన దుప్పట్లను ఆయన పంపిణీచేశారు. ఈకార్యక్రమంలో ఎంపీడీవో వెంకటపతిరాజు, ఎస్ఐ సర్వయ్య, సర్పంచ్ లింగయ్య, ఎంపీటీసీ యల్లమ్మ, సొసైటీ చైర్మన్ పుల్లయ్య, పోలీస్ సిబ్బంది చిరంజీవి , రత్నం, సుశీల్‌పాల్గొన్నారు.

ఇళ్లస్థలాలు లేని పేదలకు న్యాయం చేయాలి: సీపీఎం



మాట్లాడుతున్న సీపీఎం నాయకుడు రమేష్

ఖమ్మంరూరల్ జనవరి 4: జిల్లా కేంద్రానికి ఆనుకుని ఉండి 30 ఏళ్లుగా ఇళ్లస్థలాలకు నోచుకోని అర్హులైన నిరుదపేదలకు ప్రభుత్వాలు విస్మరించాయని సీపీఎం జిల్లా కార్యవర్గసభ్యుడు బండి రమేష్ ఆరోపించారు. రూరల్ మండలంలోని వరంగల్‌క్రాస్‌రోడ్, వెంకటగిరి, కోటనారాయణపురం తదితరగ్రామాలలో గురువారం టీమాస్ బృందం పర్యటించింది. ఈసందర్భంగా పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంల ప్రజల సమస్యలపై ఆయన మాట్లాడుతు ఇళ్లులేని నిరుపేదలకు వెంటనే ఇళ్లస్థలాలు లేదా డబుల్‌బెడ్‌రూం ఇళ్లు వెంటనే అందిచాలని డిమాండ్ చేశారు. ఈసమావేశంలో మండల కార్యదర్శి నంద్రప్రసాద్, టీమాస్‌నాయకులు సంజీవరెడ్డి, పి.సంగయ్య, పెద్ద వెంకటరెడ్డి, నందిగామ కృష్ణ, బండెల వెంకయ్య పాల్గొన్నారు.

పత్తి రైతులను ఆదుకోవాలి: ఎన్డీ

తిరుమలాయపాలెం, జనవరి 4: ప్రకృతి వైపరిత్యాలు, గులాబీరంగు, నకలీవిత్తనాలతో నష్టపోయిన రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ గురువారం న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో ప్రదర్శన నిర్వమించారు. బస్టాండ్ సెంటర్ నుంచి ప్రదర్శనగా బయలుదేరి తహసీల్దార్ కార్యాలయం వరకు చేరుకుని తహసీల్దార్ కృష్ణవేణికి వినతిపత్రం అందించారు. ఎన్డీ జిల్లానాయకులు రాయల నాగేశ్వరారవు మాట్లాడుతు వేలాది రూపాయలు పెట్టుబడి పెట్టి పత్తిసాగు చేసిన రైతులకు ఈ ఏడాది దిగుబడులు రాక తీవ్రంగా నష్టపోయారని వారిని ఆదుకోవాలన్నారు. ఈకార్యక్రంమలోపార్టీనాయకులు ఆర్.శివలింగం, సొసటీ చైర్మన్ పుసులరిపుల్లయయ, మండల కార్యదర్శి రాజేంద్రప్రసాద్, కె.సుబ్బారావు, అప్పారావు, వెంకటేశ్వర్లు, సర్పంచ్ లింగయ్య, ఎంపీటీసీ యల్లమమ, రాములు, శంకర్, నాగేశ్వరరావు, మల్సూర్, లింగడ స్వామి, పాలొగన్నారు.

'మంద కృష్ణను విడుదల చేయాలి'

కూసుమంచి, జనవరి 4: ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ కోసం సికింద్రాబాద్ కార్యాలయంలో శాంతియుతంగా నిరసన వ్యక్తం చేస్తుండగా అక్రమంగా అరెస్ట్ చేసిన మందాకృష్ణమాదిగను బేషరతుగా విడుదల చేయాలని డిమాండ్ చేస్తు ఎంఆర్‌పీఎస్ ఆధ్వర్యంలో బుధవారం కూసుమంచిలో రాస్తారోకో నిర్వహించారు. ఈసందర్భంగా ఇరువైపులా వాహనాలు నిలిచిపోయాయి. ఈసందర్భంగా మండల అధ్యక్షులు వెంకన్న మాట్లాడుతు కేసీఆర్ పాలన తుగ్లక్ పాలనను తలపిస్తుందని ఆరోపించారు. వెంటనే కృష్ణమాదిగను బేషరతుగా విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మండల ఇన్‌చార్జ్ కొలికపొంగు వెంకట్రావ్, అధికారప్రతినిధి భాస్కర్, శ్రీనివాస్, వీరేందర్ తదితరులు పాల్గొన్నారు.

ఓనమాలు దిద్దిన బడికి చేయూత

జక్కేపల్లి పాఠశాల అభివృద్ధికి గ్రామస్థుల తోడ్పాటు

కూసుమంచి, జనవరి 4: తాము పుట్టి పెరిగిన ఊరు, చదువు నేర్పిన పాఠశాలకు సహకారం అందించేందుకు ముందుకు వచ్చారు జక్కేపల్లి గ్రామస్తులు. పాఠశాలలో ఓనమాలు నేర్చుకుని తాము ఇంతటివారమయ్యామని గుర్తించి, తమ పిల్లలు కూడ ఎటువంటి ఇబ్బందులు పడకుండా చదువునేర్చుకోవాలని అనుకున్నదే తడవుగా తోడ్పాటునందిస్తున్నారు. ఇక్కడ విద్యనభ్యసించిన కొందరు పలు దేశాలలో వివిధ ఉద్యోగాలలోను, స్థానికంగా పలువరు రాజకీయ నాయకులుగాను స్థిరపడ్డారు. వారిలో గ్రామానికి చెందిన యూఎస్ఏ లో ఉంటున్న బండి వెంకటేశ్వరరావు, దేవరం వెంకటరెడ్డి, కేతినేని వీరబద్రం, బండి విజయలక్ష్మి, దేవరం సుకన్య, పారుపల్లి ఝాన్సీ తదితరులు సుబంధ ఫౌండేషన్ స్థాపించారు. సేవా కార్యక్రమాలు చేపట్టారు. విద్యార్థులు చిన్నతనం నుంచే ఇష్టంతో చదువుకొనసాగించాలని తద్వారా చక్కని భవిష్యత్తు సాధించి గ్రామానికి గుర్తింపు తేవాలని ఆకాంక్షించారు. ఈమేరకు విద్యార్థులకు రు.లక్ష విలువైన 20 డెస్క్ బెంచీలు వితరణ చేశారు.



బేంచీలు వితరణగా ఇస్తున్న సుబంధ ఫౌండేషన్ సభ్యులు(ఫైల్)

మాజీ సొసైటీ చైర్మన్ కొత్త అంజిరెడ్డి రు.10వేలు విలువ గల జీరాక్స్ మిషిన్ బహూకరించారు. ఎస్ఎంసీ చైర్మన్ పులిపాటి శ్రీలత, వైస్‌చైర్మన్ నాగిరెడ్డి రు.5వేలు విలువ గల రెండు ఫ్యాన్‌లను బహూకరించారు. అదేవిధంగా నేలకొండపల్లి భక్తరామదాసు సర్వీసు సొసైటీ సభ్యులు టీవీని వితరణగా అందించారు.